ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 17.03.2025 | సంపుటి : 11 సంచిక : 245 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

తెలంగాణ రాష్ట్రంలో

# మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి



## చైర్మన్‌గా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని నియమించాలి

### పలువురు పాత్రికేయుల,వక్తల అభిభాషణ

- ప్రజాక్షేత్రంలో లేని మహిళలను దూషించడం స్వేచ్ఛ కాదు
- రేవతి అరెస్టును ఎడిటర్ గిల్డ్స్ ఎలా ఖండిస్తుంది..?
- పోస్ట్ చేసిన కంటెంట్‌ను చూశారా ? ఆ భాష వాడొచ్చా ?

**సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి సూటి ప్రశ్నలు**

*ఇటీవల మహిళా జర్నలిస్టు రేవతి అరెస్టును ఎడిటర్ గిల్డ్స్ ఎలా ఖండిస్తుందని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. ఆమె పెట్టిన కంటెంట్‌ను పరిశీలించారా? మీడియాలో అలాంటి భాష వాడొచ్చా అని ప్రశ్నించారు. ప్రజాక్షేత్రంలో లేని ముఖ్యమంత్రి కుటుంబంలోని మహిళలను బండబూతులు తిట్టడం స్వేచ్ఛ కిందికి రాదన్నారు. సోషల్ మీడియాలో స్వీయ నియంత్రణ ఉండాలని అన్నారు. భావ ప్రకటనకు మాత్రమే స్వేచ్ఛ ఉంది తప్ప బూతుకు స్వేచ్ఛ లేదన్నారు.*

**'సోషల్ మీడియాలో వాడుతున్న భాష సమంజసమేనా' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం**

హైదరాబాద్‌బ్యూరో/ఖైరతాబాద్(జనంసాక్షి)

తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) ఆధ్వర్యంలో 'సోషల్ మీడియాలో వాడుతున్న భాష సమంజసమేనా..?' అనే అంశంపై సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ లో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. టీయూ జేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఎం రహమాన్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సోషల్ మీడియాలో జరుగుతున్న అభ్యంతరకర అంశాలపై విస్తృతంగా చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. భిన్నంగా ఆలోచించేవారికి స్వేచ్ఛ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అసభ్యంగా మాట్లాడటం ఏ సంస్కృతిలోనూ లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాంటి పరిస్థితి చూడలేదన్నారు. కాబట్టి స్వేచ్ఛను ప్రభుత్వాల చేతిలో పెట్టకుండా స్వీయ నియంత్రణలో ఉంచుకోవాలని, బూతు భాషా ప్రయోగం చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని,

మిగతా 2లో..

పలువురు వక్తల అభిప్రాయాలు 12లో



సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి



## సునీతా విలియమ్స్ రాకకు లైన్‌క్లియర్

**ఐఎస్ఎస్‌తో విజయవంతంగా అనుసంధానమైన క్రూ-10**

**న్యూయార్క్(జనంసాక్షి):** తొమ్మిది నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లు త్వరలోనే భూమ్మీదకు వచ్చేందుకు మార్గం సుగమమైంది. వారిని తిరిగి తీసుకొచ్చేందుకు నాసా- స్పేస్‌ఎక్స్‌లు ప్రయోగించిన క్రూ-10 మిషన్ ఐఎస్ఎస్‌తో విజయవంతంగా అనుసంధానమైంది. ఆదివారం ఉదయం 9: 37 గంటలకు ఈ ప్రక్రియ జరిగినట్లు నాసా వెల్లడించింది.

మిగతా 2లో..

## విమర్శ.. ప్రజాస్వామ్యానికి ఆత్మ వంటిది

**కానీ అది నిర్మాణాత్మకంగా ఉండాలి**

**వాటిని నేను స్వాగతిస్తా.. పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** విమర్శ అనేది ప్రజాస్వామ్యానికి ఆత్మ వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తాను విమర్శలను స్వాగతిస్తానని, అవి మరింత నిర్మాణాత్మకంగా ఉండాలన్నారు.అమెరికాకు చెందిన కృత్రిమ మేధ పరిశోధకుడు



మిగతా 2లో..

## బలోచ్ మిలిటెంట్ల మరో దుశ్చర్య

### మిలిటరీ కాన్వాయ్‌పై దాడి

**ఐదుగురు సైనికులు మృతి.. 12 మందికి తీవ్రగాయాలు**

బలూచిస్థాన్‌లోని నోషిలో చోటుచేసుకున్న ఘటన

**ఇస్లామాబాద్(జనంసాక్షి):** పాకిస్థాన్‌లో సైనికులు ప్రయాణిస్తున్న మిలిటరీ కాన్వాయ్‌పై బాంబు దాడి జరిగింది. ఆదివారం బలూచిస్థాన్‌లోని నోష్కిలో ఈ పేలుడు చోటు చేసుకొంది.ఈ దాడిలో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా.. మరో 12 మందికి తీవ్ర గాయాలైనట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అధికారులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో దీనిని ఆత్మాహుతి దాడిగా గుర్తించారు. ఈ విషయాన్ని నోష్కి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెల్లడించారు. మరోవైపు, ఈ పేలుడులో 90 మంది సైనికులను చంపినట్లు బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఓ ప్రముఖ మీడియాకు మెయిల్ పంపింది. "బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)కు చెందిన ఫిదాయీ యూనిట్ 'మజీద్ బ్రిగేడ్' కొన్ని గంటల క్రితం నోష్కి సమీపంలోని పాక్ మిలిటరీ కాన్వాయ్‌ని లక్ష్యంగా చేసుకుంది. దానిలో ఎనిమిది బస్సులు ఉన్నాయి.

మిగతా 2లో..



# వరంగల్‌కు ఎయిర్‌పోర్టు సాధించాను

## కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రింగురోడ్డూ వచ్చాయి



- నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి ఎన్నో పోరాటాలు
- కేసీఆర్ రూ.8.29లక్షల అప్పును మా నెత్తిమీద పెట్టిపోయారు
- ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం
- గ్రూప్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నాం
- జీతభత్యాలు తీసుకుంటున్న కేసీఆర్ తన బాధ్యతలను నెరవేర్చటం లేదు
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన చేసిన తప్పులన్నీ బయటపెడతా
- స్టేషన్ ఘన్‌పూర్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

*పదేళ్లలో రూ. 1.81 లక్షల కోట్లను ప్రాజెక్టుల పేరు మీద కేసీఆర్ ఖర్చు పెట్టారు. ఒక్క కాళేశ్వరం కోసమే రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. అంత ఖర్చు పెట్టి కట్టిన ఆ ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయి కూలేశ్వరం అయ్యింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి నీళ్లు అందిస్తున్నాయి. శ్రీరామ్‌సాగర్, నాగార్జునసాగర్, కోయిల్‌సాగర్, ఇందిరాసాగర్ నిర్మించింది మా ప్రభుత్వమే..*

*- సీఎం రేవంత్ రెడ్డి*



**స్టేషన్‌ఘన్‌పూర్(జనంసాక్షి):** ఉమ్మడి వరంగల్ అంటే తనకు ఎంతో అభిమానమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వరంగల్ గడ్డ నుంచి ఎన్నో పోరాటాలు జరిగాయన్నారు.వరంగల్‌కు ఎయిర్‌పోర్టు తీసుకొస్తానని లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మాటిచ్చా.. చెప్పినట్టుగానే ఎయిర్‌పోర్టును సాధించి మీ ముందు నిల్చున్నానని సీఎం అన్నారు. స్టేషన్‌ఘన్ పూర్‌లో రూ. 800 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శివునిపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. 'కేసీఆర్ రూ. 8.29లక్షల అప్పును మా నెత్తిమీద పెట్టిపోయారు. ఆయన చేసిన అప్పులకు ఒక్క ఏడాదిలోనే ఈ ప్రభుత్వం రూ. 84వేల కోట్లు వడ్డీ, రూ. 64 వేల కోట్లు అసలు చెల్లించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రజలకు కూడా తెలియాల్సిన అవసరం ఉంది. ఎన్ని ఆర్థిక సమ స్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. అధికారంలోకి వచ్చిన 2 రోజులకే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం.

మిగతా 2లో..

### కేసీఆర్‌కు ప్రజలంటే పట్టింపులేదు

**వారి కుటుంబం దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి తమ ఖాతాల్లో వేసుకున్నారు**

**రాష్ట్రాన్ని రుణాలఊబిలోకి నెట్టారు: మంత్రి పొంగులేటి**

2లో

# హూతీలపై విరుచుకుపడ్డ అమెరికా

## భీకర దాడుల్లో 31 మంది మృతి.. వంద మందికిపైగా గాయాలు

**యెమెన్ రాజధాని సనా, సదా, అల్ బైదా, రాడాలే లక్ష్యంగా ట్రంప్ సర్కారు సైనిక చర్య**

**మృతుల్లో మహిళలు,చిన్నారులే అధికం..**

**సనా(జనంసాక్షి):** యెమెన్‌లోని హూతీలపై అమెరికాలోని ట్రంప్ సర్కారు సైనిక చర్యను మొదలుపెట్టింది. యెమెన్ రాజధాని సనా, సదా, అల్ బైదా, రాడాలే లక్ష్యంగా దాడులు జరిగాయి. ఇప్పటి వరకు 31 మంది మృతి చెందగా.. 101 మంది గాయపడినట్లు హూతీ ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. మృతుల్లో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది.అమెరికా నౌకలు, విమానాలపై హూతీలు దాడులు చేయడాన్ని సహించేది లేదని యూఎస్ 'సెంట్రల్ కమాండ్' పేర్కొంది. ఇక అగ్రరాజ్య దాడులను హూతీ పొలిటికల్ బ్యూరో యుద్ధ నేరంగా అభివర్ణించింది. యెమెన్ దళాలు ప్రతిస్పందించేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది.తిరుగుబాటుదారు లపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భగ్గుమన్నారు. 'హూ తీలు మీ

మిగతా 2లో..



డీకే అరుణ నివాసంలోకి

## చొరబడిన దుండగుడు

**హైదరాబాద్(జనంసాక్షి):** భాజపా మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ నివాసంలోకి ఆగంతకుడు చొరబడిన ఘటన కలకలం రేపింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రోడ్ నంబర్ 56లో డీకే అరుణ నివాసం ఉంటున్నారు.ఈ రోజు తెల్లవారుజామున 3 గంటల సమయంలో దుండగుడు చేతులకు గ్లౌజులు వేసుకొని, ముఖానికి మాస్క్ ధరించి ఇంట్లోకి చొరబడ్డాడు. దాదాపు గంటన్నర పాటు ఇంట్లో తిరిగినట్టు సీసీ కెమెరాల్లో రికార్డయింది. ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు

మిగతా 2లో..

## యూరప్‌లో ఘోర ప్రమాదం

### నైట్ క్లబ్‌లో మంటలు చెలరేగి 50 మందికి పైగా మృతి

**బ్రసెల్స్(జనంసాక్షి):** యూరప్‌లోని నార్త్ మెసిడోనియాలో నైట్ క్లబ్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 100మందికిపైగా గాయపడినట్లు అంతర్గత మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గంటలు గడిచినా మంటలు అదుపులోకి రాలేదని మాచారం.నార్త్ మెసిడోనియా రాజధాని స్కోప్జేకు సుమారు 100కి.మీ దూరంలో కొకాని అనే పట్టణంలోని పల్స్ క్లబ్‌లో శనివారం రాత్రి జరిగిన కాన్సర్ట్‌లో దాదాపు 1500 మంది పాల్గొన్నారు. అయితే, ఆదివారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఈవెంట్‌లో మండే స్వభావం కలిగిన వస్తువుల వాడటంతోనే సీలింగ్‌కు నిప్పు అంటుకొందని ప్రాథమికంగా నిర్ధరించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.







## సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

**హరీశ్‌రావు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు

మిగతా 2లో..



# తెలంగాణలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

సామాజిక మాధ్యమాల ద్వారా సమాజానికి ఉపయుక్తమయ్యే అంశాలు కూడా ఉన్నాయని, కొందరి వల్ల అది పక్కదారి పట్టి మీడియా విలువలను దిగజారుస్తోందని వక్తలు చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక కార్యదర్శి సాదిక్, టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, టీయూజేఎస్ ప్రధాన కార్యదర్శి టి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు పసునూరి రవీందర్, సీనియర్ జర్నలిస్టులు పీవీ శ్రీనివాస్, తిరుపతి, ఇస్లాం, రఫీ, వివిధ సంస్థలకు చెందిన పాత్రికేయులు, మహిళా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు ప్రజలంటే పట్టింపులేదు

**వారి కుటుంబం దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి తమ ఖాతాల్లో వేసుకున్నారు**

**- రాష్ట్రాన్ని రుణాలఊబిలోకి నెట్టారు: మంత్రి పొంగులేటి**



స్టేషన్‌ఘన్‌పూర్(జనంసాక్షి)గత సీఎం రాష్ట్రాన్ని రూ. 8లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని, కేసీఆర్ కుటుంబం దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి తమ ఖాతాల్లో వేసుకున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించిన 'ప్రజాపాలన' బహిరంగసభలో ఆయన మంత్రి మాట్లాడారు. "ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు. కేసీఆర్ గత 15 నెలల్లో కేవలం రెండుసార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. ప్రతిపక్ష నేతగా ప్రజల గురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదు. భారాస ఎమ్మెల్యే ఒకరు ఎస్సీ వర్గానికి చెందిన సభాపతి పట్ల సభలోనే అమర్యాదగా ప్రవర్తించారు. సభలో నిజాలు వినాల్సి వస్తుందని కేటీఆర్, హరీశ్‌రావు వాకౌట్ చేసి వెళ్లిపోతారు. మంచిని అభినందించకపోయినా.. అభివృద్ధిని మాత్రం అడ్డుకోవద్దు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా ఇచ్చినా ఇంకా భారాస నేతలు పగటికలలు కంటున్నారు. అపార అనుభవం ఉందని చెప్పుకునే వ్యక్తి సభలో సూచనలు ఎందుకు చేయట్లేదు. ఏదైనా చెడు జరిగిన చోట విపక్ష నేతలు వెళ్లి డ్యాన్స్ చేస్తూ ఆనందం పొందుతున్నారు. పదేళ్లలో వరంగల్ ఎయిర్‌పోర్టుకు అనుమతి సాధించని నేతలు ఇవాళ గొప్పలు చెప్పుకుంటున్నారు. మూడేళ్లకే కూలిపోయిన కాళేశ్వరాన్ని నిర్మించి ఏడో వింత అని గొప్పలు చెప్పుకున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు ఎండిపోతున్నాయని మళ్లీ వాళ్లే నాటకం ఆడుతున్నారు. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా జలాలను ఏపీకి వదిలిపెట్టి రాష్ట్రానికి అన్యాయం చేశారు"అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు.

# అమెరికా దాడుల వేళ.. ఈజిప్టులోకి హూతీల క్షిపణి!

**కైరో(జనంసాక్షి):**హూతీ తిరుగుబాటుదారులపై అమెరికా ఉక్కుపాదం మోపిన విషయం తెలిసిందే. యెమెన్‌లో చేపట్టిన దాడుల్లో 30 మందికిపైగా మృతి చెందారు. ఇదే సమయంలో హూతీలు ప్రయోగించినట్లు భావిస్తున్న ఓ క్షిపణి ఈజిప్టును తాకినట్లు తెలుస్తోంది. సినాయ్ ద్వీపకల్పంలోని తీరప్రాంత నగరమైన శర్మ్ ఎల్-షేక్‌కు సమీపంలో పడింది. ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. అయితే, ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ క్షిపణిని ప్రయోగించారా? అనే అంశంపై ఐడీఎఫ్ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఇజ్రాయెల్‌పై తమ దాడులను పునఃప్రారంభిస్తామని ఇటీవల హూతీలు ప్రకటించిన నేపథ్యంలో.. టెల్‌అవీవ్ ఇప్పటికే అప్రమత్తమైంది. డ్రోన్, క్షిపణి దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. హూతీలకు సమయం దగ్గరపడిందంటూ.. వారికి మద్దతు ఇవ్వడాన్ని నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ఇరాన్‌ను హెచ్చరించారు. వారి చర్యలకు ఇరానే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ వ్యాఖ్యలను టెహ్రాన్ ఖండించింది. హూతీల దాడుల్లో తమ దేశానికి ఎటువంటి ప్రమేయం లేదని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ చీఫ్ జనరల్ హుస్సేన్ సలామీ స్పష్టం చేశారు. మిలిటెంట్ గ్రూపుల విధానాల రూపకల్పన విషయంలో తమ పాత్రేమీ లేదన్నారు. ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరఘ్చి స్పందిస్తూ.. హూతీలపై అమెరికా దాడులను నిలిపివేయలన్నారు. తమ విదేశాంగ విధానాలను అమెరికా నిర్దేశించలేదన్నారు. ఇక అగ్రరాజ్య దాడులను హూతీ పొలిటికల్ బ్యూరో యుద్ధ నేరంగా పేర్కొంది.

# గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలి: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: గ్రూప్-1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పేపర్ల మూల్యాకనంలో తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందని అభ్యర్థులు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు వచ్చాయని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె వివరించారు. గ్రూప్-1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కి ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్‌కి మరొక హాల్‌టికెట్ నంబర్ కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో దాదాపు 13వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత 13వేల మందిని ఇన్వాలీడ్‌గా ప్రకటించిందో చెప్పాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.





# వరంగల్‌కు ఎయిర్‌పోర్టు సాధించాను



ఇందుకో సం ఇప్పటికే రూ. 5,500 కోట్లు కేటాయించాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా నే రైతుబంధు కింద రూ. 7,200 కోట్లు ఇచ్చాం. గ్రూప్ 1,2,3 పరీక్షలను సవ్యంగా నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నాం. అన్ని సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రానికి కడియం శ్రీహరి అవసరం ఉందని చెప్పి పార్టీలోకి తీసుకొచ్చాం. ఎమ్మెల్యేగా జీతభత్యాలు తీసుకుంటున్న వ్యక్తి తన బాధ్యతలను నెరవేర్చటం లేదు. 15 నెలలుగా జీతభత్యాలు తీసుకుంటూ అసెంబ్లీకి మాత్రం రావట్లేదు. ప్రజల సొమ్మును జీతంగా తీసుకునే వ్యక్తి ప్రజల కోసం అసెంబ్లీలో సూచనలు ఎందుకు చేయట్లేదు? తన అనుభవాన్ని ప్రజల కోసం ఎందుకు ఉపయోగించట్లేదు? ఈ ప్రభుత్వం వచ్చాకే వరంగల్‌కు ఎయిర్‌పోర్టు, రింగురోడ్డు వచ్చాయి. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చింది. జయశంకర్ సర్ స్వగ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసింది మా ప్రభుత్వమే. బడ్జెట్ సమావేశాల్లో కేసీఆర్ చేసిన తప్పులన్నీ బయటపెడతా"అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా జీతభత్యాలు తీసకుంటున్న వ్యక్తి తన బాధ్యతలు నెరవేర్చటం లేదని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. 15 నెలలుగా రూ. 16 లక్షల జీతభత్యాలు తీసుకున్న వ్యక్తి అసెంబ్లీకి మాత్రం రావట్లేదని, ప్రజల సొమ్మును జీతభత్యాలుగా తీసుకునే వ్యక్తి ప్రజల కోసం అసెంబ్లీలో సూచనలు ఎందుకు చేయటం లేదని, ఉద్యోగం చేయకుంటే, విధులకు వెళ్లకుంటే ఎవరికైనా జీతం వస్తుందా, తన అనుభవాన్ని ప్రజల కోసం ఎందుకు ఉపయోగించటం లేదని అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వచ్చాకే వరంగల్‌కు ఎయిర్‌పోర్టు, కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్‌కు రింగ్‌రోడ్డు వచ్చాయని గుర్తు చేశారు. జయశంకర్ సర్ స్వగ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసింది ఈ ప్రభుత్వమేని అన్నారు. మహిళలకు వెయ్యి బస్సులు ఇచ్చి ఆర్టీసీలో అద్దెలకు తీసుకున్నామని, మహిళల చేత వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయించామని తెలిపారు. తెలంగాణ కోసం సర్వం ధారపోసిన వాళ్లు తెలంగాణ జాతిపిత అవుతారని, ప్రజల సొమ్ము దోచుకుని ఫామ్‌హౌస్‌లు కట్టుకున్న వాళ్లు జాతిపిత ఎలా అవుతారని ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్ము దోచుకుని పేపర్, టీవీ ఛానెళ్లు పెట్టుకున్న వ్యక్తి జాతిపిత ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన తప్పులకు ఒక్క ఏడాదిలోనే ఈ ప్రభుత్వం రూ. 1.53 లక్షల కోట్లు వడ్డీలుగా కట్టిందని, ఏడాదిలోనే రూ. 84 వేల కోట్లు వడ్డీలకు, రూ. 64 వేల కోట్లు అసలు కింద చెల్లించామని అన్నారు. పదేళ్లు పాలించిన వ్యక్తి ఏడాదికే మమ్మల్ని దిగిపోమ్మని అంటున్నారని, ఐదేళ్ల కాలానికి ప్రజలు తీర్పు ఇచ్చి మమ్మల్ని పదవిలో కూర్చోబెట్టారని అన్నారు. కేసీఆర్ పాపాలచిట్టాను ముమ్ముందు కూడా విప్పుతానని వెల్లడించారు. బహిరంగ సభకు ముందు పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి, రూ. 46కోట్లతో 100 పడకల అస్పత్రి నిర్మాణానికి, రూ. 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీస్ కాంప్లెక్స్‌కు, రూ. 38కోట్లతో పంచాయతీ రాజ్ బీటీ రోడ్ల నిర్మాణానికి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో రూ. 5 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణానికి, మారుమూల తండాలకు రోడ్లు, బంజారా భవన నిర్మాణానికి శంకుస్థాపన రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మహిళా శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులు, బ్యాంక్ లింకేజ్ లోన్‌లు ప్రారంభించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో 5సబ్ స్టేషన్లు, డివిజన్ ఆఫీసు నిర్మాణానికి, 5వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

## సునీతా విలియమ్స్ రాకకు లైన్‌క్లియర్

దీనికి సంబంధించిన వీడియోను స్పేస్‌ఎక్స్ పంచుకుంది. సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ స్థానంలో తాజాగా అక్కడికి వెళ్లిన నలుగురు వ్యోమగాములు పనిచేయనున్నారు. క్రూ డ్రాగన్ వ్యోమనౌక శనివారం తెల్లవారుజామున 4.33 గంటలకు (భారత కాలమానం ప్రకారం..) అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయాణం మొదలుపెట్టింది. క్రూ-10 మిషన్‌లో భాగంగా స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ దీన్ని నింగిలోకి మోసుకెళ్లింది. ఇందులో అమెరికాకు చెందిన ఆన్ మెక్‌క్లెయిన్, నికోల్ అయర్స్, జపాన్ వ్యోమగామి టకుయా ఒనిషి, రష్యాకు చెందిన కిరిల్ పెస్కోవ్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకొన్నారు. వీరికి సునీత, విల్మోర్ స్వాగతం పలికారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో వారు ఐఎస్ఎస్ కు చేరుకున్న విషయం తెలిసిందే. ప్రణాళిక ప్రకారం వ్యోమగాములు సునీతా విలియమ్స్ బుచ్ విల్మోర్‌లు వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. దీంతో వారు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. తాజాగా క్రూ-10లోనే వీరు తిరిగి రానున్నారు.



## ఎంపీ డీకే అరుణ నివాసంలోకి చొరబడిన దుండగుడు

నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. "తెల్లవారు జామున 3గంటలకు ఇంట్లో శబ్దం వచ్చింది. కానీ, ఎవరూ కనిపించలేదు. కిచెన్‌లో పాదముద్రలు ఉన్నాయి. సీసీ టీవీ ఫుటేజ్ చూడగా.. ఓ వ్యక్తి వంటగది వైపు కిటికీలో నుంచి వచ్చినట్టు కనిపించింది. మాస్క్, గ్లౌజులు వేసుకొని ఉన్నాడు. ఆ సమయంలో డీకే అరుణ ఇంట్లో లేరు. మీటింగ్ కోసం నిన్న మహబూబ్‌నగర్ వెళ్లారు. ఆగంతకుడు గంటన్నర పాటు కిచెన్‌లో ఉన్నాడు. ఎంపీ గది వరకు వెళ్లాడు. ఇంట్లో ఎలాంటి వస్తువులు పోలేదు. ఒక్కడే వచ్చినట్టు సీసీ టీవీలో కనిపించింది. జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాం" అని డీకే అరుణ డ్రైవర్ లక్ష్మణ్ తెలిపారు. హైదరాబాద్‌లోని తన నివాసంలోకి దుండగుడు చొరబడిన ఘటనపై ఎంపీ డీకే అరుణ మహబూబ్‌నగర్‌లో స్పందించారు. తనతో పాటు తన కుటుంబానికి సెక్యూరిటీ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘటనపై విచారణ చేపట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. గతంలో తమ కుటుంబంపై జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకొని భద్రత పెంచాలని డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

చేయడం సరికాదన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న జానారెడ్డిని కేసీఆర్ గౌరవించారని గుర్తు చేశారు. కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను శనివారం శాసనసభలో రేవంత్‌రెడ్డి మార్చారని ఆరోపించారు. "సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీనికి సీఎం క్షమాపణలు చెప్పాలి. ఏకపక్షంగా భారాస ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. గతంలో ఎల్ఆర్ఎస్ ఉచితమని కాంగ్రెస్ నేతలు అన్నారు. అధికారంలోకి వచ్చాక డబ్బులు వసూలు చేస్తున్నారు" అని హరీశ్‌రావు విమర్శించారు.

## హూతీలపై విరుచుకుపడ్డ అమెరికా

సమయం ఆసన్నమైంది. మీ దాడులు వెంటనే ఆపేయాలి. ఊహించని పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని ఆయన ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. ప్రపంచ జలమార్గాల్లో అమెరికా వాణిజ్య, యుద్ధ నౌకలు స్వేచ్ఛగా వెళ్లకుండా ఏ ఉగ్రశక్తీ ఆపలేదన్నారు. హూతీలకు మద్దతు ఇవ్వడాన్ని నిలిపివేయాలని ఇరాన్‌ను హెచ్చరించారు. వారి చర్యలకు ఇరానే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

## బలోచ్ మిలిటెంట్ల మరో దుర్చర్య

పేలుడు వల్ల ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైందిపేలుడు సంభవించిన తర్వాత బీఎల్ఏకు చెందిన ఫతే స్క్వాడ్ వెంటనే మరో బస్సును చుట్టుముట్టింది. దానిలో ఉన్న సైనికులను హతమార్చింది. మా విరోధుల మరణాల సంఖ్య 90కి చేరింది" అని పేర్కొంది. కాగా.. ఇటీవల పాక్‌లోని బలోచిస్థాన్‌లో ప్రయాణికుల రైలును వేర్పాటువాద ఈ మిలిటెంట్లు హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 400 మంది ప్రయాణిస్తున్న ఈ రైలుపై దాడికి తెగబడ్డారు. ప్రయాణికులను బందీలుగా మార్చి పలువురి ప్రాణాలు తీశారు. ప్రయాణికులను బందీలుగా మార్చి పలువురి ప్రాణాలు తీశారు. ఈ ఘటన జరిగిన అతి కొద్ది కాలంలో మరో దాడికి పాల్పడ్డారు. ఈ పేలుడులో ఐదుగురు సైనికులు మృతి చెందినట్లు లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి తెలిపారు.

## విమర్శ.. ప్రజాస్వామ్యానికి ఆత్మ వంటిది



లెక్స్‌ఫ్రిడ్‌మ్యాన్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ అనేక అంశాలపై మాట్లాడారు. "నా శక్తి పేరులో లేదు. 140 కోట్ల మంది భారతీయుల మద్దతు, దేశ సంస్కృతి, వారసత్వంలోనే ఉంది. నేను ప్రపంచ నేతలతో చేయి కలిపినప్పుడు.. అది మోదీ చేస్తున్నది కాదు. 140 కోట్ల మంది భారతీయులు చేస్తున్నట్లే. శాంతి గురించి మేం మాట్లాడినప్పుడు.. ప్రపంచం మా మాట వింటుంది. ఎందుకంటే గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ జన్మించిన నేల ఇది. నా ప్రమాణస్వీకారోత్సవానికి పాకిస్థాన్‌ను ఆహ్వానించా. కానీ, శాంతి కోసం ప్రయత్నం చేసినప్పుడల్లా శత్రుత్వం, ద్రోహమే ఎదురైంది. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరి చేందుకు ఇస్లామాబాద్ నాయకత్వంపైనే ఆధారపడి ఉంటుంది. విమర్శలను స్వాగతిస్తా. అది ప్రజాస్వామ్యం ఆత్మ అని నా విశ్వాసం. నా బాల్యం మొత్తం పేదరికంలోనే గడిచింది. నా తెల్ల బూట్లను మెరిపించేందుకు పాఠశాలలో వాడి పడేసిన సుద్ద ముక్కలను సేకరించి తెచ్చుకునేవాడిని. ఓ గొప్ప సత్కార్యం కోసం ఉన్నత శక్తి నన్ను ఇక్కడకు పంపించింది. నేను ఒంటరిని కాదు. నన్ను ఇక్కడికి పంపించిన వారే నాకు తోడుగా ఎల్లప్పుడూ ఉంటారు. మా నాన్న టీ దుకాణానికి వచ్చే వారిని చూసి నేనెంతో నేర్చుకున్నా. వాటినే నా ప్రజా జీవితంలో అమలు చేస్తున్నా. దేశమే ప్రధానమని ఆర్ఎస్ఎస్ బోధిస్తుంది. మానవ సేవే మాధవ సేవ. ఆ గొప్ప సంస్థ నుంచి ఎన్నో విలువలను నేర్చుకున్నా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## అమెరికాలో పెను తుపాను..

### 33కు చేరిన మృతుల సంఖ్య

**న్యూయార్క్(జనంసాక్షి):**అమెరికా ను పెను తుపాను, టోర్నడోలు వణికిస్తున్నాయి. బలమైన ఈదురు గాలులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు 33 మంది ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. బలమైన గాలుల కారణంగా ఇళ్ల పైకప్పులు కూలిపోవడంతో పాటు పెద్ద ట్రక్కులు సైతం బోల్తా పడ్డాయి. దుమ్ముధూళితో కూడిన గాలుల కారణంగా 50కి పైగా వాహనాలు ఢీకొన్నాయి. కాన్సాస్‌లో జరిగిన ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృత్యువాతపడినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. మిస్సోరీలోని బేకరర్స్ ఫీల్డ్ ప్రాంతంలో 12 మంది, మిసిసిపీలో ఆరుగురు మృతి చెందగా.. ముగ్గురి ఆచూకీ గల్లంతైంది. టెక్సాస్‌లో వాహన ప్రమాదాల్లో నలుగురు మరణించారు. అదేవిధంగా.. ఆర్కాన్సాస్ రాష్ట్రంలో మరో ముగ్గురు చనిపోగా.. 29మంది గాయపడ్డారు. గవర్నర్ సారా హుకాబీ శాండర్స్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో తాను మాట్లాడానని, ప్రజల రక్షణకు చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున గాలులు వీయడంతో చెట్లు కూలి విద్యుత్ లైన్లు, భవనాలు దెబ్బతిన్నాయి. సెంట్రల్ యూఎస్‌లో దాదాపు 2 లక్షల ఇళ్లతో సహా వాణిజ్య సముదాయాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ఈ టోర్నడోలు మరిన్ని వచ్చే అవకాశం ఉందని, అందులో కొన్ని ప్రమాదకర స్థాయిలో ఉండవచ్చని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరికలు జారీ చేసింది. టెక్సాస్, కాన్సాస్, దక్షిణ అమెరికా రాష్ట్రాల్లో దీని ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మార్చిలో ఇలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు అసాధారణమేమీ కాదని, అయితే.. ఈసారి విస్తృతి, తీవ్రత అధికంగా ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం నిపుణుడు బిల్ బంటింగ్ చెప్పారు.






## వందేమాతరం పాడిన చిన్నారి.. గిటార్‌ను బహూకరించిన అమిత్‌షా

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈశాన్య రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మిజోరాంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ సమయంలో ఏడేళ్ల చిన్నారి ఎస్తేర్ లాల్దుహౌమి హ్నామ్తే వందేమాతరాన్ని పాడింది. ఆ చిన్నారిని అభినందిస్తూ గిటార్‌ను బహుమతిగా ఇచ్చారు. 'భారతదేశంపై ప్రేమ మనల్ని ఏకం చేసింది. నేడు అద్భుతమైన చిన్నారి ఎస్తేర్ వందేమాతరాన్ని పాడి నా హృదయాన్ని కదిలించింది. ఏడేళ్ల చిన్నారికి భారత మాతపై ఉన్న ప్రేమ తన పాటలో కనిపించింది' అని షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ పాట వీడియోను కూడా ఆయన పంచుకున్నారు. ఎస్తేర్ 2020లో 'మా తుజే సలామ్' పాట వీడియోతో అందరి దృష్టిని ఆకర్షించింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమె అనేక అవార్డులను అందుకుంది. ఈ సందర్భంగా మిజోరాం ప్రజలను ఉద్దేశించి షా మాట్లాడారు. అస్సాం రైఫిల్స్ ప్రధాని కార్యాలయాన్ని సెంట్రల్ ఐజ్వాల్ నుంచి జోఖావ్‌సాంగ్‌కు మార్చడం రాష్ట్రఅభివృద్ధిపై కేంద్ర నిబద్ధతను చాటుతుందన్నారు. ఈ చర్య కేవలం పరిపాలనాపరమైన నిర్ణయం మాత్రమే కాదని, మిజో ప్రజలపై ప్రభుత్వం చూపిస్తున్న బాధ్యతకు ప్రతీకగా పేర్కొన్నారు. పర్యటకం, సాంకేతికత, వ్యవసాయం, వ్యవస్థాపకతతో సహా వివిధ రంగాలలో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై ప్రత్యేక శ్రద్ధ వహిస్తా

**చేర్యాల ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తా**
**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**
**ఎంపీ చామల కు చేర్యాల జేఏసీ నాయకుల వినతి**



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 16 :** చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై ప్రత్యేక శ్రద్ధ చూపి, చేర్యాల ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తానని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం చేర్యాలకు వచ్చిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం కంటే ముందు ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు స్వాతంత్రం తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంతో పోరాట చరిత్ర, ఘనమైన, సామాజిక, రాజకీయ నేపథ్యం కలిగి తాలూకా కేంద్రంగా, సమితి కేంద్రంగా, నియోజకవర్గ కేంద్రంగా వెలుగు వెలిగిన చేర్యాల ప్రాంతం గత బీఆర్ఎస్ పాలనలో నూతన జిల్లాల ఏర్పాటు తర్వాత సగ ప్రాంతం జనగామ జిల్లాలో, సగ భాగం సిద్దిపేట జిల్లాలో కలిపిన నేపథ్యంలో తన అస్తిత్వం కోసమే పోరాటం చేయవలసిన దీన పరిస్థితి ఏర్పడిందని జేఏసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్ వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశంపై తనకు స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నదని, గత ఎన్నికల సందర్భంలో తాను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషి చేసి చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. జేఏసీ తరఫున ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగ రావు, అందె అశోక్, అందె బీరయ్య, సనవాల ప్రసాద్, బుట్టి సత్యనారాయణ, పాకాల ఇసాక్, పిల్లి చంద్రం, పాల లక్ష్మీ నారాయణ, రామడుగు బాలరాజు, అందె నాని బాబు, గద్దల మహేందర్, ఆది శ్రీనివాస్, ఈరి భూమయ్య, ఎండి జహురుద్దీన్, కొండపాక బిక్షపతి, ఉడుముల బాల్ రెడ్డి, బండి శ్రీనివాస్, అందె బాబు, ఎండి ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఈ కాలపు మానవుని సందిగ్ధావస్థ పుస్తకావిష్కరణ

**హైదరాబాద్ (జనంసాక్షి) :** విశ్వనాథ సాహిత్య పీఠం పక్షాన పీఠం చైర్మన్ వెలిచాల కొండలరావు తెలుగులోకి అనువదించిన 8 గ్రంథాల ఆవిష్కరణ ఆదివారం అమీర్‌పేట డీకే రోడ్‌లోని సిస్టర్ నివేదిత స్కూల్ ఆడిటోరియంలో జరిగింది. ఈ పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి హాజరై తెలుగులోకి అనువదించిన 'ఈ కాలపు మానవుని సందిగ్ధావస్థ' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. దీంతోపాటు హర్ రూమ్, గాలిబ్స్ కప్లేట్స్, మోచిరామ్, రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలు గీతాంజలి వంటి ప్రసిద్ధ పుస్తకాలను అనువదించిన విశ్వనాథ సాహిత్య పీఠం చైర్మన్ డాక్టర్ వెల్చాల కొండలరావు సాహితీ సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ హరిగోపాల్, బి నర్సింగ్ రావు, నలిమెల భాస్కర్, ప్రొఫెసర్ కె వీరారెడ్డి ప్రొ.వి విశ్వనాథం ప్రొ.యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అవస్థలున్నా అభివృద్ధిలో తగ్గేదేలే..!



- ప్రతి క్షణం... వరంగల్ ప్రగతి కోసం రేవంతన్న పరితపన
- స్టేషన్ ఘనపూర్‌లో మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



**వరంగల్ (జనంసాక్షి) :** రాష్ట్రంలో గత పాలకులు సృష్టించిన విధ్వంసానికి... ప్రస్తుతం మనం ఎన్నో ఆర్థిక అవస్థలు ఎదుర్కొంటున్నామని, అయినా తాము రాష్ట్ర అభివృద్ధిలో ఎక్కడా తగ్గడం లేదని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటించి, పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆడబిడ్డల స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు అందజేశారు. మహిళా శక్తి పథకం ద్వారా లబ్ధిదారులకు, ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ అందించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు.., సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో మంత్రి సురేఖ ప్రసంగిస్తూ... ప్రతి క్షణం తెలంగాణ ప్రజలు, వరంగల్ బిడ్డల కోసం సీఎం రేవంతన్న పరితపిస్తున్నాడని చెప్పారు. అందుచేత, సీఎం రేవంతన్నకు తాము అంతా అండగా ఉంటామన్నారు. వరంగల్ ను సొంత ప్రాంతంలా చూస్తున్న సీఎం రేవంతన్నకు మంత్రి సురేఖ థ్యాంక్స్ చెప్పారు. గత ప్రభుత్వంలో స్టేషన్ ఘనపూర్, వరంగల్ జిల్లాలోని ఇతర నియోజకవర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆగ్రహించారు. అయితే, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక... వరంగల్ ను తన సొంత ప్రాంతంలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. తన సహచర మంత్రి సీతక్క కూడా రాష్ట్రంలోని మహిళా అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నరని ప్రశంసించారు. వరంగల్ రెండోవ రాజధాని లాగా అభివృద్ధి చేయడం తకెంతో సంతోషంగా ఉందన్నారు.

**వరంగల్‌ను టూరిజం స్పాట్‌గా డెవలప్ చేయండి**

వరంగల్‌లో టూరిజం డెవలప్ మెంట్‌కి మంచి అవకాశాలున్నాయని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతాన్ని ఒక మంచి టూరిజం స్పాట్ లాగా డెవలప్ చేయాలని సీఎంను కోరారు. రాణి రుద్రమ దేవి, సమ్మక్క-సారక్క లాంటి గొప్పగొప్ప మహిళా మణులు ఏలిన గడ్డ ఈ వరంగల్ అని ఆమె గుర్తు చేశారు. అయితే, ఇక్కడ ఏం చేయాలన్న ఆర్కియాలజీ డిపార్టుమెంటు వారు కొంచం సహకరించడం లేదని సీఎం దృష్టికి మంత్రి సురేఖ తీసుకెళ్ళారు. ఈ విషయంపై దృష్టి సారించాలని సీఎంను మంత్రి సురేఖ కోరారు. రేవంతన్న మాట ఇస్తే తప్పరని.... పాత వరంగల్ ను కొత్తగా... సరికొత్తగా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ హామీలు నేరవేరుస్తూ ముందుకు వెళ్ళుతున్నారని కితాబిచ్చారు. నిన్న రేవంతన్న అసెంబ్లీలో ఇచ్చిన స్పీచును చూస్తే, కాంగ్రెస్ ఈ రాష్ట్రానికి ఏం చేస్తుందో... ఏం చేయాలనుకుంటుందో అందరికీ అర్థం అవుతుందని స్పష్టం చేశారు. ఎయిర్ పోర్టు, టెక్స్‌టైల్ పార్కు కూడా త్వరలో రాబోతున్నాయని... వీటి కోసం రేవంతన్న ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో సీఎం వెంట తాము అందరం ఉంటామని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.



**ఖాజా మెన్షన్ కన్వెన్షన్ హాల్‌లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఉస్మాన్ మహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.. పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కార్పొరేషన్ చైర్మన్లు, డిసిసి అధ్యక్షులు, ఇతర పార్టీ నాయకులు**



# గ్రూప్ 1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గ్రూప్ 1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల్లో జరిగిన అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రతినిధులు ఆదివారం నాడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి చర్చించారు. తమ వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనిత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్ కి ఒక హాల్ టికెట్ నంబరు, మెయిన్స్ కి మరొక హాల్ టికెట్ నంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. అదే విధంగా, ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో దాదాపు 13 వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత ఆ 13వేల మందిని ఇన్వాలిడ్ గా ప్రకటించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ సత్య , గౌతమ్, విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డా.ఎల్చాల దత్తాత్రేయ, బొడ్డుపల్లి లింగం, అశోక్ యాదవ్, మంథని మధు, కేయూ నుండి శరత్ గౌడ్, గ్రూప్ 1 అభ్యర్థులు సింధు రెడ్డి , అనూష, సత్యవతి, రవీందర్ రాథోడ్, క్రాంతి కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్, కోట్ల, నీలం, కాసు పేర్లను తొలగించే దమ్ముందా?

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఆ పార్టీ నాయకులే ఓడించారు**
**స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించే బాధ్యత తీసుకుంటాం**
**సిరిసిల్ల జిల్లాలో బీజేపీ ఆత్మీయ సమ్మేళనంలో**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా (జనంసాక్షి) :** తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. "పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేకసార్లు జైలుకు పోయినోడు. హరిజనులను ఆలయాల్లోకి ప్రవేశం కల్పించాలని ఉద్యమించి శాసనం చేయించినోడు. శ్రీరాములు లాంటోళ్లు 10 మంది ఉంటే ఎప్పుడో స్వాతంత్ర్యం తెచ్చేటోడినని అన్నారంటే ఆయన గొప్పతనం అర్థం చేసుకోవాలి. అట్లాంటి నేత పేరును తొలగించి అవమానిస్తారా?" అని మండి పడ్డారు. ఈ సందర్భంగా సీఎంకు సవాల్ విసిరారు. "ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరు తొలగించారు. మరి ఆ మూలాలున్న ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి పేరిట అనేకం ఉన్నాయి. వారి పేర్లను కూడా తొలగిస్తారా?"అని సవాల్ విసిరారు. బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా రెడ్డబోయిన గోపీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పట్టణ కేంద్రంలో ఆత్మీయ సమ్మేళం నిర్వహించారు. వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహంచారు.

కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యుల వ్యతిరేక పార్టీ. దళిత వ్యతిరేక పార్టీ. పొట్టి శ్రీరాములు జయంతి ఈరోజు. ఆయన గొప్ప దేశభక్తుడు. స్వాతంత్ర్య సమరయోధుడు. హరిజనులకు దేవాలయాల్లో ప్రవేశం కల్పించాలని ఉద్యమించి శాసనం చేయించిన నాయకుడు. ఆంధ్ర రాష్ట్రం కోసమే కాదు.... దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొని అనేకసార్లు జైలుకు పోయిన నాయకుడు. పొట్టి శ్రీరాములు లాంటి వాళ్లు నా వెంట 10 మంది ఉంటే చాలు... దేశానికి ఎప్పుడో స్వాతంత్ర్యం తెచ్చేవాడనని మహాత్మాగాంధీయే చెప్పారంటే ఆయన గొప్పతనం అర్థమవుతుంది. మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్రను వేరు చేయాలని ఉద్యమించారే తప్ప ఏనాడూ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడలేదే.. అట్లాంటి మహనీయుడి పేరును తొలగించి తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలనుకోవడం దుర్మార్గం. సురవరం పట్ల మాకు అభ్యంతరం లేదు. గొప్ప వ్యక్తే. మంచి రచయిత. తెలుగు భాష ఉద్దరణ కోసం పాటుపడ్డారు. ఇయాళ ఆయన బతికుంటే సీఎం చేసిన పనికి బాధపడేవారు. ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరును తీసేయడం దారుణం. అట్లయితే ఎన్టీఆర్ పేరును కూడా తీసేస్తారా? కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవ్ రెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి పేర్లను తొలగిస్తారా? తొలగించే దమ్ముందా సీఎం గారు.. వాళ్లకు ఒక రూల్. పొట్టి శ్రీరాములకు ఇంకో రూలా? సీఎంకు దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి. మద్రాస్ నుండి ఆంధ్రను వేరు చేయాలని మాత్రమే కోరిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. అంతే తప్ప తెలంగాణకు వ్యతిరేకం కాదే.... అట్లాంటి వ్యక్తిని అవమానించడం ఎంత వరకు కరెక్ట్? ఆర్యవైశ్య సమాజమంతా ఆగ్రహంతో ఉంది. హిందూ సమాజమంతా ఆలోచించాలి. ఈ దేశం కోసం పోరాటాలు చేసిన వాళ్లను, త్యాగాలు చేసిన వాళ్లను స్మరించుకోవడం, వారి విగ్రహాలు పెట్టి గౌరవించుకోవడం మన సంస్కారం. వారి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి రాబోయే తరానికి స్ఫూర్తిగా నిలుపుతాం. అట్లా కాకుండా అవకాశవాద రాజకీయాలు చేస్తూ మహనీయులను అవమానించడం ఏమాత్రం సరికాదు. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెరమరుగు చేయడం కరెక్ట్ కాదు. యధా రాజా...తథా ప్రజా. రాహుల్ గాంధీ తీరు కూడా అట్లనే ఉంది. ఆయన కూడా యూరప్ పోయి భారత దేశ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని కోరి దేశం పరువు తీసిండు' అని బండి సంజయ్ అన్నారు.

# ఎయిర్ ఏషియా అత్యవసర ల్యాండింగ్



**శంషాబాద్ (జనంసాక్షి) :** సాంకేతిక సమస్యతో ఎయిర్ ఏషియా విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది. కౌలాలంపూర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన విమానంలో గాల్లో ఉండగానే సాంకేతిక సమస్యను గుర్తించి పైలెట్ శంషాబాద్ ఏటీసీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే స్పందించిన ఏటీసీ అధికారులు ఎయిర్ ఏషియా విమానం ల్యాండింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పైలెట్ సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 73 మంది ప్రయాణికులు ఉన్నారు. ఎలాంటి ఇబ్బందులు తల్లెత్తకుండా సురక్షితంగా ల్యాండింగ్ చేయడంతో అటు ప్రయాణికులు, ఇటు ఎయిర్‌పోర్టు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కాని జీఎంఆర్ అధికారులు మాత్రం అత్యవసరంగా ల్యాండింగ్ కాదు సాధారణంగానే ల్యాండింగ్ చేశారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా ఆ వాస్తవమని ప్రకటించారు.

# శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్లే భక్తులకు దేవస్థానం అలెర్ట్..!



**శ్రీశైలం (జనంసాక్షి) :** భ్రమరాంబ మల్లికార్జున స్వామి కొలువుదీరిన శ్రీశైలానికి వెళ్లే భక్తులకు అధికారులు కీలక సూచనలు చేశారు. శ్రీశైల మహా క్షేత్రానికి వచ్చే యాత్రికులు నకిలీ వెబ్‌సైట్స్‌ను ఆశ్రయించి మోసపోవద్ది ఈవో శ్రీనివాసరావు సూచించారు. ఇటీవల దేవస్థానం నిర్వహిస్తున్న వసతి సముదాయాల పేరుతో మూడు నకిలీ వెబ్‌సైట్ కారణంగా పలువురు యాత్రికులు మోసపోయినట్లుగా తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. శ్రీశైలంలో దేవస్థానం వసతిని ముందస్తుగా రిజర్వు చేసుకునేందుకు, ఆయా ఆర్జితసేవలను, దర్శనం టికెట్లను ముందస్తుగా పొందేందుకు దేవస్థానం ఆన్‌లైన్ విధానాన్ని రూపొందించిందన్నారు. వసతిని, దర్శనం, ఆర్జిత సేవలు, స్పర్శదర్శనం కోసం టికెట్లను భక్తులు దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ srisailadevasthanam.org లేదంటే.. ఏపీ దేవాదాయశాఖకు చెందిన aptemples.ap.gov.in వెబ్‌సైట్స్‌ని మాత్రమే వినియోగించాలని.. ఇతర సైట్స్‌ని నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఆమోదించిన, దేవస్థానం నిర్వహిస్తున్న అధికారిక వెబ్‌సైట్స్‌లో ఖచ్చితమైన సమాచారం ఉంటుందని.. అందులోనే టికెట్లు తీసుకోవలని కోరారు. వసతి గదుల నమోదు, ఆర్జితసేవా టక్కెట్లు, స్పర్శ దర్శనం, శీఘ్ర అతిశీఘ్ర దర్శనం, విరాళాలు అన్నీ అందుబాటులో ఉంటాయని చెపపారు. అవసరమైతే దేవస్థానం కాల్ సెంటర్ 833901351/52/53 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఎవరైనా క్షేత్ర పరిధిలో వసతి గదులు, దర్శనం టికెట్లు ఇప్పిస్తామని దగ్గరకు వచ్చే దళారులపై ఫిర్యాదు చేయాలని కోరారు.

# మొసలి దాడిలో వలస కూలీ మృతి



**గద్వాల్ రూరల్ మార్చి16(జనంసాక్షి) :** గద్వాల మండలం దివి గ్రామమైన గుర్రం గడ్డ శివారులో ఉన్న కృష్ణా నదిలో గుర్రంగడ్డ బ్రిడ్జి నిర్మణ పనులకు వచ్చి అక్కడే నది అంచున క్యాంపులో ఉంటూ హోలీ పండుగ వేడుకలలో పాల్గొన్న మనీష్ 21సం ఉత్తరప్రదేశ్. హోలీ పండుగ వేడుకలలో పాల్గొని సాయంకాలం 6:30 గంటల సమయం నందు స్నానం చేయడానికి నదిలోకి వెళ్లినపుడు ముసలి దాడి చేయడంతో మృత్తి చెందాడు. 16 తేదీన ఉదయం 7 గంటల సమయంలో గుర్రం గడ్డ గ్రామస్తుల సహాయం తో మృత దేహాని బయటకు తీశారు. ముసలి దాదాపు 14ఫీట్ల పొడవు ఉందంటూ అక్కడ గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇట్టి సంఘటన పై మృతిని బంధువులు గ్రామ ప్రజలు కలిసి గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిమృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తంగద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం వారి బంధువులకు అప్పగించగా మృతుడి స్వస్థలం మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి తీసుకెళ్లారు.

# చంద్రగడ్ కోట, చరిత్రను వెలికి తీసేందుకు చర్యలు

**రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు**



**వనపర్తి బ్యూరో మార్చి 16 (జనంసాక్షి) :** పురావస్తు శాఖ ద్వారా అధ్యయనం జరిపించి వనపర్తి జిల్లాలోని చంద్రగడ్ కోట, దేవాలయ ప్రాచుర్యాన్ని, చరిత్రను వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం అమరచింత మండల పరిధిలోని చంద్రగడ్ గ్రామంలో ఉన్న చంద్రగడ్ కోటను మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి సందర్శించారు. చంద్రగడ్ కోటపై ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పురావస్తు శాఖ ద్వారా అధ్యయనం జరిపించి వనపర్తి జిల్లాలోని చంద్రగడ్ కోట, దేవాలయ ప్రాచుర్యాన్ని, చరిత్రను వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. చంద్రగడ్ కోట వద్దా మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు రూ. 25 లక్షలు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోట ఇప్పటికే చెక్కు చెదరకుండా కనిపిస్తోందని, ఇందుకు సంబంధించిన చరిత్రను పూర్తిస్థాయిలో పురావస్తు శాఖ ద్వారా వెలికి తీసిన అనంతరం మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చరిత్రలోనే తొలిసారి చంద్రగడ్ కోటను సందర్శించి, శివుడిని దర్శించుకున్న మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అని కొనియాడారు. చంద్రగడ్ కోట ప్రచుర్యాన్ని వెలికి తీయడమే కాకుండా, ఇక్కడ అభివృద్ధి చేయాలని మంత్రికి విన్నవించారు.

**ఆత్మకూర్ చర్ల పరమేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి**

ఆత్మకూరు మండల కేంద్రంలోని చర్ల పరమేశ్వర స్వామి దేవాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి దర్శించుకున్నారు. పరమేశ్వర స్వామి ఆలయంతో పాటు, చెరువు కట్టపై అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మంత్రికి విన్నవించగా, ఆలయ అభివృద్ధికి ఏమేం కావాలో అన్నీ సమగ్రంగా ప్రతిపాదనలు పంపిస్తే వాటన్నిటిని నెరవేర్చి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
17 ఫిబ్రవరి 2025
తెలంగాణ

# సమాజాన్ని షేక్ చేస్తున్న ఫేక్ న్యూస్..




ఆధునిక టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. దాన్ని మంచికి వాడుకుంటే మంచి సమాజాన్ని నిర్మించుకోవచ్చు. దానిని చెడుకు వాడుకుంటే!ఆ ఫలితాలతో చెడునే ఎదుర్కోవాల్సి వస్తుంది. మానవ సంబంధాలు,సమాజ ప్రగతి,సామాజిక విలువలు, ఆర్థిక సమానతలతో.. మానసికదృఢత్వాన్నిపెంపొందించుకున్నప్పుడే ఆధునిక టెక్నాలజీకి సార్థకత. కానీ నేటి ఆధునిక సాంకేతిక కాలంలో “నిజం చెప్పులేసుకోక ముందే-ఫేక్ న్యూస్(అబద్ధం)ప్రపంచాన్నే చుట్టేస్తుంది”.అలా సామాజిక మాధ్యమాల్లో ఫేక్ న్యూస్ శరవేగంగా వ్యాపిస్తూ పెత్తనం చె లాయిస్తుంది. మన దేశంలో అసత్య ప్రచారం (ఫేక్ న్యూస్)డీప్ ఫేక్ వీడియోల( ప్రసిద్ధ వ్యక్తుల చిత్రాలు, వీడియోలను చూపుతూ, వారు చెప్పినట్లుగా తప్పుడు సమాచారాన్ని కృత్రిమ మేధ టూల్స్‌తో వ్యాప్తి చేయడం) సమస్య తీవ్రమవుతోంది. ఎంతలా అంటే తప్పుడు సమాచారమే నిజం అనే రీతిలో ప్రచారం చేయడం బాగా పెరిగిపోయింది. ఫేస్ బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్ )వంటి సామాజిక మాధ్యమాలు ఇందుకు వేదికలవుతున్నాయి. ఫలానా కంపెనీల షేర్ల లో పెట్టుబడులు పెడితే,అధిక ప్రతిఫలం వస్తుందంటూ ప్రసిద్ధ వ్యాపారవేత్తలు, చివరకు ఆర్బీఐ గవర్నర్ చెప్పారంటూ!రాజకీయ నాయకులు, సినిమా నటీనటులు, వ్యాపారవేత్తలు ఇలా అనేకమంది ప్రముఖులను అపఖ్యాతి పాలు చేసేలా! వారే చెప్పారనేలా సృష్టించబడతాయి. అంతేకాదు అబద్ధాల్ని నిజాల పక్కన నిర్భయంగా నిలబెట్టేస్తున్నారు. ఎవరికో ఎవరితోనో అక్రమ సంబంధాలు అంటగడుతూ, మచ్చలేని వ్యక్తుల్నికించపరుస్తారు. ఘన విజయాలు కూడా తేలిక చేసి చూపడం,మాట్లాడడం పెరిగిపోతోంది. ఇలాంటి విపరీత ప్రవర్తనలు సామాజిక మాధ్యమాలకు వేదికగా మారుతున్నాయి.వ్యక్తుల సమూహమే సమాజం.వ్యక్తులు ఉన్నత స్థాయికి సామాజిక విలువలతో చేరుకున్నప్పుడు సమాజం ప్రగతి వైపుప్రయాణిస్తుంది. ఎదుటి మనిషి ఓ ఎత్తుకు చేరుకున్నప్పుడు ఆ స్ఫూర్తితో మనము అంతటి స్థాయిని అందుకోవాలని ఆరాటపడడంలో తప్పులేదు. అలాంటి ప్రయత్నమేదీ లే(చేయ)కుండా బురద జల్లో, రాళ్లు విసిరో మనకంటే ఓ మెట్టు కిందికి లాగాలనుకోవడం ముమ్మాటికీ అనైతికం.ఇలాంటి తీరు సమాజానికి శ్రేయస్కరం కాదు. ఆధునిక టెక్నాలజీ సాయంతో రూపొందుతున్న ఫేక్, డీఫ్ ఫేక్ వీడియోలు, ఏఐ డీప్ ఫేక్ వీడియోల ఫోటోలు మార్ఫింగ్ తో ప్రముఖ వ్యక్తులు,రాజకీయ నాయకులు, సినీ తారల వ్యక్తిగత జీవితాలను బజార్ కీడ్చడంతో కుటుంబాలు మానసిక ఆవేదనకు లోనవుతున్నారు. సమాజాన్ని వక్ర మార్గం పట్టిస్తున్నాయి.ఇలాంటి వేళ తక్షణమే వీటి నిరోధానికి మార్గాలు అన్వేషించాలంటూ ప్రభుత్వాలపై ఒత్తిడి అధికమవుతుంది. ఈ సమస్యపై ఐఎస్బీ (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్), సైబర్ పీస్ అనే సంస్థ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం అనేక వివరాలు వెలుగులోకి వచ్చాయి.. లిఅసత్య ప్రచారం 77.4% సామాజిక మాధ్యమాల ద్వారానే ప్రచారంలోకి వస్తోంది. అందులో ఎక్స్ ద్వారా 61%, ఫేస్ బుక్ ద్వారా 34% అసత్య ప్రచారం ప్రజల్లోకి వెళ్తుంది. లివార్తలు, సమాచారం కోసం సామాజిక మాధ్యమాలను చూస్తున్న వినియోగదారుల సంఖ్య దాదాపు 74.89 శాతానికి చేరింది. అందులోనూ 68.21 శాతం మంది వీడియో సమాచారాన్ని ఇష్టపడుతున్నారు. లితప్పుడు వార్తల ప్రభావానికి లోనయ్యే వారిలో 18-24 సంవత్సరాల యువత అధికంగా ఉంటోంది.వీరిలోనూ తక్కువ ఆదాయాలు గల కుటుంబ సభ్యులు, తక్కువ విద్యార్హతలు గల యువతీ యువకులే ఎక్కువ. లిసామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరుతున్న తప్పుడు వార్తల్లో రాజకీయ రంగానికి సంబంధించినవి 46% ఉంటున్నాయి. సాధారణ అంశాలు, మత సంబంధ విషయాలు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో ఫేక్ మనుషులతో, ఫేక్ సమాచారంతో, ఫేక్ వీడియోలతో తగిన జాగ్రత్తలు పాటించాల్సి ఉందనేది ఈ నివేదిక సారాంశం. సామాజిక మాధ్యమాల్లో కనిపించే తప్పుడు వార్త (ఫేక్ న్యూస్), పూర్తిగా తప్పు లేదా పూర్తిగా నిజం కాని సమాచారాన్ని ఫేక్ న్యూస్ అంటారు. అది ఎక్కడి నుంచి వస్తుందో ఎవరు పంపుతున్నారు, స్పష్టంగా వెల్లడి కాదు. ఏదో ఒక ఐడి నుంచి వచ్చి సోషల్ మీడియాలో చలామణి అవుతుంది. ఐడి కూడా ఫేక్ దే కావచ్చు. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారంలోకి తెస్తున్నారు. తద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు చూపిస్తున్నారు. ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించి ఇటువంటి అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అది తప్పుడు వార్త అనే అనుమానం రానంత పకడ్బందీగా ఈ వ్యవహారాన్ని నడిపిస్తారు. సోషల్ మీడియా వేదికలన్నింటిలోనూ దీన్ని వైరల్ చేస్తారు. తప్పుడు సమాచారం ఫేక్ న్యూస్ వీడియోల వల్ల రాజకీయ పార్టీ(నాయకు)ల జయాపజయాలను, ప్రవర్తనను ప్రభావితం చేస్తోంది.వ్యాపార దిగ్గజాలు, సినీ ప్రముఖులు, పాలక ప్రతిపక్షాలు,మాన్యులు,సామాన్యులు ఇలా ఎంతో మంది సమాజంలో ఇబ్బందులు పడుతున్నారు. ఏది వాస్తవమో ఏది అవాస్తవమో తెలియక తల్లడిల్లి పోతున్నారు. అంతెందుకు మన రాష్ట్ర రాజధానిలో10వ తరగతి చదువుతున్న విద్యార్థి, తన తోటి విద్యార్థిని ఫోటోలను మార్ఫింగ్ చేసి నాతో ఒంటరిగా గడపాలని లేదంటే? సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఉదంతాలను చూస్తుంటే..టెక్నాలజీ ఎవరికోసం ఎందుకు వచ్చిందో ఇలా టెక్నాలజీని విచక్షణ కోల్పోయి దుర్వినియోగం చేస్తున్న తీరు అమానుషం.టెక్నాలజీని మంచి కోసం ఉపయోగించాలి గాని సమాజ విలువలు తగ్గించే చర్యలు మంచిది కాదు.ఆధునిక నాగరికత ముసుగు వేసుకున్న సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ సామాజిక రుగ్మతను నిరోధించడానికి సమిష్టి కృషి ఎంతో అవసరం.సైబర్ సెక్యూరిటీ చర్యలను బలోపేతం చేయడం పై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి,ప్రజలు కూడా సమిష్టి బాధ్యతతోవ్యవహరించాలి.

అస(అర్ధ)త్యాల ప్రచారాన్ని అడ్డుకునేందుకు కఠిన చర్యలకు పూనుకోవాలి. సాంకేతిక పరిష్కారాలకు మాత్రమే పరిమితం కాకుండా,ప్రచార సాధనాలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంపొందించాలి.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650

## భారతీయ విద్యా గ్రంథాలయాల్లో

# జ్ఞాన నిర్వహణా విధానం

అకాడమిక్ లైబ్రరీలు భారతదేశంలో ఉన్నత విద్యా సంస్థలకు ముఖ్యమైన జ్ఞాన కేంద్రాలుగా సేవలందిస్తున్నాయి. పుస్తకాల నిల్వగా మాత్రమే కాకుండా, ఇవి జ్ఞాన నిర్వహణ (నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ - కెఎమ్) కేంద్రాలుగా మారుతున్నాయి. డిజిటల్ రూపంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఈ అపారమైన సమాచార ప్రవాహాన్ని సమర్థవంతంగా అందుబాటులో ఉంచడం, ఇతరులతో పంచుకోవడం, సరైన విధంగా ఉపయోగించుకోవడం అనేటటువంటి అంశాలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

జ్ఞాన నిర్వహణ అనేది ఒక సంస్థలో జ్ఞానాన్ని సృష్టించడం, తిరిగి అవసరం అయినప్పుడు వేగంగా పొందడం, ఇతర, వ్యక్తులతో, సంస్థ లతో భాగస్వామ్యం చేసుకోవడం,ఆ సమాచారాన్ని ప్రయోజనకరంగా వినియోగించడం వంటి ప్రక్రియలను చక్కదిద్దే విధానం. అకాడమిక్ లైబ్రరీల విషయంలో ఇది గ్రంథాలు, పరిశోధన పత్రాలు లాంటి స్పష్టమైన (ఎక్స్‌ప్లిసిట్) జ్ఞానంతో పాటు, లైబ్రేరియన్లు, అధ్యాపకులు, పరిశోధకులు కలిగి ఉన్న అంతర్గత (టాసిట్) జ్ఞానాన్ని కూడా నిర్వహించడాన్ని సూచిస్తుంది.

భారతదేశంలో అకాడమిక్ లైబ్రరీలు పరిశోధనలకు మద్దతు ఇచ్చే విధంగా వివిధ జ్ఞాన నిర్వహణ విధానాలను అమలు చేస్తున్నాయి. ఈ క్రమంలో డిజిటల్ రిపాజిటరీలు, లైబ్రరీ ఆటోమేషన్, బహుళ లైబ్రరీల మధ్య సహకారం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఓపెన్ యాక్సెస్ ప్రచారం వంటి అంశాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి.

భారత అకాడమిక్ లైబ్రరీలలో ముఖ్యమైన నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ విధానాలు: భారతదేశంలో శోధ్‌గంగా, ఐఎన్‌ఎఫ్‌ఎల్ ఐబీఎన్ఇటి వంటి ఇన్‌స్టిట్యూషనల్ రిపాజిటరీలు పరిశోధనా గ్రంథాలను భద్రపరచడం, పంచుకోవడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు, పరిశోధకులకు విశేషంగా సహాయపడుతున్నాయి. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డిఎల్ఐ) లాంటి ప్లాట్‌ఫామ్‌లు వేలాదిగి ఇ-బుక్స్, జర్నళ్లు, పరిశోధన పత్రాలను ఉచితంగా రీడర్లకు అందుబాటులో ఉంచుతున్నాయి. కోహా, సోయుల్, ఈ-గ్రంథాలయ వంటి లైబ్రరీ ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్‌ల ద్వారా లైబ్రరీ నిర్వహణను మరింత సమర్థవంతంగా మలుచుకుంటున్నారు. అలాగే, డెల్‌నెట్, ఐఎన్‌డిఇఎస్‌టి వంటి లైబ్రరీ నెట్‌వర్క్‌లు ఇంటర్ లైబ్రరీ లోన్, షేర్ చేయదగిన డేటాబేస్‌లు లాంటి సేవల ద్వారా సమాచారాన్ని మరింత విస్తృతంగా అందించేందుకు సహాయపడుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మెటాడేటా ట్యాగింగ్, స్వయంచాలిత క్యాటలాగింగ్ విధానాలు సమాచారాన్ని తక్కువ సమయంలో పొందేందుకు ఉపయోగపడుతున్నాయి.

**ఓపెన్ యాక్సెస్ ప్రచారం : జ్ఞాన ప్రజాస్వామ్యం**

భారతదేశంలో డైరెక్టరీ ఆఫ్ ఓపెన్ యాక్సెస్ జర్నల్స్ (డిఒఎజె), ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వంటి సంస్థలు ఉచితంగా పరిశోధన సమాచారం




అందించేందుకు కృషి చేస్తున్నాయి. దీంతో విద్యార్థులు, పరిశోధకులు అధిక ఖర్చు లేకుండా నాణ్యతతో కూడిన సమాచారాన్ని పొందగలుగుతున్నారు.

**సవాళ్లు- పరిష్కారాలు**

భారతదేశంలో ఉన్న అకాడమిక్ లైబ్రరీలు నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ విధానాలను అమలు చేయడంలో కొన్ని ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. నిధుల కొరత, మౌలిక వసతుల కొరత వల్ల గ్రామీణ ప్రాంత లైబ్రరీలు ఆధునిక టెక్నాలజీలను సమర్థవంతంగా ఉపయోగించలేకపోతున్నాయి. డిజిటల్ డివైడ్ వల్ల పట్టణ, గ్రామీణ లైబ్రరీల మధ్య విస్తరించిన డిజిటల్ అసమానత అపసవ్య సమస్యగా మారింది.

కానీ, ఈ సమస్యలను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలలో వాంఛనీయ మార్పులు, మౌలిక వసతుల పెంపు, ఓపెన్ యాక్సెస్ పాలసీల బలోపేతం, లైబ్రేరియన్ల శిక్షణ వంటి చర్యలు అత్యవసరంగా తీసుకోవాలి. భారతదేశ అకాడమిక్ లైబ్రరీలు భవిష్యత్తులో క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్‌చైన్ టెక్నాలజీ, వర్చువల్ రియాలిటీ లాంటి ఆధునిక పరిజ్ఞానాలను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది.

**భవిష్యత్తు దిశగా...**

భారత అకాడమిక్ లైబ్రరీలు సమాచార పంచాయితీలు (నాలెడ్జ్ హబ్‌లు) గా మారే దిశగా ముందుకు సాగుతున్నాయి. టెక్నాలజీ, సంశోధన, బహుళ సంస్థల మధ్య సహకారం కలిగి ఉంటే, లైబ్రరీలు భారతదేశ విద్యా వ్యవస్థకు మరింత దోహదపడతాయి. ప్రభుత్వ, విద్యా సంస్థలు కలిసి నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ విధానాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# ప్రాచీన కవిత్వంలో వ్యక్తిత్వ వికాసం

ప్రపంచీకరణ, ఆర్థిక సరళీకృత విధానాలు అమలులోకి వచ్చాక దేశంలోని వివిధ రంగాలు ప్రభావితమయ్యాయి.ముఖ్యంగా దేశాభివృద్ధికి చోదక శక్తి కావలసిన విద్యారంగంపై దాని ప్రభావం అధికంగా ఉంది. సంప్రదాయ విద్యలు పోయి సాంకేతిక విద్యలు అమల్లోకి వచ్చాయి. దీని కారణంగా చిన్నతనం నుంచే విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరిగింది. ప్రధానంగా పట్టణీకరణ జరిగిన తర్వాత పిల్లలకు బడి వేలళ తర్వాత ఆటపాటలనేవి కనుమరుగయ్యాయి. వీలైతే ఇంట్లో టీవీ లేదా కంప్యూటర్, సెల్ఫోన్లో వీడియో గేమ్స్ మాత్రమే ఆడుతూ కాలం గడుపుతున్నారు. దీంతో పిల్లల మానసిక వ్యక్తిత్వ వికాసం పై బలమైన ముద్రను వేస్తున్నాయి. అనుకున్నది సాధించడానికి ఏం చేసినా ఏం చేసుకున్నా పరవాలేదు అనే ధోరణి ప్రబలిపోయింది.

ఈ నేపథ్యంలో చిన్న వయసులోనే పిల్లలు ఆత్మహత్య లాంటి తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారు. విరబూసిన తోటలా పరిమళించాల్సిన వారి బాల్యం మ మొగ్గ దశలోనే రాలిపోతున్నది. మారిన కౌటుంబిక, సామాజిక పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పట్ల, అలవర్చుకోవలసిన జీవన నైపుణ్యాల పట్ల అవగాహనను పెంపొందించవలసి ఉంది. కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసం, సంభాషణ నైపుణ్యం అంటూ కొన్ని సంస్థలు ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నాయి. ఆధునిక విద్యలో వచ్చిన గుణాత్మక మార్పుగా దీన్ని చెప్పుకోవచ్చు.

“ఒక వ్యక్తి తన పరిసరానికి ప్రత్యేకంగా సర్దుబాటు కాగలగటాన్ని నిర్ణయించే వ్యక్తిలోనే మానసిక శారీరక లక్షణాల గతిశీలక వ్యవస్థయే మూర్తిమత్వము” అని ఆల్పోర్ట్ అనే మనో వైజ్ఞానిక శాస్త్రవేత్త చెప్పాడు. ఇది చిన్నతనం నుంచి అలవడడానికి పిల్లలకు కథలు, గేయాలు, పద్యాల రూపంలో చెప్పేవారు. మన తెలుగు భాషా విషయమే తీసుకుంటే ప్రాథమిక తరగతులలో నేర్చుకున్న శతక పద్యాలు, పంచతంత్రం కథలన్నీ కూడా వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేవే అని చెప్పవచ్చు. రైమ్స్ వచ్చాక వీటిని మానేశారు. కనుక మనకు సరైన సమయంలో ఆ దిశగా పునాది పడటం లేదు. ఈ పరిస్థితులలో డాక్టర్ ద్వా.నా శాస్త్రి రచించిన ప్రాచీన కవిత్వంలో వ్యక్తిత్వ వికాసం అనే గ్రంథం వివరిస్తుంది. దీనికి వ్యక్తిత్వ వికాస శిక్షణా నిపుణులు బి.వి పట్టాభిరామ్ సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి కె.వి.రమణాచారి గారు ముందుమాట. రాశారు చీకట్లో కూర్చొని చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే ప్రయత్నించి ఎంత చిరుదీపాన్నైనా వెలిగించే ప్రయత్నం చేయడమే వ్యక్తిత్వ వికాసం అంటూ అందులోని ఐదు ప్రధాన అంశాలను పేర్కొన్నారు. అవి 1. ఉన్నతమైన లక్ష్యం ఉండాలి. అది సాధించగలననే విశ్వాసం ఉండాలి. 2. శ్రద్ధగా వినటం, 3. నిశిత పరిశీలన, 4. నిరాడంబర జీవన విధానం, 5. విషమ పరిస్థితులలోనూ విజ్ఞతను కోల్పోకుండా ఉండటం అన్నవి ముఖ్యమైనవి. మనకు బాగా తెలిసిన మహాభారతంలోని పాత్రలని తీసుకొని రచయిత వ్యక్తిత్వ వికాసాన్ని విశ్లేషించారు. ఉదాహరణకు ధృతరాష్ట్రునికి ఉన్నది పుత్రవాత్సల్యం కాదు పుత్ర వ్యామోహం కాబట్టే అది అతని పతనానికి దారితీసింది అన్నారు. . పిల్లలకు బడికి ఫీజులు కట్టాము, వారిని బడికి పంపించాము, మా బాధ్యత తీరిందనే తల్లిదండ్రులు ఇప్పటికీ ఉన్నారు. సంపాదనలో, అధికారంలో పడిపోయి గుణనిధి లాంటి పిల్లలను పట్టించుకోని యజ్ఞ దత్తుని వారసులు మనలో చాలామంది ఉన్నారని రచయిత అభినవంగా చెప్పారు. పోతన్న స్వతంత్ర వ్యక్తిత్వంతో ఆత్మ గౌరవంతో బతికాడన్నారు. దయ, సత్యం వంటి మానవీయ విలువలను అలవర్చుకోవాలన్నాడు. అలాగే వేమన, సుమతి శతక పద్యాలు లోని మహత్వాన్ని, అన్నమయ్య కీర్తనలలోని వ్యక్తిత్వ వికాస అంశాలను ద్వానాశాస్త్రి సోదాహరణంగా వివరించాడు.

ఇక పోతే ఆధునిక విద్యలో జీవన నైపుణ్యాలైన నిర్ణయం, సంభాషణ చాతుర్యం, నొప్పించకుండా ఒప్పించడం, అనుబంధాలు, అధిగమించడం, ఓర్పు, నేర్పు, పరోపకార బుద్ధి మొదలైనవన్నీ సమగ్ర వ్యక్తిత్వ వికాసం లోని పార్శ్వాలే అని చెప్పవచ్చు. ఇలా తెలుగు సాహిత్య అధ్యయనం ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని పొంది నేటి విద్యార్థులు యువత ప్రగతి పథంలో పయనించాలని ఆశిద్దాం.



డాక్టర్ శంకరమంచి
శ్యాంప్రసాద్
99 891 48 305

## మీ రాజ్యం రంగిట్ల తేలె నయ్యా..

మేమందరమూ..
నెల సంపాదనతో
బతుకు వెళ్ళదీసే వాళ్ళం..

మీకు ఊడిగాలు చేసి చేసి
అందలాల నెక్కించే
ఉద్యోగులం.. పెన్షనర్లం..
అలగా జనాలం కదా...

మీరేమో..
దేశాన్ని ఉద్ధరించే
సత్సంకల్పంతో..

ప్రజాసేవ కోసం
పుట్టి పెరిగి పోటీపడి
భూమ్మీదికిజి
దూసుకొచ్చినోళ్లు..
ఎమ్మెల్యేలూ.., ఎంపీ లూ..
ఎందరెందరో మంత్రులూ...

గెలిసాక కూసే
బుడబుక్కల కూతలాపి

వొక ఏడాది..,
ఔను.. వొకే వొక ఏడాది..
జన ఖజానాలోంచి
మీరు దిగమింగుతున్న
అలవెన్సులన్నీ
దుసేసి వొదిలేసుకుంటే...

ఎట్లా చెయ్యాలో
మీరే చెప్పండి అంటూ..
వీర ఫోజుల
అరివీర డైలాగులు
కూయనవసరం లేకుండా..

మా సమస్యలు
ఈ జనం సమస్యలు
కొంతైనా.. వొకింతైనా
అవెట్లా
పరిష్కారమైపోవో సూద్దాం..!?

మాన్య ముఖ్యమంత్రి వర్యా..
మీ రాజ్యం
రంగిట్ల తేలె నయ్యా...

డాక్టర్.ఇక్బాల్ పాషా
9440775732

కం:ఓటే ప్రభువుల జేయును
. ఓటే మనిషికి విలువగు నొప్పుగ యెపుడున్
ఓటును తప్పక వేయుము
ఓటే మీయాయుధమ్ము ఓటరు లారా!!
కం: ఓటేయుట మన ధర్మము
. ఓటును మనమమ్మవద్దు నోటరు లారా
. ఓటును మనమమ్మిన యెడ
పాటిగనూ గొన్నవాడు ప్రజలను దోచున్!!
కం:ప్రజలే పాలకులవ్వను
ప్రజలే నీధరణి పైన ప్రభువులు నేడున్
. ప్రజలకు ధైర్యము నిచ్చెను
ప్రజలను రాజ్యాంగ మిచట ప్రభువుల జేసెను!!

## బుద్ధిజీవి

మొక్కనాటి
పాదుతీసి నీరుపోసిన
పంచసప్తతి దాటిన
పూలుపూసింది కానీ
కాయలు కాయలేదు
కాయలు కాసింది కానీ
పండ్లు కాలేదు
పండ్లయ్యాయి కాని
ఫలాలు అందరికి అందడంలేదు...
మరో మొక్కనాటాలా
మార్పు ఎరువులువేయాలా
పుష్టికి సమష్టి కృషి చేయాలా
కొమ్మలకు శస్త్రచికిత్స చేయాలా
సందిగ్ధంలో దేశ విద్యార్థి
సమోహం
రావాలి ఓ గొప్ప సూర్యతేజో నేత
విశ్వమంతా ఆకలి చావులు లేని
నేల
ఆ నేల కై సమశాంతి బుద్ధిజీవి
రావాలి

రేడియమ్
9291527757

# సింగరేణి వైద్యవిభాగం ప్రక్షాళన షురూ!

సింగరేణి వైద్య విభాగంలో పలు విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని రావడానికి సింగరేణి సిఎండి ఎన్. బలరాం ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కనిపిస్తున్నది. సిఎండి ఆలోచన విధానం, లక్ష్యం అంతా కార్మికులకు, రిటైర్డ్ కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మేలు చేయడమే! అందుకోసం ఆయన నిర్విరామంగా కృషి చేస్తున్నారు.సింగరేణి చీఫ్ మెడికల్ సర్వీసెస్ అనే ఓవర్ ఆల్ మెడికల్ విభాగం హెడ్ పదవిని క్రియేట్ చేశారు. అనుభవం ఉన్న రిటైర్డ్ మిలిటరీ వైద్య నిపుణుడినీ నియమించడం కోసం ప్రకటన కూడా చేయడం జరిగింది. చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా చాలా కాలంగా సింగరేణిలో సీనియర్ వైద్యులనే నియమిస్తూ వస్తున్నారు.ఆ పోస్ట్ కు అదనంగా మెడికల్ సర్వీస్ చీఫ్ పోస్టు ఉంటుందా! లేక ఆ పోస్టులను రద్దుచేసి దీనినే ప్రధాన పోస్ట్ చేస్తారా! ఇంకా తెలియ రాలేదు. ఏది ఏమైనా ఇది సింగరేణి వైద్య విభాగంలో ఒక నూతన ప్రయోగంగా భావిస్తున్నారు. బయటి వ్యక్తులను ఇలా చీఫ్ సర్వీసెస్ గా నియమించడం తగదని ఇప్పటికే కొందరు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా గత 10 ఏళ్లుగా సింగరేణి వైద్య విభాగం లో మార్పులు ఏమి జరగలేదు. యధా అడ్మినిస్ట్రేషన్, తథా డాక్టర్ అనే విధంగా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంలా ఉంది.

**బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి నిర్వీర్యం.**

-బెల్లంపల్లి లాంటి ఏరియా ఆసుపత్రులను నిర్వీర్యం చేసి పడేశారు అక్కడ ఏరియాలో కూడా డిస్పెన్సరీలను కొన్నింటిని మొత్తానికి మూసేశారు. మందమర్రి ఏరియాలోను అదే పరిస్థితి అటు కొత్తగూడెం ఇల్లందు మణుగూరు, భూపాలపల్లి,రామకృష్ణాపూర్, ప్రధానంగా రామగుండం సింగరేణి ఏరియా ఆసుపత్రులను సీఎండి గా ఎన్ .బలరాం సింగరేణి బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి దురుస్తు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. రామగుండం ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దే పని ఇంకా కొనసాగుతున్నది.

**హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి**

హైదరాబాదులో స్వయంగా సింగరేణి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని




నిర్మించడం కోసం నిర్ణయం తీసుకున్నది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను అదనపు సీఎం ఓ డాక్టర్ బాలకోటయ్య సిద్ధం చేస్తున్నారు. హైదరాబాదులో సింగరేణి కార్పొరేట్ ప్రధాన కార్యాలయంలో వైద్య విభాగం బాధ్యతలు చూస్తున్న డాక్టర్ బాలకోటయ్య హైదరాబాద్కు సింగరేణి కి సంబంధించిన కార్మికులు రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఎవరు వచ్చినా వారికి ఆసుపత్రులలో వైద్యానికి సంబంధించి ఇబ్బందులు కలగకుండా ఆయన సిబ్బందితో కలిసి ఆసుపత్రి వర్గాలతో మాట్లాడుతుంటారు. రెఫర్ చేస్తున్న కేసులను చూస్తుంటారు.హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలను ప్రస్తుతం సింగరేణి కార్మిక కుటుంబాలకు రిటైర్డ్ కార్మిక కుటుంబాలకు సిపిఆర్ఎంఎస్ కార్డు ద్వారా యాజమాన్యం కల్పిస్తున్నది.

**కొత్తగూడెం అప్రూవల్ తిప్పలు!**

ఇందుకు సంబంధించిన అప్రూవల్ కొత్తగూడెం నుంచి రావాల్సిన పరిస్థితులు ఉంటాయి. అప్పుడు వైద్యం కోసం రిటైర్డ్ కార్మికులు ఇబ్బంది పడతా ఉంటారు కాబట్టి నేరుగా అప్రూవల్ లేకుండానే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో రిటైర్డ్ కార్మికులకు సిపిఆర్ఎంఎస్ కార్డు చూపించడం ద్వారా అడ్మిట్ చేసుకునే సౌకర్యం కల్పించాలి. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చూడాలి. కొత్తగూడెం నుంచి అప్రూవల్ అంటే, అదో గగనం,ఒక్కోసారి కొందరికి 24 గంటలు దాటుతున్నాయి. దీని కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉంటుంది.ఇది అమానవీయము అనక తప్పదు!కొత్తగూడెంలో ఇందుకు సంబంధించి ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రులలో గ్లౌజుల పేరు మీద, డిస్పోజల్ బెడ్ షీట్ పేరు మీద, మందుల పేరు మీద, ఇతర సౌకర్యాల పేరు మీద వైద్యం కు సిపిఆర్ఎంఎస్ కార్డు ద్వారా తీసుకునే మొత్తం కాకుండా అదనంగా పై బిల్లులు చెల్లించాలని ఆసుపత్రులలో రోగులపై ఒత్తిళ్లు ఉంటున్నాయి. ఈ డబ్బులను కూడా అదనంగా రిటైర్డ్ కార్మికుల కుటుంబ సభ్యులు చెల్లించాల్సిన పరిస్థితి ఉంటుంది. ఎందుకు సంబంధించి కూడా సింగరేణి యాజమాన్యం పరిశీలించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఏరియా ఆసుపత్రులను వైద్యులను వైద్యనిపుణులను సిబ్బందిని నియమించి నాణ్యమైన మందులను ఏర్పాటు చేసి బలోపేతం చేయాల్సినటువంటి అవసరం ఉంది.

**రీజియన్కు ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్**

బయట ప్రైవేట్ ఆస్పత్రుల కు ప్రతి సంవత్సరం వందల కోట్ల బిల్లులను చెల్లిస్తున్న సింగరేణి సొంతంగా కనీసం రీజియన్ ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించడం ద్వారా ఖర్చు కూడా తగ్గుతుంది. మన ఆసుపత్రులు మనకు ఉన్నాయి. మన వైద్యులు మనకు ఉన్నారు.అనే భావన కూడా ప్రతి ఒక్కరిలో ఏర్పడుతుంది. ఇలాంటి ఎన్నో సమస్యలు విషయాల మీద దృష్టిని కేంద్రీకరించడం కోసం ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలుస్తోంది. సింగరేణిలో కార్మికుల ఇన్వాల్యుడేషన్ బోర్డులో హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా వైద్యులు రావలసిన పరిస్థితి ఎందుకు దీనివల్ల భారీగా అవినీతి అక్రమాలు జరుగుతున్న తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. విజిలెన్స్ చివరికి ప్రభుత్వ ఏజెన్సీలు కూడా ఈ ఆరోపణలకు మీద విచారణలు కొనసాగించిన దాఖలాలు ఉన్నాయి. కొందరు మధ్యవర్తులను, వైద్యులను అరెస్టు కూడా చేసి కేసులు పెట్టారు.

**పారదర్శకంగా ఇన్వలిడేషన్లు!**

సింగరేణిలో మెడికల్ ఇన్వాల్యుడేషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలి. కార్మికుడికి న్యాయం జరుగుతుందనే భావన రావాలి. అందుకోసం దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరిని నిబంధనల ప్రకారం ఇన్వాల్యుడేషన్ చేయాలి. దీనిపై కూడా సిఎండి ప్రత్యేక దృష్టిని సారించి ముందుకు వెళుతున్నట్లు కనిపిస్తుంది. కొత్తగూడెం లో సింగరేణి యాజమాన్యం ఒక వైపు అడ్మినిస్ట్రేషన్, మరో వైపు వైద్యం కు సంబంధించి ,ఒకవైపు రెండు విభాగాలుగా విభజించి ఇద్దరు సీఎంఓ లను నియమించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం!

**వైద్య విభాగం స్ట్రీమ్ లైన్ కోసం!**

పని విభజన వల్ల కొంత పరిస్థితిని చక్క దిద్ది స్ట్రీమ్ లైన్ పై వైద్య విభాగాన్ని తీసుకురావచ్చు, అనే ఉద్దేశంతో సింగరేణి మెడికల్ సర్వీసెస్ చీఫ్ గా బయట నుంచి మిలిటరీలో పనిచేసిన రిటైర్డ్ వయస్సు 60 దాటిన వైద్య నిపుణుడి ని ఎంపిక చేసుకోవడం కోసం సింగరేణి దరఖాస్తులను ఆహ్వానించింది. చిత్తశుద్ధి నిజాయితీతో ప్రక్షాళన ప్రక్రియను ప్రారంభించారు కాబట్టి, ఎక్కువ జాబ్ ఏం జరగకుండా వేగిరంగా ఇందుకు సంబంధించిన అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. సంస్థ కార్మికులకు , రిటైర్డ్ కార్మికులకు న్యాయం చేసే పనిని ప్రారంభించిన, సిఎండి, ఐఆర్ఎస్ అధికారి ఎన్.బలరాం కు అభినందనలు,శుభాకాంక్షలు ఆల్దబెస్ట్ తెలుపుదాం !



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# పరీక్షా సమయం.. ప్రణాళికతో విజయం

- 10 గ్రేడ్ పాయింట్లే లక్ష్యంగా ప్రణాళికలు
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- తాటిపల్లి కస్తూర్బాలో 'పది' విద్యార్థుల ప్రతిభ
- గత 10 సంవత్సరాలుగా 100 శాతం ఉత్తీర్ణత

**విద్యార్థి భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది. వారి ఉన్నతికి ఇక్కడే బీజం పడుతుంది. అందుకే, వేసే ప్రతి అడుగు ప్రణాళికతో సాగాలి.. ఉత్తమ ఫలితాల సాధనకు ఉపయోగపడేలా ఉండాలి. ఇప్పుడు ఆ సమయం ఆసన్న మైంది. విద్యార్థి జీవితంలో కీలకమైన పదోతరగతి పరీక్షలకు గడువు ముంచుకొస్తుండటంతో విద్యా ర్థులను సిద్ధం చేస్తున్నారు. మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఇందులోభాగంగా వారికీ ప్రత్యేక తర గతులను నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని తాటిపల్లి కస్తూర్బా పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులలో విద్యార్థుల ఎలాంటి మెలుకువలు నేర్చుకున్నారో, ఫలితాలపై ఉపాధ్యాయుల అభిప్రాయాలపై జనంసాక్షి కథనం...**

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 16 (జనం సాక్షి) :**

### పట్టుపడితే 'పది' సాధ్యమే

విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. ఇక్కడ మంచి మార్కులు సాధిస్తే భవిష్యత్తుకు పునాదులు వేసుకున్నట్లే. అలాంటి పదో తరగతి వార్షిక పరీక్షల్లో మంచి పాయింట్లు సాధించేందుకు విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులు 10 జీపీఏ, వంద శాతం ఉత్తీర్ణత పెంచేలా ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతున్నారు. మునిపల్లి మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను అగ్రస్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఉదయం 8.30 నుంచి 9.30 వరకు, సాయంత్రం 4.30 నుంచి 5.45 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ సమయంలో విద్యార్థుల సందేశాలు నివృత్తి చేస్తూ వారి చేత పునశ్చరణ చేశారు. విద్యార్థులు పది పాయింట్లే లక్ష్యంగా సన్నద్ధం అయ్యారు.

### సమయాన్ని సద్వినియోగం చేసుకుంటేనే ఫలితం

పదో తరగతి విద్యార్థులకు మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్ష లకు మిగిలిన సమయం 5 రోజులు మాత్రమే ఉన్న ఈ తక్కువ సమయాన్ని ఎంతో బాగా వినియోగించుకుంటే అంత మంచి ఫలితాలు సాధించవచ్చు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పటికే ప్రత్యేక తరగతులు, ఫ్రీఫైనల్ పరీక్షలు పూర్తయ్యాయి. వెనకబడిన విద్యార్థులను గుర్తించి ముందుకు సాగేలా ఉపాధ్యాయులు సమాయత్తం చేశారు.

### చేతిరాతే కీలకం

చేతి రాత పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించ డంలో కీలకపాత్ర పోషిస్తుంది. జవాబు పత్రంపై గుండ్రని అక్షరాలతో అందంగా రాస్తే దిద్దేవారు ఆకర్షి తులవుతారు. ఉలితో రాళ్లపై అక్షరాలు చెక్కిన కాలమైనా... కీబోర్డుపై అక్షరాలు పేర్చే నేటి కంప్యూటర్ యుగంలో నైనా చేతి రాత ఉనికి చెరిగిపోనిది. చేతిరాతను బట్టి జవాబు పత్రం దిద్దేవారు ఒక అంచనాకు వచ్చి మార్కులు వేయడాన్ని నిర్ణయించుకుంటారు. ఏ పరీక్షలోనైనా విద్యార్థుల భవిష్యత్తు చేతిరాత పైన ఆధారపడి ఉంటుంది. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

### వీటికి దూరంగా ఉంటేనే మేలు

ఇదీ పరీక్షల కాలం. పుస్తకాలతో కుస్తీ పట్టే సమయం. ఈ సమయాన్ని వినియోగించుకుంటే ఫలితం ఉంటుంది. ఉన్న కాలాన్ని ప్రణాళికబద్ధంగా సిద్ధం కావాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. ప్రసుత్త కాలంలో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండటం సాధారణమైపోయింది. ఫోన్ చేతిలో ఉంటే అసలు సమయమే తెలియదు. ఈ ఐదు రోజులపాటు తల్లిదండ్రులు తమ పిల్లలను వీటికి దూరంగా ఉండేలా చూడాలి. విద్యార్థులు సైతం ఎక్కువ సమయాన్ని ఇతర పనులకు కేటాయించకుండా చదువుకోవాలి.

### ఉపాధ్యాయుల సూచనలతో..



ఉపాధ్యాయుల సూచనలతో పరీక్షలకు సన్నద్ధమవుతున్నా. అన్ని అంశాల్లో మంచి మార్కులు రావాలంటే ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధమవ్వాలని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఆంగ్లం, గణితం విషయాలకు ఎక్కువ సమయం కేటాయించి సాధన చేస్తున్నాను.

**విద్యార్థిని జి. నందిని**

### అంశాల వారీగా అవగాహన కల్పించారు



గణితం, సామాన్యశాస్త్రం, హిందీ, సాంఘికశాస్త్రం సబ్జెక్టుల్లో అంశాల వారీగా శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులు సూచించారు. అత్యధిక మార్కులు సాధించే విషయంపై దృష్టిసారిస్తూనే, ఆయా విషయాల్లో పట్టు సాధించేలా సమాయత్తం అవుతున్నాం. ఫ్రీ ఫైనల్ పరీక్ష లను విజయవంతంగా పూర్తి చేసి ప్రధాన పరీక్షలకు సన్నద్ధం అయ్యాం.

**విద్యార్థిని జి. కీర్తన**

### పది పాయింట్లు లక్ష్యంగా చదువుతున్నా



చివరి పరీక్షల్లో పది పాయింట్లే లక్ష్యంగా చదువుతున్నా. సందేశాలను నివృత్తి చేసుకుంటూ పరీక్షలకు సన్నద్ధ మవుతున్నా. మా పాఠశాలలో ఉత్తమ బోధకులు ఉన్నారు. ప్రతి సబ్జెక్టు పట్టు సాధించేందుకు బాగా శ్రమిస్తున్నా. సీసీఈ విధా నంలో అర్థమయ్యేలా ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. రోజుకో కొత్త అంశాన్ని చదువుతున్నా.

**విద్యార్థిని యు. శ్రావణి**

### ప్రణాళికబద్ధంగా సిద్ధమవుతున్నా



భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలంటే పదో తరగతిలో ఉత్తమ పాయింట్లు సాధించాలి. అందుకే ముందు నుంచి ప్రణాళికబద్ధంగా సిద్ధ అయ్యాం. చదివే పాఠ్యాంశాల్లో ఏమైనా సందేశాలు వస్తే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకుంటున్నా. పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తర గతులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

**విద్యార్థిని సాయి హర్షిత**

### వంద శాంతం ఫలితాల సాధనే లక్ష్యం



గత పది సంవత్సరాలుగా కస్తూర్బా పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో 100శాంతం ఉత్తీర్ణత సాధించాం ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నాం. రోజువారీగా పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించాం. వెన కబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం . ఏ అంశాల్లో వీరు వెనక బాటులో ఉన్నారో వారికీ ఆ అంశాలపై పట్టువచ్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. పరీక్షలంటే భయపడ కుండా ధైర్యంగా రాసేలా మానసికంగా సిద్ధం చేశాం . ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉంది.

**ప్రత్యేక ప్రత్యేకాధికారిణి కవిత**

### అన్ని సబ్జెక్టులపైన ప్రత్యేక దృష్టి పెట్టాలి



ఏ సబ్జెక్టునూ కూడా కష్టం అనుకోకూడదు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టండి. మ్యాథ్స్ లో సూత్రాలు, గ్రాఫ్ లపై శ్రద్ధ పెట్టాలి. హిందీ అంటే భయపడొద్దు అలాగే మాతృభాషపై పట్టు అవసరం. ఆంగ్ల సబ్జెక్టులో పట్టు సాధిస్తే సులభంగా అన్ని అంశాలు అర్థమయిపోతాయి. వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు హాజరు కావాలి.

**ఉపాధ్యాయురాలు శ్రీలత**

# తాగునీరు సమస్య పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్



**తాండూరు, మార్చి 16 (జనంసాక్షి) :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని ఇందిరానగర్ 2వ వార్డులో త్రాగునీరు సమస్య పరిష్కరించాలని స్థానిక మహిళలతో కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని మున్సిపల్ పరిధిలో త్రాగునీరు, విద్యుత్ దీపాల సమస్య, మోరీల సమస్య తీవ్రంగా ఉందన్నారు. తాగునీరు కోసం ఎండాకాలం స్థానికంగా ఉన్న మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మున్సిపల్ కమిషనర్, అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి తాగునీరు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీ మహాలక్ష్మి పథకం ఇందిరమ్మ ఇండ్లు పింఛన్ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక మహిళలు లక్ష్మి ఇంతియాజ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేయాలి



**మక్తల్, మార్చి 16 (జనంసాక్షి) :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మార్చి 17, 18 రెండు రోజులపాటు ధర్నా 48 గంటల వంటవార్పు కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ పిలుపునిచ్చారు. శనివారం మక్తల్ ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ ని మొబైల్ సెంటర్స్‌ను, ఎన్ఇపిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీలకు కనీస వేతనం 18000 అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి అంగన్వాడీలకు గ్రాటివిటీని గుజరాత్ హైకోర్టు తీర్పు మేరకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర రెండు రోజులపాటు జరిగే వంట వార్పుకు, ధర్నా కార్యక్రమంలో మక్తల్ ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్లు, మినీ టీచర్లు, హెల్పార్లు అందరూ పాల్గొంటున్నట్లు సి డి పి ఓ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మంజుల, డి విజయలక్ష్మి, సుజాత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే మేఘారెడ్డిని సన్మానించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు



**పెబ్బేరు, మార్చి 16 (జనం సాక్షి) :** వనపర్తి నియోజకవర్గం పరిధిలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు, మీడియా మిత్రుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.ప్రెస్ క్లబ్ నిర్మాణానికి 5 లక్షలు నిధులు మంజూరు చేశారు . ఆదివారం పెబ్బేర్ ప్రెస్ క్లబ్ తరపున అధ్యక్షులు గొడుగు బాల వర్ధన్ తో పాటు సభ్యులు ఎమ్మెల్యే మెగారెడ్డిని శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ అంటే జర్నలిస్టుల ఔన్నత్యాన్ని కాపాడుతూ బాధిత ప్రజలకు అండగా నిలవాలని,జర్నలిస్టులు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తేవాలన్నారు.మీడియా మిత్రులందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.పెబ్బేరు ప్రెస్ క్లబ్ ఉమ్మడి జిల్లాలోని మొట్టమొదటి ప్రెస్ క్లబ్ గా 30 సంవత్సరాలుగా కొనసాగుతుందని గుర్తు చేశారు. ప్రస్తుతం భవనం శిథిలావస్థలో ఉన్నందుకు నూతన ప్రెస్ క్లబ్ పూర్తి అయ్యేవరకు ఇప్పుడు ఇచ్చిన ఐదు లక్షలతో పాటు అదనంగా ఏడు లక్షలు ఇచ్చి పూర్తి అయ్యాక ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం కూడా చేస్తానని, ప్రెస్ క్లబ్ కు కావలసిన ఫర్నిచర్ కూడా ఇప్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు..అలాగే పత్రికా మిత్రులు నిజమైన వార్తలు రాసి ప్రభుత్వానికి వారధిగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రదాన కార్యదర్శి పరుశ రాముడు, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, సీనియర్ విలేకరులు గోరేటి రమేష్,బాలరాజు, విజయ్,మధుగౌడ్,రాజేందర్ శెట్టి,కిరణ్ కుమార్ గౌడ్, శ్రీకాంత్,శివరాజు, అశోక్,నాగ రాములు,రాజేష్, తరుణ్,శివన్న,మన్యం,భాస్కర్,సోప్పరి ప్రకాష్,రామకృష్ణ,కుమార్ పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

- సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దు
- జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 16 (జనం సాక్షి) :** అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్టరిత్య కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు.సోషల్ మీడియా వేదికగా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ లను ప్రమోట్ (ప్రోత్సాహించే) వారి సమాచారం జిల్లా పోలీసులకు అందించాలని అన్నారు. యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్‌లకు అలవాటు పడి, సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడి, డబ్బులు కోల్పో తున్నారని తెలిపారు. అప్పులపాలై, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారుతున్నారన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకులు సూచనల మేరకే ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ఎవరిపైనా ప్రచారం చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, మీ చుట్టూ ప్రక్కల ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 100 డైల్ లేదా మీ సమీప పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.

# ముడుమల్ నిలువు రాళ్లు తెలంగాణకు గర్వ కారణం

- యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం
- యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి

**కృష్ణ, మార్చి 16 (జనం సాక్షి) :** మండలం ముడుమల్ గ్రామంలో నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమల్ నిలువు రాళ్ల (మెన్హిర్స్) ను మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు.

నిలువు రాళ్లు, సప్తర్షి మండలంతో ఖగోళ పరిజ్ఞానాన్ని, కాలాలను, వాతావరణ మార్పులను ఆనాడే తెలుసుకునేవారని, కాలాలను గుర్తించడానికి ఆది మానవులు నిలువురాళ్లను ఓ క్రమంలో ఏర్పాటు చేసినట్లు చారిత్రక పరిశోధకులు, ఖగోళ శాస్త్రవేత్తలు మంత్రికి వివరించారు. ఎలాంటి సాంకేతికత లేని 4 వేల సంవత్సరాల క్రితమే రాళ్ల ద్వారా తెలుసుకోవడం అనేది ఆబ్బురపరిచేలా, అద్భుతంగా ఉందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నిలువు రాళ్లకు యునెస్కో శాశ్వత గుర్తింపు లభిస్తే మాత్రం ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానం వీటికి దక్కుతుందని, ప్రపంచపటంలో ముడుమాల్ పేరు నిలుస్తుందన్నారు. అప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వీటికి ప్రాధాన్యం ఉంటుందని, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని, పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని, పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ , తెలంగాణ హెరిటేజ్‌శాఖ, టిటా గ్లోబల్ ట్రస్ట్ సహకారం వల్లే నిలువు రాళ్ళకు ఈ గుర్తింపు లభించిందని వెల్లడించారు. ఈ ప్రాంత అభివృద్ధి, శాశ్వత గుర్తింపు కోసం తదుపరి కార్యాచరణ ప్రణాళిక, తదితర



అంశాలపై త్వరలోనే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ సైట్ లో భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ , ఎస్పీ యోగేష్ గౌతమ్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్, ఖగోళ శాస్త్ర విభాగ ప్రొఫెసర్ రుక్మిణి, డోసియర్ ఆర్కిటెక్ట్ నిపుణుడు సూర్యనారాయణ,, హెరిటేజ్ విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, రీసెర్చ్ స్కాలర్ డా. ప్రవీణ్, ఆర్డీఓ రాం చందర్ నాయక్, డిఎస్పీ నల్లపు లింగయ్య, కృష్ణ ఎస్సై నవిద్, టిటా గ్లోబల్ ట్రస్ట్ నిర్వాహకులు సందీప్ మక్తల్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ముట్టుకుంటే కరెంటు షాక్ తప్పదు

- మీడియా వాస్తవాలను గుర్తించాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు, మార్చి 16 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు గంటలకు పైగా సుదీర్ఘ ప్రసంగం చేశారని, గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులు వాటికి కడుతున్న వడ్డీ లను వివరిస్తూ, 14 నెలల ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో చేసిన సంక్షేమం అభివృద్ధిని తెలంగాణ సమాజానికి వివరించారు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలలో కెసిఆర్ కుటుంబం దోపిడికి గురి చేశారని, వనపర్తి లో ఆ పార్టీ నేత, పెబ్బేరులో ఆ పార్టీ నేత అనుచరులు దోపిడీ చేశారన్నారు. వారిలాగా మా పార్టీ ఏమైనా తప్పులు చేస్తే దోపిడీలు చేస్తే సహించేది లేదని అన్నారు.. నిజాయితీగా పని చేస్తున్నామని దాన్ని జీర్ణించుకోలేక ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వారు చేష్టల వల్లే



తెలంగాణలో ప్రజలు తిరస్కరించారని, ఢిల్లీలో కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ మాఫియా వల్ల ఢిల్లీ ప్రభుత్వాన్ని ఓడించిందని, తెలంగాణలో హరీష్ రావు కేటీఆర్ తీరు వల్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ముట్టుకుంటే కరెంటు షాక్ తప్పదని ఎమ్మెల్యే మెగా రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వం కూలిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ లోనే ఉంటారని గుర్తు చేశారు. మీడియా వాస్తవాలను గుర్తించాలని ముఖ్య మంత్రి అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కొందరు వక్రీకరిస్తున్నారని అన్నారు. మీడియా అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం ఉందని, తప్పును తప్పు ఒప్పును ఒప్పు గా మీడియా చూపించాలి అన్నారు. కొందరు టిఆర్ఎస్ కు అనుకూల మీడియా గా ఏర్పడి అలజడి సృష్టిస్తున్నారని అలాంటి వారిపై ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుంది అన్నారు.

### రంగస్థలంపై అనుమానాలు వద్దు

పెబ్బేరు స్వంత స్థలం పెబ్బేరుకే చెందుతుందని, తమకు పూజారులపై అభిమానం ఉందని, వారి వెనుక ఉండే శక్తుల వల్ల ఆలస్యం జరుగుతుందని, వారి అనాలోచితం నిర్ణయాల వల్ల స్థలం విషయంలో కోర్టులో ఉన్నందున ప్రభుత్వం స్థలం విషయంలో తగు చర్యలు తీసుకుంటుంది అన్నారు. పూజారులకు వేరే చోట స్థలం ఇచ్చి సంత జరిగే స్థలాన్ని పెబ్బేరుకే చెందేలా చేస్తామన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సూచించిన వేలాదిమంది ఉపాధికి భంగం కలగకుండా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంటుంది అన్నారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు, మోతె రాములు, నరసింహనాయుడు, నాయకులు వెంకట్ రాములు, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, రాజశేఖర్, జగదీశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రాములు యాదవ్, బాల గౌడు వెంకటయ్య గౌడ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మల దగ్ధం



**శివ్వంపేట, మార్చి 16 (జనంసాక్షి) :** రాజకీయాలలో సంస్కారం ముఖ్యమని, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ స్థానాన్ని అగౌరపరిచే విధంగా ఏక వచనంతో సంబోధించడం ఎంతవరకు సమంజసమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రశ్నించారు. టిపీసీసీ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాలల్లో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నీ శాసనసభలో అవమానపరిచినందుకు గాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ నాయకులు మాజీమంత్రి జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలను ఊరేగించి దగ్ధం చేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రమైన శివంపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కేటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలను ఊరేగించారు. ఆ తర్వాత తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారిపై ఆ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు మాట్లాడుతూ అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఏకవచంతో సంభోదించి, శాసనసభ గౌరవ మర్యాదలను మంటగలిపారన్నారు. గతంలో లోక్ సభ స్పీకర్ గా పనిచేస్తూ, తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమారి తెలంగాణకు వచ్చిన సందర్భంగా అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ ను అపాయింట్మెంట్ అడుగుతే ఇవ్వలేదని ఆమె నేరెళ్ళకు వెళితే అరెస్టు చేశారనీ వారు గుర్తు చేశారు. రాజకీయాలలో గౌరవప్రదమైన భాషను ఉపయోగించాలని కుసంస్కారంగా మాట్లాడితే సమాజం చూస్తూ ఊరుకోదన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో శివంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల వెంకట్ రాం రెడ్డి, నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పీ. మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, వరాల గణేష్, బిస్కుంద్ అంజయ్య, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, దొంతి నాయకులు శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, ఇసుగారి అరుణ్ కుమార్ లతోపాటు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంప్రదాయానికి ప్రతీక ఇస్లామిక్ వస్త్రధారణ

- పూర్వకాలం నుండి వస్తున్న ఆచారం
- నమాజ్ సమయంలో ఎంతో అనుకూలం

**రంజాన్ అంటే పవిత్ర ప్రార్థనలు.. సంతృప్తినిచ్చే దానాలు.. ఇఫ్తార్ విందులు... ఇవే కాదు.. వస్త్రధారణలో సైతం తన ప్రత్యేకతను చాటుకుంటుంది. రంజాన్ విశేష మాసంలో అల్లాహ్ కరుణ పొందాలంటే మనసు.. శరీరమే కాదు.. దుస్తులూ శుభ్రంగా ఉండాలి. దుస్తులు అనేవి కేవలం బాహ్య సౌందర్యానికే కాదు.. ఆత్మ నివేదనను ప్రతిబింబింపజే స్తాయి. అందుకే మహ్మద్ ప్రవక్త తానే స్వయంగా అనేక విషయాలు ఆచరించి చూపాడు. అలానే అందరికీ ఈ విషయాలు తెలియజేశాడు. ఆయన విలువైన సూచనలు నేటికీ ముస్లిం ప్రజానీకం తప్పక ఆచరిస్తోంది.**

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 16 (జనం సాక్షి) :**

### వహ్వా.. లాల్చీ పైజమా..

బ్రిటీష్ సంస్కృతి తెలుగు వారి జీవన విధానం, వస్త్రధా రణపై ఎంతో ప్రభావం చూపింది. అయితే అది ఇస్లామిక్ సంస్కృతిపై వీసమెత్తైనా తన ఆధిపత్యాన్ని చూపలేకపోయింది. ఇందుకు లాల్చీ పైజమానే ప్రతీక. ప్రవక్త ఆచరించిన విధంగా ప్రార్థన సమయాల్లోనే కాకుండా.. రంజాన్ అంతా ముస్లిం సోదరులు లాల్చి పైజమాల్లోనే అధికంగా కనిపిస్తారు. శరీరానికి తగినంత గాలి ఇస్తూ ప్రార్థనకు ఇది ఎంతో అనువుగా ఉంటుంది. నిలబడి, అర్ధ చంద్రాకారం, సాష్టాంగ నమస్కారం వంటివి చేసే సమయంలో ఇది సౌలభ్యంగా ఉంటుంది. ఇందులోనూ మొదటి స్థానం తెలుపు రంగుదే. తర్వాత స్థానాలు ఇతర రంగులు ఆక్రమిస్తాయి. అయితే ఎరుపు రంగు మాత్రం నిషిద్ధం.



### రుమాల్ విశిష్టత

చాలామంది ముస్లిం సోదరులు మెడలో రుమాల్తో ప్రార్థనలకు హాజరవుతారు. ఇస్లాం సంప్రదాయం ప్రకా రం ఎన్నిసార్లు మసీదుకు వెళితే అన్నిసార్లు చేతులు, మొహం కడుక్కోవాలి. ఇందుకు ప్రతి మసీదులో నీటి సౌకర్యం ఉంటుంది. తడి, కాళ్లు చేతులతో మసీదులోకి ప్రవేశించకుండా ముందుగానే రుమాల్తో శుభ్రం చేసు కునే వెసులుబాటు కలుగుతుంది. అందుకే మెడలో రుమాల్ స్థానం పదిలం.

### రాజసానికి ప్రతీక షేర్వాని

ఎంత ఖరీదైన సూట్లు, జీన్స్ వేసుకున్నా షేర్వాని ధరించిన సమయంలో కనిపించే నవాబ్ దర్జా మరెప్పు డూ కనిపించదు. పూర్వం మహారాజులకు, నవాబులకు మాత్రమే పరిమితమైన ఈ షేర్వాని కాలక్రమంలో పేదల దరికీ చేరింది. బ్రిటన్ ఫ్రాక్ కోట్ని, సల్వార్ కమీజ్ని కలిపి తయారు చేసిందే షేర్వాని. జిన్నా, నెహ్రూ దీనిని చాలా ఇష్టంగా వాడేవారు. దీనిని అందరూ కుట్టలేరు.



నిపుణులైన దర్జీలు మాత్రమే రూపొందించగలరు. రంజాన్ మాసంలో ధనికవర్గానికి చెందిన ముస్లిం యువత ఒక్కసారైనా షేర్వాని కుట్టించుకోవాలని ఉవ్విళూరుతుంటారు. దీన్ని ధరించిన వారిమీదే అందరి దృష్టి ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

### టోపీలకు ప్రత్యేకత

ఇస్లామిక్ సంప్రదాయంలో టోపీలకు ప్రత్యేకత ఉంది. వస్త్రంతో తయారు చేసిన వాటినే టోపీలుగా వినియోగిస్తారు. టోపీ ధరించడం అల్లాహ్ పట్ల కృత జ్ఞత చూపించినట్లు అవుతుందని మహ్మద్ ప్రవక్త పేర్కొన్నారు. ఒక దశలో టోపీ లేకుండా చేసే ప్రార్థ నని అల్లాహ్ స్వీకరించాడని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. అందుకే ప్రార్థనా సమయంలో ముస్లింలు తప్పక టోపీ ధరిస్తారు.

## జగదీష్‌రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్

**నంగునూరు, మార్చి 16 (జనం సాక్షి) :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం కాకుండా ఆయన శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాసన సభ సభ్యత్వాలను రద్దు చేసిన విషయాన్నికేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుగుర్తుకుతెచ్చుకోవాలని చెప్పారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అగౌరవ పరచడం సిగ్గుచేటని, ఆయనకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ఆందోళనల పేరిట రోడ్డున పడడం తగదని నిలదీశారు. ముఖ్యంగా దళితులంటే కేసీఆర్ కుటుంబానికి గిట్టదని, నాడు దళితుడిని సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ తానే సీఎం పదవిలో కూర్చున్న విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి మంత్రి రాజయ్యను ఎలాంటి కారణం లేకుండా మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి దళిత సమాజాన్ని కించపరిచినట్లు తెలిపారు. గతంలో మీర కుమారికి లోకసభ స్పీకర్ పదవిచ్చి గౌరవించిందని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా నియిమించిన కాంగ్రెస్ తెలంగాణా



ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు శాసనసభ స్పీకర్ పదవులు ఇచ్చి దళితుల పైన కాంగ్రెస్ పార్టీ కి ఉన్న గౌరవాన్ని ప్రేమను తెలిపారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల ఉన్న ప్రేమను ప్రజలు, దళిత సమాజం అర్థం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమం లో చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, రాగుల కృష్ణ, కరెడ్ల వెంకట్ రెడ్డి, దాసరి కిషన్, దేవులపల్లి రాజు, తుపాకుల శ్రీనివాస్, శ్రీకాంత్, రాజేశం, బంగారు నర్సిములు, ప్రసాద్, అశోక్,శేఖర్ రెడ్డి, రాకేశ్ పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, మార్చి 16 (జనంసాక్షి) :** మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ప్రపంచాన్ని జయించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రముఖ ఎం.ఎన్.సి ఫాక్స్ కాన్ వారి సౌజన్యంతో ఎమ్మెల్యే బీఎంఆర్ ఆధ్వర్యంలో జరిగిన మహిళ మెగా జాబ్ మేళా" లో ముఖ్య అతిథిగా హాజరై, జాబ్ మేళా కు వచ్చిన మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో నియోజకవర్గం నుండి 400 మంది మహిళలు రావడం సంతోషకర మన్నారు .అందులో 200 మంది ఉద్యోగానికి సెలెక్ట్ అవ్వడం జరిగిందని తెలిపారు.రోజుకు 8గంటల ఉద్యోగం ఇష్టంతో ఉద్యోగం చేయాలన్నారు. మహిళలు ముందుకెళితే వారి ఇళ్లు బాగుపడు తుందన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దిపీట.ఫాక్స్ కాన్ కంపెనీపై పూర్తి అవగాహన నాకు ఉందన్నారు.శంకుస్థాపన కార్యక్రమంలో స్వయంగా నేను పాల్గొన్నాను. ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మా తాండూరు నియోజకవర్గానికి




విచ్చేసిన కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించి, జాబ్ మేళా కు తీసుకువచ్చిన ప్రతిఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా వర్సిటీలో ఆందోళనలు



**ఓయూ, మార్చి 16 (జనం సాక్షి) :** ఉస్మానియా వర్సిటీలో అధికారులు ఆంక్షలు విధించారు. క్యాంపస్‌లో ఆందోళనలను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఫిర్యాదులపై అధికారులనే కలవాలని సర్క్యులర్ జారీ చేశారు. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలపై విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు ఓయూ టీచర్స్ అసోసియేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. సర్క్యులర్‌ను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.దీని పైన ఓయూ రిజిస్ట్రార్ ఏమన్నారంటే.ఓయూలో ఆందోళనల నిషేధంపై ఓయూ రిజిస్ట్రార్ వివరణ ఇచ్చారు. ఓయూ క్యాంపస్ లోపల ధర్నాలపై పూర్తిగా నిషేధం విధించలేదని స్పష్టం చేశారు. యూనివర్సిటీ విభాగాలు, పరిపాలనా భవనాల్లో మాత్రమే ధర్నాలు నిషేధమని చెప్పారు. విద్యా, పరిపాలనా విధులకు ఆటంకం కలగకుండా మాత్రమే సర్క్యులర్ ఇచ్చామని స్పష్టం చేశారు. మార్చి 13, 2025న జారీ చేసిన సర్క్యులర్‌పై ఆందోళనలు, అపోహలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎప్పుడూ విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను గౌరవించిందని చెప్పారు. విద్యార్థుల న్యాయమైన ఉద్యమాలను గుర్తిస్తుందని ఓయూ రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

## మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటిక రక్షణకు స్థానికుల నిరసన

**అల్వాల్, మార్చి 16 (జనంసాక్షి) :** మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటిక రక్షణ కోసం స్థానికులు పెద్దఎత్తున నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. కాలుష్యం, దుర్వాసనతో బాధపడుతున్న ప్రజలు డంపింగ్ యార్డును పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. తొలుత 15 ఎకరాల భూమిని స్మశాన వాటికగా దానం చేసినప్పటికీ, ప్రస్తుతం అది చెత్త మిగులు కేంద్రంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ 110 ఆటో రిక్షాలు చెత్తను డంపింగ్ చేస్తుండటంతో గాలి, నీరు కాలుష్యం పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. 60 కాలనీల జేఏసీ ఏర్పడి, డంపింగ్ యార్డును తొలగించేందుకు ముందుకు రావాలని నిర్ణయించారు. హిందూ స్మశాన వాటికను ఆక్రమణల నుంచి కాపాడేందుకు కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. సమాజ ఆరోగ్యం, శ్రేయస్సు దృష్ట్యా అందరూ కలిసికట్టుగా నిలవాలని నిరసనకారులు తెలిపారు.



## శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఈనెల 18న వాహనాల వేలం

**శేరిలింగంపల్లి, మార్చి 16 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈ నెల 18వ తేదీన పలు వాహనాలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన వారు స్వచ్ఛందంగా ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శేరిలింగంపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ విభాగం శంషాబాద్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు ఈ వాహనాల వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. మాదకద్రవ్యాల కేసులలో పట్టుబడిన 10 వాహనాలను సంబంధీకులు ముందుకు వచ్చి స్వాధీనం చేసుకోలేని ఎడల సదరు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన వారు వేలంపాట రోజు నాటికి ఆయా వాహనాల మద్దతు ధరలు 25 శాతం బెడ్ గా సమర్పించి వేలంపాటలో పాల్గొనవచ్చని అధికారులు పేర్కొన్నారు. వేలం పాటలు వాహనాలను దక్కించుకున్న వారు మిగిలిన 75 శాతాన్ని పోలీస్ అధికారులకు చెల్లించిన తర్వాతనే సదరు వాహనాన్ని స్వాధీనం చేయడం జరుగుతుందని, వేలం పాటలో వాహనాలు దక్కని ఔత్సాహికులకు వారు చెల్లించిన అమౌంట్ను తిరిగి అందజేయడం జరుగుతుందన్నారు. వేలంపాటలో పాల్గొనేవారు పూర్తి ఆధారాలతో వేలంపాటలో పాల్గొంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండానే సదరు వాహనాలు వారికి హస్తగతమయ్యే అవకాశం ఉంటుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగం పోలీస్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. శేరిలింగంపల్లి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో 18వ తేదీన ఉదయం 11 గంటలకు వేలంపాట ప్రారంభమవుతుందని అధికారులు తెలియజేశారు.

## పేటలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మార్చి 16 (జనం సాక్షి) :** రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెం బ్లీలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జి.జగదీశ్వర్ రెడ్డి చేసిన అణుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టిపిసిసి, ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి, శివారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సలీంల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శివారెడ్డి మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వెంటనే స్పీకర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అహంకారం తగ్గలేదన్నారు. దళితులను కించపరిచే విధంగా మాట్లాడుతున్న టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి మద్దతుగా వత్తాసు పలకడం సిగ్గుచే టన్నారు. దళిత బిడ్డను అత్యున్నతమైన అసెంబ్లీ స్పీకర్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ కూర్చోబెడితే ఓర్వలేని తనం తో స్పీకర్ ను కించపరిచే విధంగా మాట్లాడడం ఇది దొరల అహంకారానికి నిద ర్శనం అన్నారు.స్పీకర్ కు వెం టనే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ మాజీ మంత్రిని, బిఆర్ ఎస్ నాయకులను తిరగనియ్యకుండా అడ్డుకుం టామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు మహేష్, సతీష్ గౌడ్, రమేష్, సూర్యకాంత్, ఆర్టీఏ బోర్డు మెంబెర్ పోషల్ రాజేష్, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప మహిమూద్ ఖురేషి, యూసుఫ్ తాజ్, పళ్ళ అనిల్, బండగొండ రాంచందర్, రామ్ గోపాల్, ఎరకలి వెంకటయ్య, జలీల్, మజీద్, మసి పవన్, సునీల్, మాజీద్ పాషా, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను కాపాడాలి

**ఓయూ, మార్చి 16 (జనం సాక్షి) :** వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను కాపాడాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు,కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో నాల్గవ రోజు ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు వారు అతిథిగా హాజరయ్యారు. నాల్గవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను కాపాడాలని, అనేక క్రీడలు కనుమరుగౌతున్నాయని వీటిని వెలుగులోకి తెచ్చి, నిత్యం ఆడించాల్సిన బాధ్యత ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ దేశం కోసం చూపిన పోరాట స్ఫూర్తి ని నేటి యువత కొనసాగించాలని వారు అన్నారు. భగత్ సింగ్ అంటే నినాదమని, వ్యక్తి గత స్వార్థం కంటే దేశ భవిష్యత్తు ముఖ్యమని భావించి దేశం కోసం



పోరాడి వీరమరణం పొందారని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు స్టాలిన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ మాజీ నాయకులు కోట శ్రీనివాస్,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్,హేమంత్, బాలు, విజయ్,మహేష్, తో పాటు 10జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్-2024లో మెరుగైన ర్యాంకు సాధనకు కృషి చేయాలి

**ఓ డి ఎఫ్ + + దక్కేలా చర్యలు చేపట్టాలని ఆదేశం**

**నగరంలో టాయిలెట్ల పనితీరు క్షేత్రస్థాయిలో పరిశీలించిన నగర మేయర్ గుండు సుధారాణి**




**వరంగల్ ఎంజీఎం, మార్చి 16(జనంసాక్షి):**

స్వచ్ఛ సర్వేక్షన్-2024 లో మెరుగైన ర్యాంకు సాధనకు కృషి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.ఆదివారం నగరం లోని బల్దియా ప్రధాన కార్యాలయం లో గల షీ టాయిలెట్ తో పాటు హన్మకొండ లోని డి ఈ ఓ కార్యాలయం వద్ద గల పబ్లిక్ టాయిలెట్ అదాలత్ వద్ద గల పబ్లిక్ టాయిలెట్ లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి నిర్వహణ తీరును ఏం హెచ్ ఓ ను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహిం చుట కు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్-2024 లో నగరానికి మరో మారు ఓ డి ఎఫ్ + + సర్టిఫికెట్ సాధించేలా ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ ఉండాలని నగర వ్యాప్తం గా ఉన్న పబ్లిక్ టాయిలెట్ లలో ఏమైనా మరమత్తులు అవసరం ఐతే వెంటనే చేపట్టి వినియోగం లోకి తేవాలని అదాలత్ వద్ద గల ప్రజా మరుగుదొడ్డి నీరు లేక పనిచేయడం లేదని తెలుపగా బోర్ వేయించి నీటి సరఫరా కల్పించి పనిచేసేలా చూడాలని గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ అనే నామ ఫలకం (నేమ్ ప్లేట్)తో పాటు స్వచ్ఛ సర్వేక్షన్ సంబంధిత అంశాలు స్పష్టం గా కనిపించేలా పెయింట్ వేయించి రాయించాలని అన్నారు.పబ్లిక్ టాయిలెట్ల పైన ఉన్న అడ్వేర్టైజ్మెంట్ బోర్డ్ లపై ప్రాపర్టీ టాక్స్, ఎల్ ఆర్ ఎస్, స్వచ్ఛ సర్వేక్షన్ ను సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసేలా ప్రదర్శించాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలి

**సిఎం, మంత్రివర్గ నిర్ణయాన్ని శాసన సభ, మండలి పున: సమీక్షించాలి**

**పాలకుర్తి, మార్చి 16 (జనంసాక్షి):**

: తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలని, సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక సిఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేసింది. ఈ రోజు శాసన సభలో బిల్లును ప్రవేశ పెట్టిన నేపథ్యంలో శాసన సభ్యులంతా ఈ విషయమై చొరవ తీసుకుని చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరింది.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని ముందుగా శాసనసభలో ప్రస్తావించారు. పలువురితో చర్చించి ఏకాభిప్రాయంతో పేరు ఖరారు చేస్తామన్నారు. కానీ ఏకపక్షంగా సురవరం ప్రతాపరెడ్డి గారి పేరును మంత్రివర్గంలో తీర్మానించారు. ఈ రోజు బిల్లు కూడా పెట్టారు. సోమనాథుని పేరు పెట్టాలని వచ్చిన అనేక విజ్ఞప్తులను మంత్రి వర్గం పట్టించుకున్నట్లు లేదు.

తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుంచీ తెలంగాణ వాదులు ఈ విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బలంగా కోరుతున్నారు.

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి గారు మంత్రి వర్గ నిర్ణయాన్ని మళ్ళీ సమీక్షించి సానుకూల నిర్ణయం తీసుకోగలరని పీఠం విశ్వాసం వ్యక్తం చేసింది. సురవరం ప్రతాపరెడ్డి పేరును పాలమూరు విశ్వవిద్యాలయానికి, మీడియా అకాడమీ కి పెట్టవచ్చునని సూచించింది. సాహిత్యాభిమానులు, సబ్బండ వర్గాలు, సమస్త రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి తెలియ చెప్పి తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టించాలని పీఠం పిలుపునిచ్చింది. ఈ విజ్ఞాపన వెంట సిఎం రేవంత్ రెడ్డి గారికి, మంత్రివర్గ సభ్యులకు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి కి, ఆయా శాఖల కార్యదర్శులకు పంపిన విజ్ఞప్తులతో పాటు, వివిధ సాహిత్యకారులు, చరిత్రకారులు, ప్రముఖులు రాసిన వ్యాసాల ప్రతులు, పీఠం హైదరాబాద్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖులు చేసిన తీర్మానాలు, వచ్చిన వార్తల క్లిప్పింగులు జత చేశారు. సోమనాథ కళా పీఠం, పాలకుర్తి, జనగామ జిల్లా, డా.రాపోలు సత్యనారాయణ,సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు, డా.మార్గం లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు, సోమనాథ కళా పీఠం గౌరవ సలహాదారు

వీరమనేని వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సహాయ కార్యదర్శులు జక్కుల రవీందర్, మామిండ్ల రమేశ్ రాజా, కోశాధికారి రాపాక విజయ్, కార్యవర్గ సభ్యులు గుమ్మడిరాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు, మేరుగు మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# కెటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం

**కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి) :**




బిఆర్ఎస్ పార్టీ నాయకులు, దళిత నాయకుల పట్ల, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తు న్నందున పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అహంకారంగా ప్రవర్తిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలు ఇందిరా చౌక్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ...మొన్న అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభా మర్యాదను మంటగలిపారని గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని ఆనాడు సిరిసిల్ల నియోజక వర్గం నేరెళ్ల గ్రామ దళిత కుటుంబానికి చెందిన వారు ఇసుక లారీల టైర్ల కింద పడి మరణించితే ఆకుటుంబాలను పరామర్శించడానికి, ఆనాడు పోలీసుల ద్వారా థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఇబ్బందులకు గురి చేసిన దళిత కుటుంబాలను పరామర్శించడానికి మీరా కుమార్ నేరెళ్లకు వెళితే అరెస్ట్ చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దళిత నాయకున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని ఇలా అనేక రకాలుగా దళితుల పట్ల బిఆర్ఎస్ నాయకులు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా వారి దిష్టి బొమ్మలు దహనం చేశామని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆకారపు ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, గడ్డం విలాస్ రెడ్డి, సమద్ నవాబ్, దండి రవీందర్, గంట శ్రీనివాస్, మేకల నర్సయ్య, ముక్క భాస్కర్, బొబ్బిలి విక్టర్, కుర్ర పోచయ్య, ఆస్తపురం రమేష్, షభానా మహమ్మద్, జిడి రమేష్, జ్యోతిరెడ్డి, నెల్లి నరేష్, ఊరడి లత, రజితా రెడ్డి, మహాలక్ష్మి, సలీమొద్దీన్, కీర్తి కుమార్, జూపాక సుదర్శన్, అనిల్ కుమార్, వాడి వెంకట్ రెడ్డి, ఉప్పరి అజయ్, మాసుం ఖాన్, బషీర్ మహమ్మద్ ఖారీ, నదీం, ఖలీల్, జమీల్, లక్ష్మణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ**

**రుద్రంగి మార్చి 16( జనం సాక్షి )**



ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ అవరంలో రుద్రంగి మండల పరిధిలో పలువురుకి మంజూరు అయిన 3 లక్షల 74 వేల విలువ గల 12 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను స్థానిక నాయకులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభు త్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగు తుందని పేర్కొన్నారు. ఆరోగ్యప రంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురి కి ఎల్ ఓ సి లను అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, ఆలయ చైర్మన్ కొమురే శంకర్, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తర్రే మనోహర్ , ఎర్రం గంగ నరసయ్య,గండి నారాయణ , సూరయ్య,కట్కూరి దాస్ దెయ్యాల శ్రీనివాస్, అక్కినపల్లి శ్రీనివాస్, దువ్వాక గంగాధర్ ,అంబటి శ్రీకాంత్, సిరికొండ రవి, ఎర్రం శ్రీనివాస్, ఎర్రం రాయలింగం, దేవల దిలీప్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# 'గ్లకోమా'పై అవగాహన కలిగి ఉండాలి

**టీజీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, వీసీ సజ్జనార్**

**గ్లకోమాపై అవగాహన వాక్.. దాదాపు 600 మంది హాజరు**

**హైదరాబాద్ (జనంసాక్షి)**



'గ్లకోమా'పై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, మాజీ ఏడీజీపీ వీసీ సజ్జనార్ తెలిపారు. ప్రపంచ గ్లకోమా వారోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో బంజారా హిల్స్ లో ఈరోజు నిర్వహించిన గ్లకోమా అవగాహన వాక్ ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ నడక ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలో ప్రారంభమయింది. జూబ్లీ హిల్స్ లోని కెబీఆర్ పార్క్ ముఖద్వారం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేసే గ్లకోమాపై అవగాహన పెంచేందుకు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ తీసుకున్న ఈ చర్య అభినందనీయం అన్నారు. అత్యున్నత స్థాయి కంటి సంరక్షణ సేవలతో ఈ సంస్థ కేవలం వైద్య రంగంలోనే కాకుండా, హైదరాబాదును అంతర్జాతీయ వైద్య కేంద్రంగా మార్చడంలోనూ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. గ్లకోమా ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన వారిలో కనిపించే సమస్యగా అన్నారు. అధిక శాతం దీనిని గుర్తించకుండానే అంధత్వానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్లో దాదాపు కోటి మందికి, ప్రపంచవ్యాప్తంగా 8 కోట్ల మందికి పైగా ఈ వ్యాధి ఉందన్నారు. అయితే, వారిలో చాలా మందికి దీని గురించి తెలియకపోవడం ఆందోళనకరం అన్నారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు దీని నివారణకు ఎంతో అవసరమన్నారు. ఆర్టీసీ కూడా ఈ ప్రచారంలో చురుకుగా పాల్గొంటుందన్నారు. బస్టాండ్లు, బస్సులు, సిబ్బంది ద్వారా గ్లకోమా ప్రమాదం, కంటి పరీక్షల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ మాట్లాడుతూ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ తీసుకున్న ఈ మహత్తర ప్రయత్నాన్ని అభినందించారు. దృష్టి సంరక్షణ కోసం అంకితభావంతో పని చేస్తున్న సంస్థగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ పేరుగాంచిందన్నారు. నా వృత్తి పూర్తిగా మంచి దృష్టి పై ఆధారపడి ఉంటుందన్నారు. అయితే, అంధత్వం ఎంత బాధాకరమో? తెలుసన్నారు. నా తల్లి చూపును కోల్పోయారన్నారు. ఈ లోకం ఎంతో అందం ఉందన్నారు. దానిని ఆస్వాదించడానికి మనకున్న శక్తి మన చూపేనన్నారు. గ్లకోమా పూర్తిగా నివారించదగిన వ్యాధి అయినా, 90 శాతం మందికి ఈ విషయం తెలియదన్నారు. కంటి చూపు కోల్పోయే పరిస్థితికి దారి తీసే ముందు గ్లకోమాను గుర్తించడం చాలా అవసరమన్నారు. ఈ విషయంలో మనకు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వంటి ప్రఖ్యాత సంస్థలు ఉన్నందుకు మనం అదృష్టవంతులం అన్నారు. అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. మన కుటుంబ సభ్యులను, స్నేహితులను కూడా పరీక్షలు చేయించుకోమని ప్రోత్సహించాలన్నారు.

# మెరుగైన వైద్యం అందించాలి : దుద్దిళ్ల శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాకు వెళ్లొస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి కి చెందిన నేరెళ్ళ విజయ్ గాయపడగా కరీంనగర్ లోని రెనె హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు రెనె హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విజయ్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి విజయ్ త్వరగా కోరుకునేలా చూడాలని కోరారు.

# భూకంపం కాదది.. ఓసిపి-2 బ్లాస్టింగ్ పగుళ్ళు



**కలెక్టర్ నే తప్పుదోవ పట్టించిన సింగరేణి అధికారులు**

**సింగరేణి అధికారుల తీరుపై రాజాపూర్ గ్రామ ప్రజల ఆగ్రహం**

**మంథని (జనంసాక్షి)**

సింగరేణి సంస్థ నిర్వహించే బ్లాస్టింగుల కారణంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామ రోడ్డు కుంగుబాటుకు గురైతే దానిని సింగరేణి అధికారులు వక్రీకరించి భూకంపం మూలంగా వచ్చిన పగుళ్ళు గా చెప్పడాన్ని రాజాపూర్ గ్రామ ప్రజలు ఖండించారు. ఇదే నిజమైతే మంథని నియోజక వర్గం లో ఎక్కడ లేని పగుళ్ళు ఓసిపి - 2 కు చేరువుగా ఉన్న రాజాపూర్ లోనే ఎందుకు సంభవించిందని సింగరేణి అధికారులు బదులివ్వాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. గ్రామం క్వారీకి దగ్గర లేనపుడు గ్రామం లో రాళ్ళు పడనపుడు బ్లాస్టింగ్ జరిగే సందర్భంలో రాజాపూర్ గ్రామంలో సింగరేణి అధికారులు సెక్యూరిటీ సిబ్బంది ని రాజాపూర్ గ్రామంలో ఎందుకు ఉండనిస్తున్నారో తెలియజెప్పాలని నిలదీశారు. సింగరేణి అధికారులు రాజాపూర్ గ్రామ ప్రజలకి ఇబ్బందులను కలిగించడమే గాక జిల్లా కలెక్టర్ కి సైతం తప్పుడు నివేదిక లను అందించారని దానిపై ఎలాంటి విచారణ జరపకుండా కలెక్టరు కూడా వంతపాడుతున్నట్లుగా వ్యవహరించడాన్ని తాము జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. జిల్లా పాలనాధికారే ఇలా వ్యవహరిస్తే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు. ఇలా అధికారులను సైతం మభ్యపెట్టే విధంగా వ్యవహరించిన సింగరేణి అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజాపూర్ గ్రామాన్ని నిర్వాసిత గ్రామంగా ప్రకటించి, జిల్లా కలెక్టర్ తమ గ్రామ ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు చర్యలు



**సాంగ్లీ చెరుకు ఫ్యాక్టరినీ సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి**

**బోధన్, మార్చి 16 (జనంసాక్షి)**

బోధన్ నిజాం చక్కెర ఫ్యాక్టరీని ప్రారంభించడంలో భాగంగా ఆదివారం మహారాష్ట్రలోని సాంగ్లీ పట్టణంలో గల చెరుకు ఫ్యాక్టరీని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతులు సందర్శించారు. ఈ సమావేశంలో సాంగ్లీలోని శ్రీ దత్త షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ గణపతి రావు పాటిల్ తో ముచ్చటించారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ నందు షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయుటకు ముందు రైతులకు అవగాహన కొరకు మహారాష్ట్ర రాష్ట్రలోని సంగ్లీ పట్టణం ప్రక్కన వున్నటువంటి శ్రీ దత్త షుగర్ ఫ్యాక్టరీ ని మరియు అక్కడి షుగర్ కేన్ ఫీల్డ్స్ ను చూడటానికి బోధన్ నియోజక వర్గంలోని కొందరు రైతులను అక్కడకు పంపడం జరిగింది. అక్కడ శ్రీదత్త షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ గణపతి రావు పాటిల్ గారితో బోధన్ రైతులు పాల్గొని చెరుకు వంగడాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఏనుగు రవీందర్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, జిల్లా సీనియర్ నాయకులు బిల్ల రామ్మోహన్, బోధన్ మార్కెట్ కమిటీ ఇన్చార్జి చైర్మన్ చీల శంకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్న రవి, పులి శ్రీనివాస్ రావు, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి



సత్యనారాయణ, సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, కల్దుర్కి సహకార సంఘం చైర్మన్ గింజుపల్లి శరత్, నాయకులు మొబిన్, గణపతి రెడ్డి, ఖాజాపూర్ అశోక్, ప్రకాష్ పటేల్, షుగర్ కేన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

**అధ్యయనం తర్వాత ఫ్యాక్టరీ ప్రారంభం : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

చెరుకు పంట వేస్తే దిగుబడి అధికంగా అందించే వంగడాలపై రైతులకు అవగాహన కల్పించడం తోపాటు అధ్యయనం తర్వాత చక్కెర ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితిలో ఫ్యాక్టరీని ప్రారంభించడం జరుగుతుందని ఈ విషయంలో రైతుల ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని అయితే రైతుల శ్రేయస్సు కోసమే అధ్యయనం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వివరించారు.

# పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్చకుండా తగిన చర్యలు తీసుకోండి

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కరీంనగర్ ఆర్యవైశ్య నేతల విజ్ఞప్తి**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి) :**

కరీంనగర్ పట్టణంలో ఆదివారం రోజున పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఆర్యవైశ్య నేతలు పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్చకుండా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహార కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ, మాజీ అధ్యక్షులు బుస్స శ్రీనివాస్, పట్టణ సంఘం అధ్యక్షుడు నగునూరిరాజేందర్, ఉపాధ్యక్షులు కొడిత్యాల సురేష్, సంతోష్, జనరల్ సెక్రటరీ పెద్ది వేణుగోపాల్ , కోశాధికారి సుద్దాల వెంకటేష్ యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయికృష్ణ , కరీంనగర్ ఆర్యవైశ్య ప్రముఖులు ,సేవ కేంద్రం డైరెక్టర్లు, అభ్యుదయ సంఘం, వాసవి క్లబ్ ప్రతినిధులు ఏ వి మల్లికార్జున్, పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ అధ్యక్షుడు ఉప్పల రామేశం,కొంజర్ల శ్రీకాంత్, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయి కృష్ణ, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయి కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు రావికాంటి భాగ్యలక్ష్మి, గుండా చంద్రమౌళి, తోడుపునూరి రాకేష్, కొండూరి

సత్యనారాయణ,దొంతుల మనోహర్, సుర శ్రీనివాస్, పైడా శ్రీనివాస్, నలుమాచు విజయ్, పెద్ది శ్రీనివాస్, రాచామల్ల భద్రయ్య, గర్రెపల్లి శ్రీకాంత్, కేశెట్టి మహేష్, కాచం మహేష్, తోడుపునూరి హరి, అలెంకి సంతోష్,మెహెర్, అమరేందర్, కన్న సాయి, సూరజ్, రాహుల్, రామిడి శ్రీధర్, రేగురి మారుతి, పుల్లూరి అశోక్, కైలాస నవీన్, పబ్బ జ్యోతి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
17 మార్చి 2025

# చివరి గింజ పండే వరకు సాగునీరు

- విడుదలకు చర్యలు తీసుకోవాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఈనెల 28న పానుగోడు, నర్సింగ్ బట్ల,
- కాంచనపల్లి, పక్క తాయకుంట లిఫ్టుల పనులకు శంకుస్థాపన



**కనగల్లు, మార్చి 16 (జనం సాక్షి) :** రైతుల పొలం ఎండకుండా వేసిన పంట చివరి గింజ పండే వరకు సాగునీరు విడుదలకు అన్ని చర్యలు తీసుకోవాలని రోడ్లు, భవనముల, ఫోటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ఆదివారం కనగల్లు మైలసముద్రం చెరువు, డీ 25, 6ఎల్ కాల్వలను కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 28న 74 కోట్ల రూపాయల నిధులతో పొనుగోడు, నర్సింగ్ బట్ల, కంచనపల్లి, బక్కదాయకుంట చెరువుల లిఫ్టుల పనుల తోపాటు కలెక్టర్ భవనం అదనపు గదుల నిర్మాణానికి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సుమారు వెయ్యి కోట్ల రూపాయల నిధులతో ఏఎమ్ఆర్పి ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీల లైనింగ్, మరమ్మతు పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం అన్ని గ్రామాలకు సాగునీటిని ఇవ్వడం జరిగిందని ఏఎం ఆర్ పి కింద సుమారు 2 లక్షల 20, వేల ఎకరాలకు గాను ఇప్పటివరకు రెండు లక్షల 15 వేల ఎకరాలకు సాగునీటిని ఇచ్చామని, అలాగే ప్రస్తుతం సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తామని, అందువల్ల రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు 850 కోట్లు, మరో 350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు టెండర్లు పిలవనున్నమని ,లైనింగ్ కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ లో కంప చెట్లు తొలగించేందుకు తన సొంత నిధులతో 90 లక్షలు వెచ్చించి తొలగించడం జరిగిందని తెలిపారు. రైతులు కాలువలకు గండి కొట్టడం, మోటర్లు పెట్టడం వంటివి చేయవద్దని, ఆయకట్టు చివరి వరకు సాగునీటిని అందించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని, అప్పుడే చివరి భూములకు సాగునీరు అందుతుందని అన్నారు. ఆయకట్టు చివరిలో ఉన్న భూములకు సాగునీటిని అందించడంతో పాటు, పైన ఉన్న భూములలో రైతులు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున ఉపాధి హామీ పథకం కింద ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నామని వెల్లడించారు. ఇందుకు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ఫామ్ పాండ్ల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లలో నీటి మట్టాలు పెరుగుతాయని అన్నారు. అలాగే వ్యక్తిగతంగా నీటి నిల్వ కట్టడాలతో పాటు ,ఇడ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకునే ముందుకొచ్చే వారికి ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేయడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మైల సముద్రం చెరువు ద్వారా గత సంవత్సరం ఒక ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, ఈసారి 80% సాగునీటితో నింపామని, తాగునీటితో పాటు, సాగునీటికి ఇప్పుడు ఇబ్బంది లేదని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మైల సముద్రం తూమును, నీటి సరఫరాను పరిశీలించారు. అనంతరం డి-25 కాలువను, 6 ఎల్ కాలువను పరిశీలించి అక్కడ రైతులతో ముఖాముఖి మాట్లాడి కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు .ఎక్కడ పంటలు ఎండిపోవడం లేదని రైతుల ద్వారా నిర్ధారించుకున్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, తాసిల్దార్ పద్మ, మండల వ్యవసాయ అధికారి బి. అమరేందర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు మందడి రామచంద్రారెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, గడ్డం అనుప రెడ్డి, దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్టిఏ జిల్లా సభ్యుడు కే రాజారెడ్డి, మాజీ సర్పంచులు గోలి జగాల్ రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, మెరుగు శివయ్య, బోగారి రాంబాబు, పోష మల్ల లింగయ్య, బాబురావు, నాయకులు ఎండి జియావుద్దీన్, ఎం. డి. హాఫిజ్, నక్క వెంకటేశం, పి రాజీవ్, డి శివకుమార్, తిరుపతయ్య, మోహన్, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

# ప్రతి గ్రామానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ

- సీసీ రోడ్ల నిర్మాణం
- ఎమ్మెల్యే బాలు నాయక్
- 90 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు





**కొండమల్లేపల్లి, మార్చి 16 (జనంసాక్షి) :** ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రతి గడపకు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని కొండమల్లేపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమన్నారు. కొండమల్లేపల్లి మండలం జానిగాని తండాలో ఆదివారం 20 లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కొండమల్లేపల్లి గ్రామ ప్రజల మంచినీటి సౌకర్యం కోసం 15 లక్షల రూపాయలతో నూతన పైప్ లైన్ నిర్మాణం ప్రారంభించారు. అనంతరం కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో వివిధ వార్డుల్లో 90 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య, ఆరోగ్య, పారిశుధ్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో కొండమల్లేపల్లి కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీల కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కొండమల్లేపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ప్రతి గ్రామానికి ప్రతి వాడకు సిసి రోడ్ల నిర్మాణం అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణ పనులు అందిస్తామన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందించడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. రాష్ట్రంలో గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహా, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుదర్ రెడ్డి, నాయిని ప్రభాకర్ రెడ్డి, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, పిఆర్ డిఈ జీవన్ సింగ్, పిఆర్ ఏఈ ఇందిర, ఈఓ డాకు నాయక్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు ఖైసర్ ఖాన్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, బోడిగె శంకర్ గౌడ్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, సురేందర్ రెడ్డి, నజీర్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**శామీర్‌పేట్, మార్చి 16 (జనం సాక్షి) :** టిపిసిసి ఆదేశాల మేరకు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు.ఆదివారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అసెంబ్లీలో కించ పరిచే విధంగా మాట్లాడిన బి ఆర్ యస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేయ్యాలని టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,టిపిసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశాల మేరకు తూంకుంటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను అసభ్యకరంగా, దురుసుగా ప్రవర్తించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్పీకర్‌ని అగౌరపరిచేలా మాట్లాడిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయ్యాలన్నారు. అహంకారంగా వ్యవహరించిన జగదీశ్వర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీరాల యాదగిర, శ్రీసీతారామ స్వామి దేవస్థానం ధర్మకర్తలు వలందాస్ మురళి గౌడ్ ,తూంకుంట జగదీశ్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి తిగుళ్ల మురళి గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోత్కుల మల్లేష్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు టిఆర్ రవీందర్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఇంది రమ్మ కమిటీ సభ్యులు బాణాల జనార్ధన్ రెడ్డి,సింగి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- ఎమ్మెల్యే జారె



**అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ), మార్చి 16 (జనం సాక్షి) :** ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వం గా కాంగ్రెస్ అన్ని హామీలను నెరవేరుస్తూ వడివడిగా ప్రజల చెంతకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఆదివారం అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఒక కోటి 69 లక్షల 50 వేల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అన్నపురెడ్డిపల్లి ,తొట్టి పంపు, పెంట్లం, రంగాపురం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి ఆయన మాట్లాడారు. అశ్వరావుపేట నియోజకవర్గానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 10 కోట్ల రూపాయలు మంజూరయని వాటితో నియోజకవర్గంలోని అన్ని దళితవాడల్లో సీసీ రోడ్ల నిర్మాణం అవసరమైన చోట డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జనరంజక పాలన నడుస్తుందని ఎవరు ఎన్ని విమర్శలు చేసిన వారికి తాము చేస్తున్న అభివృద్ధి జవాబు చెబుతుందన్నారు. అనంతరం పెంట్లం గ్రామంలో బీరప్ప దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వనమా గాంధీ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పరస వెంకట్, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, నాయకులు అభిమానులు అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకొని మంచి పేరు తీసుకురావాలి




**శంకర్‌పల్లి, మార్చి 16 (జనంసాక్షి) :** విద్యార్థులు బాగా చదువుకొని మంచి పేరు తీసుకురావాలని మాస్టర్ మైండ్ స్కూల్ చైర్మన్ రాజు సంఘని తెలిపారు. శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని మాస్టర్ మైండ్స్ స్కూల్లో మొదటి వార్షికోత్సవం ఆదివారం సాయంత్రం జరిగింది. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన దిశగా ముందుకు సాగితే జీవితంలో మంచి స్థాయికి ఎదగవచ్చని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగరాజు, ఎన్వీ రమణ, శ్రీధర్, ప్రసన్న, గంగా భారతి, సురేష్ కుమార్, ఖాజా మస్తాన్, ప్రిన్సిపల్ ఉషారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నిరవేరింది

- ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే శంకరయ్య



**జిల్లేడు చౌదరిగూడ, మార్చి 16 (జనం సాక్షి) :** ఎప్పుడు ఎప్పుడు అంటూ ఎదురు చూస్తున్న సమయం రానే వచ్చింది. ఇండ్లులేని నిరుపేదలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్లొస్తాయని నమ్మి ఓటేశారు ప్రభుత్వం ఏర్పడి అనుకున్నట్లుగానే నిరుపేదలకు ఇల్లు మంజూరు చేస్తుంది ఇందులో భాగంగా ఎమ్మెల్యే శంకరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన పథకాలాన్ని ప్రతి నిరుపేద గడపకు చేరుతాయని పేర్కొన్నారు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి ఉచిత విద్యుత్, ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల్లో నేనిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తున్న. మీ సహకారం ఉన్నన్ని రోజులు మనం ఇంకా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడ మండల పరిధి తూంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్ల మంజూరు చేశారు ఎమ్మెల్యే శంకరయ్య భూమి పూజ చేసి లబ్ధిదారులకు ఇల్లు పంపిణీ చేశారు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదు ఇప్పుడు మా కల నెరవేరింది అని ఆనందం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పథకాలను పూర్తి చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు మార్కెట్ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి మహిళ అధ్యక్షురాలు పిట్ట రజిత సత్యనారాయణ రెడ్డి శేఖర్ భాస్కర్.ఇంద్రనాగర్ చెన్నయ్య.గురంపలీ ఆంజనేయులు.పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

- రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్
- అక్షర స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రెడ్డి
- అక్షర స్కూల్ 11వ వార్షికోత్సవ వేడుకలు



**తలకొండపల్లి, మార్చి 16 (జనంసాక్షి) :** తలకొండపల్లి మండల కేంద్రంలోని అక్షర స్కూల్ 11 వ వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా స్కూలు విద్యార్థినీ, విద్యార్థులు ఆటపాటలతో, సాంస్కృతిక విన్యాసాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణతో చదువుకుని వాటిని సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలన్నారు.విద్యార్థులు ఒత్తిడిని వదిలేసి మానసికంగా సంసిద్ధులు కావాలన్నారు.ఉపాధ్యాయులు సూచించిన పద్ధతులను పాటించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విదంగా శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివించి ఉన్నత స్థానంలో చూడాలనుకుంటారని,వారి ఆశయాల కనుగుణంగా ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని సాధించేందుకు కృషి చేయాలన్నారు.విద్యార్థులకు పాఠశాలలో చదువుకున్న రోజులు చాలా మధుర జ్ఞాపకాలను మిగిలుస్తాయని చెప్పారు.విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాన్ని సాధించేందుకు చిన్ననాటి నుంచే ప్రయత్నం చేయాలని,ప్రతి ఒక్కరి సాధన తోనే అది సాధ్యమవుతుందని తెలియజేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి తగ్గట్టు మన స్కిల్స్,ని మార్చుకోవాలని అప్పుడే మనం ప్రపంచాన్ని జయించవచ్చని ఆన్నారు,పట్టుదల,ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది ఏదీ లేదని,సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి కన్న తల్లిదండ్రులతోపాటు విద్యనభ్యసించిన పాఠశాలకు,బోధించిన గురువులకు, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పరీక్షలో ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలన్నారు. అక్షర పాఠశాల అంటేనే ఒక ప్రత్యేకత ఉంది ఆ ప్రత్యేకతను కాపాడుకోవాలని సూచించారు,ఈసారి ఎక్కువ మంది విద్యార్థులు తప్పనిసరిగా 100% ఉత్తీర్ణత సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతి కార్యక్రమాలను చూసి తల్లిదండ్రులు పెద్దలు,విద్యార్థులను అభినందించారు. వార్షికోత్సవ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, ఆమనగల్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి,కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యాయులు సరిత,నసీం, దీప్తి,స్వాతి, ధరణి, రాధిక, భవానీ, విమల, దివ్య, సమ్రిన్, అశ్విని, సురేష్సందీప్, మమత, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఎలక్ట్రికల్ కుక్కర్ వినియోగించడంపై అవగాహన



**దమ్మపేట, మార్చి 16 (జనం సాక్షి) :** దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో గిరిజనులకు ఎలక్ట్రికల్ కుక్కర్ వినియోగంపై కలెక్టర్ శనివారం అవగాహన కల్పించారు. గిరిజనులకు ఎలక్ట్రికల్ కుక్కర్ ఉపయోగించడంపై అవగాహన కల్పించడంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా కుక్కర్‌పై వంట చేసి ఏ విధంగా సులువుగా వంట చేసుకోవచ్చు గిరిజనులకు చూపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరిజన మహిళలతో ముచ్చటించారు.ఎలక్ట్రికల్ కుక్కర్ ఉపయోగించి వంట ను సులభంగా తయారు చేయవచ్చని,మారుతున్న కాలానికి అనుగుణంగా అందుబాటులో ఉన్న అన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పూసుకుంట గిరిజన మహిళలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విపణి

## కాస్తతగ్గిన ఐపీఓల సందడి

**జనంసాక్షి:**దలాల్ స్ట్రీట్‌లో ఐపీఓల సందడి కాస్త తగ్గింది. నాలుగు వారాలుగా మెయిన్ బోర్డ్ నుంచి ఒక్క కంపెనీ కూడా పబ్లిక్ ఇష్యూకి రాలేదు.కేవలం ఎస్ఎంఈ సెగ్మెంట్ నుంచి మాత్రమే పలు సంస్థలు ఐపీఓకి వచ్చాయి. అయితే వచ్చే వారంలో మాత్రం మెయిన్ బోర్డ్ సెగ్మెంట్ నుంచి అరిసిన్‌ఫ్రా సొల్యూషన్ లిమిటెడ్ ఐపీఓకు రానుంది. మొత్తం మూడు సంస్థల సబ్‌స్క్రిప్షన్ వచ్చే వారంలో ప్రారంభం కానుంది. దీంతో పాటు ఇప్పటికే మార్కెట్ నుంచి నిధులు సమీకరణ పూర్తిచేసుకున్న రెండు సంస్థలు.. స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి. ప్రధాన బోర్డ్ నుంచి వస్తున్న అరిస్ఇన్ఫ్రా సొల్యూషన్ లిమిటెడ్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ మార్చి 20న ప్రారంభం కానుంది. ఈ ఇష్యూను తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 2.86 కోట్ల తాజా వాటాలను జారీ చేయనున్నారు. ధరల శ్రేణిని ఇంకా కంపెనీ వెల్లడించలేదు.

# ఏఐ రేసులో వడివడిగా..

## రెండు కొత్త మోడళ్లను లాంచ్ చేసిన బైదూ

**జనంసాక్షి:**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో గట్టి పోటీ నెలకొంది. ఏఐ రేసులో నిలబడేందుకు ఇప్పటికే అనేక సంస్థలు కొత్త మోడళ్లను పరిచయం చేస్తూ యూజర్లను ఆకట్టుకొనే ప్రయత్నాలు చేస్తున్నాయి. తాజాగా చైనా అతిపెద్ద సెర్చింజిన్ బైదూ రెండు కొత్త కృత్రిమ మేధ మోడళ్లను లాంచ్ చేసింది. %జు=చీ×జు 4.5, ఞ%1 అనే రెండు కొత్త రీజనింగ్ ఫోకస్డ్ మోడళ్లను తీసుకొచ్చినట్లు ఆదివారం తెలిపింది. అద్భుతమైన మల్టీమోడల్ సామర్థ్యంతో %జు=చీ×జు% 4.5 మోడల్‌ను తీసుకొచ్చినట్లు బైదూ తెలిపింది. అధునాతన భాషా సామర్థ్యాన్ని, ప్రతి విషయాన్ని అర్థం చేసుకొనే సత్తా, అద్భుతమైన మెమోరీ కలిగి ఉన్నాయని కంపెనీ




పేర్కొంది. అధిక ఐక్యూ కలిగిఉందని వెల్లడించింది. ఈ మల్టీమోడల్ ఏఐ సిస్టమ్‌లు టెక్స్ట్, వీడియో, ఇమేజెస్, ఆడియోతో సహా వివిధ రకాల డేటాను ప్రాసెస్ చేయగలవని తెలిపింది. ఇక ఎక్స్1 మోడల్‌కు సమర్థవంతమైన విషయాన్ని అవగాహన చేసుకొనే సత్తా, ప్రణాళికలు రచించే సామర్థ్యాల్ని కలిగి ఉంటుందని తెలిపింది. ఇది స్వయంప్రతిపత్తిగా ఉపయోగించే ఫస్ట్ డీప్ థింకింగ్ మోడళ్లలో ఒకటి అని బైదూ పేర్కొంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ఇప్పటికే పలు సంస్థలు తమ సత్తా చాటుతున్నాయి. చాట్‌బాట్ సేవలతో చాట్‌జీపీటీని సంచనలం సృష్టించింది. దీన్ని రూపొందించిన ఓపెన్‌ఏఐ సంస్థ అనతికాలంలోనే ప్రాచుర్యం పొందింది. తర్వాత మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, అమెజాన్ వంటి సంస్థలు ఏఐలోకి ఎంట్రీ ఇచ్చాయి. తాజాగా చైనాకు చెందిన స్టార్టప్ సంస్థ డీప్‌సీక్ ను తీసుకొచ్చిన ఈ రంగంలో గట్టి పోటీని నెలకొల్పింది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.85 | ₹ 3.87 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 82,200 (22 క్యారెట్లు) | ₹ 89,670 (24 క్యారెట్లు) |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,12,000

# అమెరికా మాంద్యం.. మనపై ప్రభావమెంత?

అమెరికాలో ఆర్థిక మాంద్యం రావొచ్చని స్వయానా ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. అక్కడి వాణిజ్య మంత్రి సైతం ట్రంప్ ఆర్థిక విధానాలను అమలు చేయడానికి, మాంద్యం వచ్చినా ఫర్వాలేదన్నట్లు మాట్లాడుతున్నారు.ఆర్థిక శాఖ మంత్రి అయితే, భవిష్యత్‌లో చెడును బయటకు పంపే కాలం రాబోతోందని పేర్కొంటున్నారు. ఏ దేశంలో అయినా ఆర్థిక మాంద్యం ఏ కారణంతో వచ్చినా, అందుకు మూల్యం చెల్లించాల్సిందేనని చరిత్ర చెబుతోంది.వరుసగా రెండు త్రైమాసికాల పాటు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ప్రతికూలంగా నమోదైతే ఆ దేశం మాంద్యంలో ఉందంటారు. జీడీపీతో పాటు నిరుద్యోగం, వ్యక్తిగత ఆదాయం, వినియోగదారు వ్యయాలు, పారిశ్రామిక ఉత్పత్తి వంటివి ఎక్కువ కాలం పాటు క్షీణించొచ్చని నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనమిక్ రీసెర్చ్ కమిటీ చెబుతోంది. కరోనా పరిణామాల్లో కేవలం 2 నెలల పాటే అమెరికాలో మాంద్యం ఏర్పడినా, త్వరగా పుంజుకుంది.అమెరికాలో మాంద్యం వచ్చే అవకాశాలు చాలా తక్కువ అని ఈ ఏడాది జనవరిలో భావించారు. నిరుద్యోగ రేటు తక్కువగా ఉండగా, అప్పట్లో వేతనాలు పెరిగాయి. అంటే వినియోగదార్లు ఖర్చు చేసే సామర్థ్యంలోనే ఉన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారాయి. అమెరికాలోకి దిగుమతి అవుతున్న ఇతర దేశాల ఉత్పత్తులపై భారీ స్థాయిలో ట్రంప్ సుంకాలు విధించడంతో, అక్కడి స్టాక్ మార్కెట్ సెప్టెంబరు నాటి కనిష్ఠ స్థాయిలకు పడిపోయింది. చైనాపై సుంకాలంటే అర్థం చేసుకోవచ్చు కానీ.. అమెరికాకు పొరుగున ఉండే మెక్సికో, కెనడాలపై సుంకం యుద్ధాలు ఎందుకు అని అక్కడి కంపెనీల నిర్వాహకులే ఆశ్చర్యపోతున్నారు. కరోనా సమయంలో షట్ డౌన్




అనంతరం ప్రభుత్వం నుంచి గట్టి మద్దతు లభించడంతో ఆర్థిక వృద్ధి బలంగా నమోదైంది. ఇపుడు మాంద్యం వస్తే, ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదేందుకు తగిన నిధుల బలం ఉండకపోవచ్చన్న ఆందోళనలు ఉన్నాయి.ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలను భారత్‌పైనా విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. అంటే అమెరికా ఉత్పత్తులపై భారత్ ఎంత సుంకం విధిస్తుందో, అదే తరహా భారత ఉత్పత్తులపై అమెరికా అంతే సుంకం విధించడం. చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకుందామని భారత్ ప్రయత్నిస్తున్నా, ప్రస్తుతానికి అనిశ్చితే నెలకొంది. టారిఫ్‌లపై నిర్ణయం తీసుకోవడానికి సెప్టెంబరు వరకు సమయం కోరుతోంది. అమెరికా టారిఫ్‌ల సంకటం వల్ల వర్ధమాన దేశాల స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు వైదొలగుతున్నారు. దీంతో మార్కెట్లు నష్టపోతున్నాయి. ఈ విషయంలో ఇతర దేశాల కంటే భారత్ పరిస్థితి కొంత మెరుగ్గానే ఉందని చెబుతున్నారు. దేశీయ కార్పొరేట్ కంపెనీల ఫలితాల్లో రికవరీ ఏర్పడితే, దేశీయ మదుపర్ల సెంటిమెంటు మెరుగుపడే అవకాశం ఉందని బ్రోకరేజీలు చెబుతున్నాయి. అమెరికాలో మాంద్యం వస్తే.. మనదేశంపై కొన్ని అంశాల్లో ప్రత్యక్షంగా, మరికొన్ని అంశాల్లో పరోక్షంగా ప్రభావం పడుతుందని విశ్లేషకులు అంటున్నారు.

# సరైన ప్రణాళికలు వేస్తే.. మీరే ఆర్థిక ఛాంపియన్!



క్రికెట్‌లో ఛాంపియన్ కావాలంటే ఏం చేయాలి. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లలో జట్టు సభ్యులు రాణించాలి. వీరికి సరైన దిశానిర్దేశం చేసే కెప్టెన్‌కు అన్ని విషయాలూ తెలిసి ఉండాలి.అలాగే వేర్వేరు విభాగాల్లో పెట్టుబడులు పెట్టే ఒక మదుపరి క్రికెట్ కెప్టెన్‌లా అన్నీ తెలుసుకుని ఉండాలి. అపుడే మీ పెట్టుబడులు లాభాలందిస్తాయ్.. మిమ్మల్ని 'ఆర్థిక ఛాంపియన్'ను చేస్తాయ్.ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో రోహిత్ సేన గెలుపుతో దేశం ఊగిపోయింది. ఆనందంతో సంబరాలు చేసుకుంది. క్రికెట్ అయినా.. ఆర్థికమైనా గెలుపు అంత సులువు కాదు. ఎన్నో ప్రణాళికలు వేయాల్సి ఉంటుంది. ఎంతో ఓపికతో ఎదురుచూడాల్సి ఉంటుంది. అపుడే క్రికెట్‌లో ఛాంపియన్.. జీవితంలో ఆర్థిక 'ఛాంపియన్' అవుతారు.గతవారం ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో వికెట్ కోల్పోకుండా వంద పరుగులు చేసిన జట్టు ఒక్కసారిగా కుదుపునకు గురైంది. వెంటవెంటనే మూడు వికెట్లు పోయాయి. సింగిల్స్ తీయడమూ కష్టమైంది. అటువంటి సమయంలో ఓపికతో శ్రేయస్, అక్షర్, రాహుల్, హార్దిక్‌లు బ్యాటింగ్ చేశారు. సరైన 'టైమింగ్' కోసం ఎదురుచూసి మరీ చక్కటి షాట్లతో విజయాన్ని అందించారు.కరోనా సమయంలో మార్కెట్ కుప్పకూలింది. మన భారత బ్యాటర్లలాగే టైమింగ్ తెలిసిన వినయ్ బ్లూచిప్ షేర్లలో రూ.లక్ష పెట్టాడు. అంతే ఓపిగ్గా ఎదురుచూశాడు. గత ఆగస్టు-సెప్టెంబరు మధ్య పీక్‌కు వెళ్లగానే భారీ లాభాలతో వాటిని అమ్మేశాడు. భవిష్యత్ లాభాల కోసం ఇపుడు మార్కెట్ పడ్డప్పుడల్లా కొనుగోలు చేస్తున్నాడు. ఇది అంత సులువుగా అలవడే ధోరణి కాదు. మార్కెట్‌పై పరిశోధన చేయడం ద్వారానే విజయాన్నందించే ఓపిక, టైమింగ్ తెలుస్తాయి. మన బ్యాటర్ల కఠోర శ్రమను గుర్తు చేసుకోండి. దుబాయ్‌లో పిచ్ సంగతిని తెలుసుకున్న మన కెప్టెన్ రోహిత్.. అందుకు తగ్గట్లుగా గేమ్‌ప్లాన్‌తో వచ్చాడు. అదనపు స్పిన్నర్లను తెచ్చుకున్నాడు. కోచ్ అండతో ప్రత్యర్థుల బలాబలాలను అవగాహన చేసుకుని మరీ మన జట్టుని అజేయంగా నిలిపాడు.విజయ్ కూడా అంతే. తన వద్ద పెట్టుబడులు పెట్టాల్సిన డబ్బు విషయంలో మంచి ప్లాన్‌తో ఉంటాడు. అంతర్జాతీయ, దేశీయ అనిశ్చితులు, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ఎప్పటికపుడు తన పెట్టుబడులను మళ్లిస్తుంటాడు. ట్రంప్ రాకకు ముందే విదేశీ మదుపర్లతో పాటు తన స్టాక్ పోర్ట్‌ఫోలియో తగ్గించేసి.. పసిడిపై పెట్టుబడులు పెట్టాడు. అక్కడ నష్టాలు రాకుండా చూసుకోవడంతో పాటు.. పసిడిలో లాభాలొచ్చేలా చేసుకున్నాడు. ఇవన్నీ నిపుణులతో(కోచ్) చర్చించే చేశాడు.మొన్నటి సెమీస్‌లో కోహ్లి వికెట్ల మధ్య 50కి పైగా సింగిల్సే తీశాడు. ఎందుకు? తన వికెట్ పడితే ఏమవుతుందో తనకు తెలుసు. అందుకే తను ఔట్ అయ్యే సమయానికి విజయాన్ని ఖరారు చేశాడు.విపుల్ కూడా కోహ్లి తరహాలోనే. తన పోర్ట్‌ఫోలియోను గమనిస్తూనే ఉంటాడు. ఈ బేర్ మార్కెట్లో నష్టభయం కలుగుతుందని అనిపించగానే.. స్టాప్ లాస్ ఆర్డర్లు పెట్టేశాడు. హెడ్జింగ్ వ్యూహాలు అమలు చేశాడు. తద్వారా నష్టాన్ని తగ్గించేసుకున్నాడు. తన నష్టాలకు భద్రత కల్పించడమే తన ప్రాధాన్యం అనుకున్న బుల్ రన్‌లో లాభాలు, బేర్‌లో భద్రతనూ అందించే 'ఇండెక్స్ లాంగ్ టర్మ్ స్ట్రాటజీ'ని అనుసరిస్తాడు.కోహ్లి వంటి అత్యుత్తమ ఆటగాడు కూడా ఎప్పటికపుడు ప్రాక్టీస్ చేస్తూ, ఫిట్‌నెస్ పెంచుకుంటూ తనను తాను మెరుగుపరచుకుంటూ వచ్చాడు. ఫామ్‌లో లేడంటూ వచ్చిన విమర్శలకు తన బ్యాట్‌తో సమాధానం చెప్పగలిగాడు. సాధనలో తప్పుల నుంచి నేర్చుకోవడంతోనే ఇది సాధ్యమైంది.వినోద్ కూడా అంతే. ఝున్‌ఝున్‌వాలా చెప్పినట్లు స్టాక్ మార్కెట్‌పై ఎప్పుడూ పరిశోధన చేస్తూనే ఉండేవాడు. కంపెనీల గురించి పూర్తిగా పరిశోధించాకే పెట్టుబడులు పెట్టేవాడు. రిటైల్ మదుపర్లు తమ తప్పుల నుంచే కాదు.. పక్కవాళ్ల తప్పుల నుంచీ నేర్చుకుంటారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా చేతుల్లో టెస్టు సిరీస్‌లు ఓడిపోయాక రోహిత్ సేన కుంగిపోలేదు. ఆత్మన్యూనతతోనే ఉండిఉంటే అవే జట్లను ఛాంపియన్స్ ట్రోఫీలో ఓడించగలిగేవాళ్లే కాదు. విజయాలను, ఓటములను ఒకేలా చూడగలిగేంత స్థితప్రజ్ఞత క్రికెటర్లకు అవసరం.విహాన్ కూడా భావోద్వేగాలను పూర్తిగా అదుపులో పెట్టుకుంటాడు.

# సుదీర్ఘం.. ఈ ప్రయాణం..



## ఎనిమిదిరోజుల పర్యటన కోసం వెళ్లి.. 9 నెలలు అంతరిక్షంలోనే..

## వ్యోమగామి సునీతా విలియమ్స్ పొందే 'అదనపు' ప్రయోజనాలు అంతంతే..

**జనంసాక్షి:**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఎనిమిది రోజుల పర్యటనకు వెళ్లిన సునీతా విలియమ్స్ బుచ్ విల్మోర్‌లు సుమారు తొమ్మిది నెలల అక్కడే గడపాల్సి వచ్చింది. చివరకు స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అక్కడకు వెళ్లడం, ఐఎస్ఎస్‌తో విజయవంతంగా అనుసంధానం కావడంతో.. ఆ ఇద్దరు భూమ్మీదకు వచ్చేందుకు మార్గం సుగమమైంది. అయితే, వ్యోమగాముల జీతభత్యాల గురించి కొంత సమాచారం తెలిసినప్పటికీ.. సుదీర్ఘ కాలం అంతరిక్షంలోనే ఉండిపోయినందుకు నాసా వీరికి ఏమైనా అదనంగా చెల్లిస్తుందా? అనే అంశం ఆసక్తికరంగా మారింది. అంతరిక్షంలో నిర్దేశిత సమయం కన్నా ఎక్కువ కాలం పనిచేసిన ఈ వ్యోమగాములకు అదనంగా ఎలాంటి చెల్లింపులు ఉండవని నాసా విశ్రాంత వ్యోమగామి క్యాడీ కోల్‌మన్ పేర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులు అయినందువల్ల.. అంతరిక్షంలో వారు పనిచేసిన కాలాన్ని భూమ్మీద సాధారణ పర్యటన చేసినట్లుగానే పరిగణిస్తారని చెప్పారు. సాధారణంగా వచ్చే జీతంతోపాటు ఐఎస్ఎస్‌లో ఆహారం, బస ఖర్చులను నాసా భరిస్తుందన్నారు. ఇటువంటి అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నప్పుడు మాత్రం అదనంగా రోజుకు నాలుగు డాలర్లు (సుమారు రూ.348) మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. 2010-11లో మిషన్ లో భాగంగా 159 రోజులపాటు ఐఎస్ఎస్‌లో ఉన్నానని, అందుకు మొత్తంగా 636 డాలర్లు మాత్రమే అదనంగా చెల్లించారన్నారు. ఈ లెక్కన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లకు తొమ్మిది నెలలకు గాను దాదాపు 1100 డాలర్లు (సుమారు రూ.లక్ష) మాత్రమే అదనంగా పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. నాసా ఉద్యోగులు.. అమెరికా ప్రభుత్వ ఉద్యోగులు పొందే జీతభత్యాలే పొందుతారు. వ్యోమగాములకు జనరల్ షెడ్యూల్ జీఎస్-13 నుంచి జీఎస్-15 కింద చెల్లింపులు ఉంటాయి. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు అత్యధిక గ్రేడ్ జీఎస్-15 గ్రేడ్ పే జీతం అందుకుంటున్నారు. దీని ప్రకారం.. వార్షిక వేతనం 1,24,133 డాలర్ల నుంచి 1,62,672 డాలర్ల (సుమారు రూ.1.08 కోట్ల నుంచి రూ.1.41కోట్లు) మధ్యన ఉంటుందని సమాచారం.ఇదిలాఉంటే, గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. అయితే, స్టార్‌లైనర్‌లో సమస్యలు తలెత్తడంతో వారిద్దరూ లేకుండానే అది భూమిపైకి చేరింది. దీంతో వారిని తీసుకువచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ పలు అవాంతరాలు ఎదురయ్యాయి.

# జాతీయం అంతర్జాతీయం

## కులం గురించి మాట్లాడితే సహించేదిలేదు

### కేంద్ర మంత్రి గడ్కరీ హెచ్చరిక



న్యూఢిల్లీ(జనంసాక్షి):కుల వివక్షపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా దీని గురించి మాట్లాడితే.. ఊరుకోనని స్పష్టం చేశారు.కుల మతాలు, భాష తదితరాల ఆధారంగా సమాజంలో ఎవరిపైనా వివక్ష చూపరాదని నాగ్‌పుర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అన్నారు. దేశాభివృద్ధి, సమాజ వికాసానికి విద్యే అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు."ఎవరూ కులం, మతం, భాష ఆధారంగా గొప్ప వ్యక్తి కాలేరు. వారికి ఉన్న గుణాలను బట్టే గొప్పవారవుతారని విశ్వసిస్తాను. అందుకే.. ఎవరిపైనా కులం ఆధారంగా వివక్ష ప్రదర్శించొద్దు. నేను రాజకీయాల్లో ఉన్నా. నా చుట్టూ చాలా విషయాలు జరుగుతుంటాయి. కానీ, నేను మాత్రం నా దారిలోనే నడుస్తాను. ఎవరైనా నాకు ఓటేయాలనుకుంటే వేయొచ్చు. వద్దనుకొనే స్వేచ్ఛ కూడా వారికి ఉంటుంది. నా తీరు గురించి మిత్రులు అడుగుతుంటారు. అయితే.. ఎన్నికల్లో ఓడినంత మాత్రాన సర్వం కోల్పోయినట్లు కాదని చెబుతుంటా. విలువల విషయంలో మాత్రం రాజీపడను" అని గడ్కరీ తెలిపారు.సమాజంలో విద్యను ప్రోత్సహించేందుకు గతంలో తాను ఓ మైనారిటీ విద్యాసంస్థకు ఇంజినీరింగ్ కళాశాల మంజూరయ్యేలా చొరవ చూపిన విషయాన్ని ఈ సందర్భంగా గడ్కరీ గుర్తుచేసుకున్నారు. ఈ విషయంలో తనను అనేక మంది ప్రశ్నించారని.. కానీ, చదువు అత్యంత అవసరమైనవారు మైనారిటీలేనన్నారు. "ఒక వ్యక్తి కులమతాలు, భాష, లింగ వివక్షకు అతీతంగా ఎదిగినప్పుడే.. గొప్పవారు కాగలరు" అని మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన మాటలు అందరికీ స్ఫూర్తిదాయకమని గడ్కరీ అన్నారు.

## లష్కరే తోయిబా మిలిటెంట్ మృతి

**జనంసాక్షి:**పాకిస్థాన్ కేంద్రంగా జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాది అబు ఖతాల్ హతమయ్యాడు. శనివారం రాత్రి పాకిస్థాన్‌లో అతడిని చంపినట్లు సమాచారం. ఉగ్రవాద సంస్థలో కీలక వ్యక్తిగా ఖతాల్ ఉన్నాడు. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న పలు దాడుల్లో ఇతడి హస్తం ఉంది.అబు ఖతాల్ అసలు పేరు జియా-ఉర్-రెహ్మాన్. శనివారం రాత్రి 7 గంటల సమయంలో తన భద్రతా సిబ్బందితో కలిసి ప్రయాణిస్తుండగా.. గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. 15-20 రౌండ్ల ఫైరింగ్ చేయడంతో.. ఖతాల్‌తో సహా సిబ్బందిలో ఒకరు మృతి చెందారు. మరొకరికి బుల్లెట్ గాయాలయ్యాయి. జీలం ప్రాంతంలో దీనా పంజాబ్ యూనివర్శిటీ సమీపంలో ఈ దాడి జరిగింది. 26/11 ముంబయి దాడులకు సూత్రధారి అయిన హాఫీజ్ సయీద్‌కు ఖతాల్ సన్నిహితుడు. జమ్మూకశ్మీర్‌లోని రియాసీలో యాత్రికుల బస్సుపై జరిగిన ఉగ్రదాడిలో ఖాతల్ కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. అంతేకాక.. 2023 రజౌరీలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు సంబంధించి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఛార్జిషీట్‌లో ఇతడి పేరు కూడా ఉంది. వీరంతా సాధారణ పౌరులు, భద్రతా సిబ్బందే లక్ష్యంగా పలు దాడులు చేశారు. ఈ దాడుల్లో ఇద్దరు చిన్నారులతో సహా ఏడుగురు మృతి చెందగా.. అనేక మంది గాయపడ్డారు.



## రూ.75కోట్ల డ్రగ్స్ స్మగ్లింగ్..

### బెంగళూరు, ముంబయికి 59 ట్రిప్పులు ఇద్దరు విదేశీ మహిళల అరెస్టు..



**బెంగళూరు,జనంసాక్షి:** కర్ణాటకలో భారీగా మాదకద్రవ్యాలను పోలీసులు సీజ్ చేశారు. డ్రగ్స్ అక్రమరవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు విదేశీ మహిళలను అరెస్టు చేశారు.బెంగళూరు విమానాశ్రయంలో వీరి నుంచి రూ.75 కోట్ల విలువైన 37 కిలోల మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మహిళలను నైజీరియాకు చెందిన బాంబా ఫాంటా (31), అబిగైల్ అడోనిస్ (30)గా గుర్తించారు. దిల్లీ నుంచి ఎండీఎంఏను ట్రాలీ బ్యాగుల్లో తరలిస్తుండగా వీరిని అదుపులోకి తీసుకున్నట్లు మంగళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ మీడియాకు వెల్లడించారు. అలాగే, వీరి నుంచి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్టులతో పాటు రూ.18వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.వీరిద్దరూ దిల్లీలో నివాసం ఉంటూ దేశ వ్యాప్తంగా డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లుగా పోలీసులు గుర్తించారు. విమానాల్లో ప్రయాణిస్తూ డ్రగ్స్‌ను పలు ప్రాంతాలకు రవాణా చేస్తున్నారని.. ఏడాది కాలంలో ముంబయికి 37 సార్లు, బెంగళూరుకు 22సార్లు విమాన ప్రయాణాలు చేసినట్లు పోలీసులు వివరించారు. 2020లో ఫాంటా అనే మహిళ బిజినెస్ వీసాపై భారత్‌కు రాగా.. 2016 నుంచే అడోనిస్ భారత్‌లో ఉంటున్నట్లు తెలిపారు. గత రెండేళ్లుగా వీరిద్దరూ డ్రగ్స్ ముఠాలో భాగస్వాములయ్యారని అగర్వాల్ తెలిపారు.ఆరు నెలల క్రితం మంగళూరులో 15 గ్రాముల ఎమ్‌డీఎమ్‌ఏతో హైదర్ అలీ అనే వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. అదే విధంగా అంతకు ముందుకు బెంగళూరులో మరో వ్యక్తి ఆరు కిలోల ఎమ్‌డీఎమ్‌ఏతో అధికారుల చేతికి చిక్కాడు. దీనిలో భాగమైన మిగిలిన వారిని కూడా గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించారు.

### తల్లిదండ్రుల ఒత్తిడితో ఇష్టలేని కోర్సులోకి..

## విద్యార్థినికి కేంద్రమంత్రి ఫోన్ కాల్!

**జనంసాక్షి:**కేవలం ఒక్క మార్కు తక్కువగా వచ్చిందన్న కారణంతో తల్లిదండ్రుల ఒత్తిడి మేరకు ఇష్టమైన సైన్స్ కోర్సును వదిలేసి ఆర్ట్స్‌లో చేరింది ఓ విద్యార్థిని. తన సోదరుల చదువు విషయంలో మాత్రం కన్నవారు ఇలాంటి ఆంక్షలేమీ పెట్టలేదంటూ.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కన్నీటిపర్యంతమైంది. ఈ విషయం కాస్త కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు. 11వ తరగతి చదువుతున్న ఆ బాలికకు ఫోన్ చేసి.. సైన్స్ కోర్సులో చేర్పిస్తానంటూ భరోసా కల్పించారు. బిహార్‌లోని దానాపుర్‌కు చెందిన ఖుష్బూ అనే విద్యార్థిని కథ ఇది..!సంబంధిత ఇంటర్వ్యూలో ఖుష్బూ వెల్లడించిన వివరాల ప్రకారం.. 10వ తరగతి పరీక్షల్లో 500కు 400 మార్కులు తెచ్చుకోవాలని ఆమె తల్లిదండ్రులు చెప్పారు. అయితే, 399 మార్కులు వచ్చాయి. దీంతో తనను సైన్స్ కోర్సు తీసుకోనీయకుండా, ఆర్ట్స్‌లో చేర్పించారంటూ ఖుష్బూ వాపోయింది. ఇంట్లో తనపట్ల ఎంతో పక్షపాతం చూపుతారని ఆరోపించింది. తన సోదరులకు సైన్స్ చదివే అవకాశం లభించిందని.. తాను మాత్రం కేవలం ఒక్క మార్కుతో ఇష్టమైన కోర్సుకు దూరమైనట్లు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఇంటర్వ్యూ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది.ఈ క్రమంలోనే అనూహ్యంగా ఖుష్బూకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. సైన్స్ విభాగంలో అడ్మిషన్ గురించి దానాపూర్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు ఆమెకు చెప్పారు. "నచ్చిన సబ్జెక్టు చదువుకునేందుకు.. ప్రధాని మోదీ, సీఎం నీతీశ్ కుమార్ ప్రభుత్వాలు మీకు అండగా ఉన్నాయి. ఈ విషయమై నేను ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడాను. 'నీట్'కు కూడా ప్రిపేర్ అవ్వండి. డాక్టర్ కావాలనే మీ కలను నెరవేర్చుకోండి" అని కేంద్రమంత్రి ప్రధాన్ ఖుష్బూకు హామీ ఇవ్వడం విశేషం.

## అంతుచిక్కని సుదీక్ష కోణంకి ఆచూకీ

### సముద్రం వద్ద లభ్యమైన దుస్తులు నీటిలో మునిగిపోయిందా..?

**జనంసాక్షి:**డొమినికన్ రిపబ్లిక్‌లో అదృశ్యమైన భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి కేసు మిస్టరీగా మారింది. తన ఆచూకీ కోసం పోలీసులు గాలింపు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఆమె దుస్తులు బీచ్ వద్దనున్న లాంజ్ కుర్చీలో ఉన్నట్లు కొన్ని దృశ్యాలు తాజాగా బయటకొచ్చినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి.సుదీక్ష దుస్తులు కొన్ని మట్టిలో కూరుపోయినట్లు గుర్తించారు. ఆమె నీటిలోకి వెళ్లే ముందు వాటిని అక్కడ వదిలి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఆమె చివరి సారిగా ధరించిన దుస్తులు ప్రస్తుతం వీటితో సరిపోలాయి. కాగా.. వర్జీనియాకు చెందిన 20 ఏళ్ల సుదీక్ష కోణంకి ఇటీవల మరో ఐదుగురు అమ్మాయిలతో కలిసి డొమినికన్ రిపబ్లిక్‌లోని ప్రముఖ పర్యటక పట్టణమైన ప్యూంటా కానా ప్రాంతానికి వెకేషన్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. మార్చి 6వ తేదీన స్థానికంగా ఉన్న రియూ రిపబ్లికా రిసార్ట్ బీచ్ వద్ద చివరిసారిగా కన్పించింది. ఆ తర్వాత ఆమె గదికి తిరిగి రాకపోవడంతో స్నేహితులు పోలీసులను సంప్రదించారు. నాటి నుంచి ఆమె కోసం గాలిస్తున్నారు.సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా.. మార్చి 6వ తేదీ తెల్లవారుజామున 3 గంటల వరకు సుదీక్ష ఆమె స్నేహితులతో కలిసి రిసార్ట్‌లో పార్టీ చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత ఆమె ఐయోవాకు చెందిన 24 ఏళ్ల టూరిస్టు జాషువా స్టీవెన్ రిబెతో కలిసి బీచ్‌కు వెళ్లినట్లు తేలింది. దీంతో పోలీసులు అతడిని ప్రశ్నించగా.. పొంతన లేని సమాధానాలు చెబుతున్నాడు. తమ కుమార్తెను ఎవరైనా కిడ్నాప్ చేసి ఉంటారని సుదీక్ష తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ కోణంలో కూడా దర్యాప్తు చేపట్టాలని పోలీసులను అభ్యర్థించారు. ఈ క్రమంలోనే ఆమె దుస్తులు బీచ్ వద్ద కనిపించాయి.

# మత్స్యకారుల సంక్షేమం కోసం
# రాబోయే బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించాలి

**మత్స్యకారులకు 5000 పింఛన్ ఇవ్వాలి**

**టిఎంకెఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ**

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 16 (జనంసాక్షి)**



మత్స్యకారుల సంక్షేపం కోసం రాబోయే బడ్జెట్లో 5 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని ,మత్స్య కారులకు 5000 పింఛన్ ఇవ్వాలని టిఎంకెఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ పేర్కొన్నారు .ఆదివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ మత్స్యకారులు మచ్చ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బోడెంకి మహేష్ అధ్యక్షతన మంచిర్యాల జిల్లా ముఖ్యబాద్యుల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లేలా బాలకృష్ణ హాజరై మాట్లాడుతూ .... గత ప్రభుత్వ పాలనలో , ఈ ప్రభుత్వం పాలనలో మత్స్యకారుల అభివృద్ధి లేదని గత ప్రభుత్వంలో మిషన్ కాకతీయ, ఉచిత చేప పిల్లల్లో కోట్ల అవినీతి జరిగిందని మత్స్యకారులకు రావలసిన ప్రభుత్వం నిధులు మిషన్ కాకతీయ,చాప పిల్లల వల్ల కాంట్రాక్టర్లు అభివృద్ధి అయ్యారని విమర్శించారు . మత్స్యకారుల అభివృద్ధి కాలేదని , ఈ ప్రభుత్వ పాలనలో ఉచిత చాప పిల్లలు కూడా ఇవ్వలేదని , ఉచిత చాప పిల్లలకు బదులు సొసైటీ అకౌంట్లు డబ్బులు వేస్తే నాణ్యమైన చాప పిల్లలు కొనుక్కొని మత్స్యకారుల అభివృద్ధి జరుగుతుందని కోరారు . రాబోయే బడ్జెట్లో 5000 కోట్ల రూపాయలు కేటాయించి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలని, 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు 5 వేల పింఛన్ ఇవ్వాలని అన్నారు. అనంతరం మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ .. మత్స మహిళా సొసైటీలకు పది లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి . పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మండల జిల్లా కేంద్రాల్లో మచ్చ మార్కెట్లు నిర్మించాలని అన్నారు. మత్స్యకారులకు విద్య వైద్య రంగాల్లో అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడంకి మహేష్, మండే ప్రమీల, తుమ్మ రేణుక, రమాదేవి, పద్మ, పానెం రాజన్న, గగ్గూరు రాజేష్, శ్రీనివాస్,మహేష్,గుమ్ముల శ్రీనివాస్, ఆశన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రీడింగ్ చక్కర్స్ ఉద్యోగుల వేతనాలు అందించరూ..!

**పెండింగ్ లో ఉన్న 12 నెలల వేతనాలు**

**ఇబ్బందులు పడుతున్న బ్రీడింగ్ చక్కర్స్ ఉద్యోగులు**

**వెంటనే వేతనాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు...**

**ఆదేశాలను బేఖాతర్ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి...**

**చెన్నారావుపేట, మార్చి 16 (జనం సాక్షి)**



12 నెలలుగా పెండింగ్ లో ఉన్న బ్రీడింగ్ చక్కర్స్ ఉద్యోగుల వేతనాలు అందక పోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద బ్రీడింగ్ చక్కర్స్ గా పనిచేసిన ఉద్యోగుల వేతనాలను వెంటనే అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావుకు ఆదేశాలను సైతం జారీ చేశారు. వేతనాలను అందించకుండా ఆమె ఆదేశాలను బేఖాతర్ చేశారనే ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. గ్రామాలలో సీజనల్ (డెంగ్యూ, మలేరియా) సర్వే, స్ప్రే చేయడానికి బ్రీడింగ్ చక్కర్స్ ఉద్యోగులుగా గత 6 సంవత్సరాల క్రితం అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ జిల్లాలో 10 మందిని నియమించింది. వీరు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధుల పై సర్వే నిర్వహిస్తూ తీమో పాస్ ఫైరి త్రిమ్ మందును స్ప్రే చేయించాల్సి ఉంటుంది. ఒక్కొక్కరికి ప్రతినెల రూ. 10 వేల వేతనం చెల్లించింది. కాని 2022వ సంవత్సరంలో జులై నుండి డిసెంబర్ వరకు 6 నెలలు, 2023 వ సంవత్సరంలో జులై నుండి డిసెంబర్ వరకు 6 నెలలు మొత్తం 12 నెలల వేతనాలు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున 12 నెలలకు సంబంధించిన రూ.1 లక్ష 20 వేలు అందించాల్సి ఉంది. కాని ఇప్పటివరకు వేతనాలను చెల్లించలేదు. దీంతో గ్రామాలలోని ప్రజలను సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా పై అవగాహన కల్పిస్తూ తీమో పాస్ ఫైరి త్రిమ్ మందును స్ప్రే చేయిస్తూ విధులను నిర్వర్తించినా నెలనెలకు సంబంధించిన వేతనాలు అందించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో బ్రీడింగ్ చక్కర్స్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని రూ. 2 కోట్ల 60 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విషయం పై ఈనెల మార్చి 3 వ తేదీన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదను ప్రజావాణిలో కలిసి తమ పెండింగ్ లో ఉన్న వేతనాలను అందించాలని బ్రీడింగ్ చక్కర్స్ ఉద్యోగులు తమ గోడును వెల్లబోసుకున్నారు. అలాగే ఆమెకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె వెంటనే పెండింగ్ లో ఉన్న బ్రీడింగ్ చక్కర్స్ ఉద్యోగుల వేతనాలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావుకు ఆదేశాలను జారీ చేశారు. రెండు వారాలు గడుస్తున్నా ఇప్పటివరకు వారికి వేతనాలను అందించలేదు. మార్చి 31వ తేదీ గడిస్తే నిధులు ల్యాప్స్ అయ్యే అవకాశం ఉందని వెంటనే పెండింగ్ లో ఉన్న 12 నెలలకు సంబంధించిన వేతనాలను అందించి తమను ఆదుకోవాలని బ్రీడింగ్ చక్కర్స్ ఉద్యోగులు వేడుకుంటున్నారు.

**పెండింగ్ వేతనాలను వెంటనే అందించాలి : భూక్య శ్రీనివాస్ నాయక్, బ్రీడింగ్ చక్కర్స్ ఉద్యోగి**

పెండింగ్ లో ఉన్న 12 నెలలకు సంబంధించిన వేతనాలను వెంటనే అందించాలి. నేను నర్సంపేట మండలంలోని బాంజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో బ్రీడింగ్ చక్కర్స్ ఉద్యోగిగా విధులను నిర్వర్తించాను. 2022వ సంవత్సరంలో జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలలు, 2023వ సంవత్సరంలో జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పాటు జీతం పెండింగ్ లో ఉంది. 12 నెలలకు సంబంధించిన రూ.1 లక్ష 20 వేలు రావాల్సి ఉంది. జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించుకుంటే వెంటనే వేతనాలు చెల్లించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. రెండు వారాలు గడుస్తున్న ఇప్పటివరకు వేతనాలను అందించలేదు. వెంటనే వేతనాలను అందించి ఆదుకోవాలి.

# నైతికతలేని జర్నలిజం విశ్వసనీయత కోల్పోతుంది

**మహిళలు మానసిక స్థైర్యంతో ముందుకెళ్లాలి**

**టిడబ్లూజేఎఫ్ - హెచ్ యుజే ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం**

**హైదరాబాద్, మార్చి 16 (జనంసాక్షి)**



నైతికతలేని జర్నలిజం విశ్వసనీయత కోల్పోతుందని ఎన్టీటివి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమా సుధీర్ అన్నారు. ఇంటిలో గృహిణిగా ఇంటి పనులలో భాగస్వామ్యం వహిస్తూనే బాధ్యతాయుతమైన జర్నలిస్టుగా మహిళలు అనునిత్యం వొత్తిడి తో పని చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్లూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యుజే) సంయుక్త నిర్వహణలో ఆదివారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జర్నలిజం– మహిళలు– సవాళ్ళు అనే అంశం పై జరిగిన సెమినార్ లో పలువురు సీనియర్ మహిళా జర్నలిస్టులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమా సుధీర్ మాట్లాడుతూ , ప్రతి మహిళా జర్నలిస్టు ఎందరో కథలను చూపటం లేదా రాయటం చేస్తూ వుంటారని కథ అంటే వాస్తవానికి దగ్గరగా చెప్పటం అని అన్నారు. మహిళా జర్నలిస్టుల వారి వారి స్వానుభవాలను చెబితే జర్నలిజం లోకి కొత్తగా వచ్చే మహిళలకి ప్రేరణ గా వుంటుందని చెప్పారు. జర్నలిజం సులువు కాదనీ మహిళలకు మరింత కష్టం అని అన్నారు. పురుషాధిక్య రంగంలో నాయకత్వ స్థాయి కి ఎదగడం అంత సులువు కాదని చెబుతూ స్వీయ అనుభవాలను వివ రించారు . ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యాలను ప్రస్తావిస్తూ జర్నలిస్ట్ లకు ప్రత్యేక హక్కులు అంటూ ఏవీ లేవని అన్నారు . హద్దులు మించిన వ్యాఖ్యానాలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నాయని ఇది జర్నలిజం రంగంను దిగజారుస్తుందన్నారు. నైతికత లేని జర్నలిజం విశ్వసనీయత కోల్పోతుంది అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టు స్వేచ్ఛ మాట్లాడుతూ, జర్నలిజం రంగం ఎంచుకొనే మహిళలు మానసిక స్థైర్యంతో వుండాలని అన్నారు. ఇతర ఉద్యోగాలు మాదిరి జర్నలిజం కాదని, పలు సంస్థల్లో కనీస సౌకర్యాలు వుండవని చెప్పారు. అందువల్ల మహిళలు జర్నలిజంలోకి ఎక్కువగా రావటం లేదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తికీ భావ స్వేచ్ఛ వుందనీ, అందుకనే సామాజిక మాధ్యమాల్లో ఎవరి ఆలోచనలుతో వారు ప్రచారం చేస్తున్నారని తెలిపారు.
ఇండిపెండెంట్ జర్నలిస్టు తులసీ చంద్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో మహిళలపై వస్తున్న ట్రోలింగ్స్ ఎదుర్కోవటం కష్టంగా మారిందని చెప్పారు. ప్రజా సమస్యలపై నిత్యం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో అన్ని విభాగాల్లో ప్రావీణ్యత సాధించాలని మహిళా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమా మాట్లాడుతూ.. మహిళా జర్నలిస్టులపై పని ఒత్తిడి పెరుగుతోందన్నారు. జర్నలిజంలో వస్తున్న మార్పులకనుగుణంగా జర్నలిస్టులు అప్ డేట్ కావాలన్నారు. సభాధ్యక్షత వహించిన ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు రాధిక మాట్లాడుతూ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా లో మహిళలు లీడర్ గా ఎదిగటం చాలా అరుదు అన్నారు. ఎన్నో సవాళ్ళను ఇంట బయటా ఎదుర్కోవటంతో మహిళా జర్నలిస్టులు తీవ్ర వొత్తిడికి గురవుతున్నారని వివరించారు. సమన్వయ కర్త నాగవాణీ స్వాగతం పలుకుతూ ఫెడరేషన్ సాధించిన విజయాలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు సురేఖ (ఇండియన్ టివి),వాణీ పుష్ప (వార్త) , కే లలిత (నవ తెలంగాణ), దివ్య (ఆంధ్ర జ్యోతి), నవీన (10టివి), భువన (ఎన్ టివి), సన్మానం చేశారు. కార్యక్రమానికి సమన్వయకర్తలుగా నాగ వాణి, మణిమాల, విజయ,రోజారాణి వ్యవహరించారు.
ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య. బి బసవ పున్నయ్య, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, రఘు, రాజశేఖర్, హెచ్ యు జే కార్యదర్శి బి జగదీశ్వర్, మహిళా జర్నలిస్టులు హాజరయ్యారు.

# జామిలి ఎన్నికలు దేశాభివృద్ధికి దోహదపడతాయి

**భాజాపా జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్**

**నిర్మల్ బ్యూరో, మార్చ్16, (జనంసాక్షి),**



జమిలి ఎన్నికలు ఎన్నికల ఖర్చులు తగ్గించి దేశాభివృద్ధికి దోహదపడుతాయని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఒకేదేశం-ఒకేఎన్నిక అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ తరచూ ఎన్నికల జరపడం వల్ల దేశ ప్రజలపై ఆర్థిక భారం అధికమవుతుందని,అందుకే దేశంలో ఒకేసారి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జమిలి నిర్వహించాలని ప్రత్యేక కమిటీ వేశరన్నారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 1.35 లక్షల వ్యయం అయిందని, ఒక్కో ఓటరు పై 1400 రూ,, చొప్పున ఖర్చు అయ్యిందని తెలిపారు. అందుకే ప్రధాని జమిలి ఎన్నికలకు అడుగులు వేస్తున్నారని అన్నారు. దీనిపై బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కన్వీనర్ అచ్యుత్ రావ్,కొకన్వీనర్ వై చిన్నారెడ్డి, నాయకులు రావుల రాంనాథ్,సతీష్ రావ్,పడిపల్లి గంగాధర్, ఆశోక్,సాయినాథ్,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 20 లక్షల గ్రాట్యూటీ చెల్లించాలి

**బెల్లంపల్లి, మార్చి 16, (జనంసాక్షి )**



సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 20 లక్షల గ్రాట్యూటీ చెల్లించాలని టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సాంగ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని టీఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనవరి 2017 నుంచి జనవరి 2018 మధ్య రిటైర్డ్ అయిన సింగరేణి కార్మికులకు 20 లక్షల గ్రాట్యూటీ చెల్లించాలని కోర్టు తీర్పు ఉన్నప్పటికీ చెల్లించడం లేదన్నారు. గ్రాట్యూటీ విషయమైన లేబర్ కమిషనర్, సింగరేణి సీఎండీ దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం రాలేదని అన్నారు. గుర్తింపు సంఘం నాయకులు ఈ విషయమై యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి 20 లక్షల గ్రాట్యూటీ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనట్లయితే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో టీఎన్టీయూసీ నాయకులు ఎండి సుభాన్, బి కొమరయ్య, కట్ల రాజయ్య, గైన తిరుపతి, బొల్లు మల్లయ్య, సిహెచ్ రమేష్, బొల్లు సత్యనారాయణ, దాగం పోశం, మాదాసి గోపాల్, ఓదేలు, పుల్లూరి పోశం, కుమార్, రాజయ్య, అస్గర్ భాష, నర్సింగ్, ఆవాల మధుసూదన్ రెడ్డి, ఎండి సులేమాన్, శంకర్ పాల్గొన్నారు.

# కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మహాజనసభలో ఫలు తీర్మానాలు




**గడ్డం విలాస్ రెడ్డి చైర్మన్ అధ్యక్షతన సమావేశం.**

**కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి) :**

ఆదివారం రోజు కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మహాజనసభ రెవిన్యూ గార్డెన్ లో గడ్డం విలాస్ రెడ్డి చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు పలు సూచనలు చేసినారు. అనంతరం పలు తీర్మానాలు చేయడం తోపాటు సభ్యులు ఎవరైనా యాక్సిడెంట్లుగా చనిపోయినట్లయితే రెండు లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం ఇచ్చుటకు తీర్మానం, సభ్యులకు రెండు సంవత్సరాల డివిడెంట్ ఇచ్చుటకు తీర్మానం, బ్యాంకు పరిధిని 20 కిలోమీటర్ల వరకు పెంచుతూ తీర్మానం చేయడం జరిగింది. హుస్నాబాద్, చొప్పదండిలో బ్రాంచ్ లు ఏర్పాటు చేయుటకు తీర్మానంలో ఆమోదించినారు. బ్యాంకు నిర్వాణకై కావలసిన వాటిపై చర్చించి ఎజెండా అంశములను ఆమోదించినారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మడుపుమోహన్, ముక్క భాస్కర్, బొమ్మరాతి సాయి కృష్ణ, ముద్రసాని క్రాంతి, రేగొండ సందీప్, మూల లక్ష్మీ, రవీందర్, ఏ విద్యాసాగర్, ఈ లక్ష్మణ్ రాజు, మహమ్మద్ సమయుద్దిన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్కారాజు, గంజి అంజయ్య, బ్యాంకు ముఖ్య నిర్వహణ అధికారి నునుగొండ శ్రీనివాస్, జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ ఎలుక సుధాకర్, సభ్యులు ముప్పిడి సునీల్, ఆది మల్లేశం, కల్యాణపు ఆగయ్య, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందుకు అసదుద్దీన్ ఒవైసీకి ఆహ్వానం

**కరీంనగర్ మార్చి 16:**



ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ని హైదరాబాద్ దారుస్సలామ్ లో, ఆదివారం ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా త్వరలో కరీంనగర్ పట్టణంలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే దావాతే ఇఫ్తార్ విందుకు హాజరుకావాలని గులాం అహ్మద్ హుస్సేన్ ఆహ్వానించారు. దీంతోపాటు రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన కరీంనగర్ పట్టణానికి సంబంధించి సమకాలిన, రాజకీయ, సామాజిక అంశాలను, నగరంతోపాటు వెళ్లిన గ్రామాల్లో పార్టీ నిర్మాణం పార్టీ పటిష్టత బలోపేతం వంటి అంతర్గత విషయాలను ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లారు.

# ఆటో ప్రమాద బాధితులకి పరామర్శ

**కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి) :**



సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లివైపు విద్యార్థులతో వెళుతున్న ఆటో రోడ్డుపై నిలిపి ఉన్న ఓ లారీని ఢీకొన్న సంఘటనలో సుల్తానాబాద్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వల్పంగా గాయపడగా ఆదివారం కరీంనగర్ పట్టణంలోని అపోలో ఆస్పత్రి , ఆదిత్య హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కిషోర్, ఆదిత్య లను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ , కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పరామర్శించారు. ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

# ఆటోలో ఎక్కించుకొని బంగారం దోపిడీ

**నిజాంసాగర్, మార్చి 16 (జనంసాక్షి)**

ఆటోలో ఎక్కించుకొని దారి మధ్యలో ఆపి వెండి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన ఘటన నిజాంసాగర్ మండలంలో చోటుచేసుకుంది. నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం కల్లేరు మండలం మార్ది గ్రామానికి చెందిన మ్యాతరి భూమవ్వ అచ్చంపేట గ్రామానికి తన కూతురు ఇంటికి వెళ్లడానికి బస్టాండు వద్ద వేచి చూస్తుండగా ఒక ఆటో డ్రైవర్ ఒక మహిళ ఆటోలో దిగబెడతానని నమ్మించి తీసుకెళ్తూ మార్గమధ్యంలో ఆపి రెండు తులాల బంగారం, 20 తులాల వెండి ఆభరణాలను దోచుకెళ్లినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ కుమార్ తెలిపారు.

# భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత

**నడికూడ, మార్చి 16 (జనం సాక్షి)**




పరకాల డివిజన్ పరిధిలో పోలీసులు ఆదివారం రోజున భారీగా పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. పరకాల సీఐ వి. క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం డివిజన్ పరిధిలోని నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో సిబ్బంది ఆదివారం రోజున పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో చర్లపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి శ్రీధర్, ఐలయ్య లు తమ అశోక్ లేలాండ్ వాహనంలో పౌరసరఫల శాఖ పంపిణీ చేసిన సుమారు 45 బస్తాల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. పెట్రోలింగ్ వాహనాన్ని చూసి పారిపోతుండగా నిందితులను పట్టుకొని విచారించగా చుట్టుపక్కల గ్రామాలలో బియ్యాన్ని తక్కువ ధరకు కొని, దూరప్రాంతాలు మహారాష్ట్ర కు తరలించి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిపారు. పట్టుకున్న బియ్యం విలువ సుమారు 1,04,000 వేల రూపాయలు విలువ ఉంటుందని పోలీసులు వెల్లడించారు. పట్టుకున్న బియ్యం, వాహనంతో పాటు జప్తు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ శివకృష్ణ, పోలీస్ సిబ్బంది దయాకర్, రాజయ్య, రమేష్ లను సిఐ క్రాంతి కుమార్ అభినందించారు.

# బ్యాంకు పరిధిని పెంచుతూ తీర్మానం

**కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మహాజనసభ**

**కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి) :**





ఆదివారం రోజు కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మహాజనసభ రెవిన్యూ గార్డెన్ లో గడ్డం విలాస్ రెడ్డి చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు పలు సూచనలు చేసినారు. అనంతరం పలు తీర్మానాలు చేయడం తో పాటు సభ్యులు ఎవరైనా యాక్సిడెంట్లుగా చనిపోయినట్లయితే రెండు లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం ఇచ్చుటకు తీర్మానం, సభ్యులకు రెండు సంవత్సరాల డివిడెంట్ ఇచ్చుటకు తీర్మానం, బ్యాంకు పరిధిని 20 కిలోమీటర్ల వరకు పెంచుతూ తీర్మానం చేయడం జరిగింది. హుస్నాబాద్, చొప్పదండిలో బ్రాంచ్ లు ఏర్పాటు చేయుటకు తీర్మానంలో ఆమోదించినారు. బ్యాంకు నిర్వాణకై కావలసిన వాటిపై చర్చించి ఎజెండా అంశములను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మడుపుమోహన్, ముక్క భాస్కర్, బొమ్మరాతి సాయి కృష్ణ, ముద్రసాని క్రాంతి, రేగొండ సందీప్, మూల లక్ష్మీ, రవీందర్, ఏ విద్యాసాగర్, ఈ లక్ష్మణ్ రాజు, మహమ్మద్ సమయుద్దిన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్కారాజు, గంజి అంజయ్య, బ్యాంకు ముఖ్య నిర్వహణ అధికారి నునుగొండ శ్రీనివాస్, జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ ఎలుక సుధాకర్, సభ్యులు ముప్పిడి సునీల్, ఆది మల్లేశం, కల్యాణపు ఆగయ్య, రామచంద్రం పాల్గొన్నారు

# వరల్డ్ ఛాంపియన్‌కు షాక్



### ఆస్ట్రేలియన్ గ్రాండ్ ప్రిక్స్‌లో సంచలనం..

ఫార్ములా 1 రేసింగ్ అనగానే ఈ తరం వారికి రెండే పేర్లే గుర్తుకొస్తాయి. అదే లూయిస్ హామిల్టన్, మ్యాక్స్ వెర్‌స్టాపెన్. గత దశాబ్ద కాలం రేసింగ్‌లో ఈ ఇద్దరిదే హవా నడిచింది. 2014 నుంచి 2020 వరకు వరుసగా 7 సార్లు చాంపియన్‌గా నిలిచాడు హామిల్టన్. అయితే 2021 లో రివ్వున దూసుకొచ్చిన వెర్‌స్టాపెన్ వరుసగా తిరుగులేని విజయాలతో నంబర్ వన్ రేసర్‌గా రుబాబు చూపిస్తూ వచ్చాడు. నాలుగేళ్ల పాటు అతడి జోరు కొనసాగింది. అయితే ఈసారి వీళ్లిద్దర్నీ కాదని.. మరో రేసర్ కప్పు ఎగరేసుకుపోయాడు. అతడు ఎవరు.. ఎలా గెలిచాడు..

**టెన్షన్ టెన్షన్..**

ఆస్ట్రేలియా గ్రాండ్ ప్రిక్స్‌లో సంచలనం నమోదైంది. చాంపియన్ రేసర్ వెర్‌స్టాపెన్‌కు బిగ్ షాక్ తగిలింది. ఎవరూ ఊహించని రీతిలో మెక్‌లారెన్ రేసర్ లాండో నోరిస్ ట్రోఫీ గెలుచుకున్నాడు. కెరీర్‌లో ఫస్ట్ టైమ్ మెల్‌బోర్న్‌లో గెలుపు బావుటా ఎగరేశాడు నోరిస్. ఓవరాల్‌గా అతడి రేసింగ్ కెరీర్‌లో ఇది ఐదో ట్రోఫీ కావడం విశేషం. దీనిపై అతడు రియాక్ట్ అయ్యాడు. 'ఈ రేస్ అద్భుతంగా సాగింది. వెర్‌స్టాపెన్ నా వెనకాలే ఉన్నాడు. అతడితో పోటీ రసవత్తరంగా నడిచింది. అయితే ఆఖరి 2 ల్యాప్స్‌లో నేను మరింత వేగం పెంచి దూసుకెళ్లాను. ఆ టైమ్‌లో చాలా ఒత్తిడిగా అనిపించింది. మొత్తానికి టాప్‌లో ఫినిష్ చేయడం సంతోషాన్నించింది' అని నోరిస్ చెప్పుకొచ్చాడు. కాగా, ఫెరారీ తరపున బరిలోకి దిగిన లూయిస్ హామిల్టన్ 10వ స్థానానికి పరిమితం అయ్యాడు.

# శతక దూరంలో కోహ్లీ

### భారీ రికార్డు కోసం ఎదురుచూస్తున్న అభిమానులు

ఐపీఎల్–2025 సీజన్ మరో 6 రోజుల్లో ప్రారంభంకానుంది. ఇప్పటికే ఆటగాళ్లంతా ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యారు. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి కూడా ఆర్సీబీ క్యాంప్ లో చేరాడు. ఈ సీజన్‌లో కోహ్లి ఓ భారీ రికార్డును అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అతను ఈ ఐపీఎల్ సీజన్‌లో ఒక్క సెంచరీ చేస్తే టీ20 క్రికెట్లో 10 శతకాలు పూర్తి చేసుకుంటాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్‌లో ఇన్ని సెంచరీలు చేసిన తొలి భారత బ్యాటర్గా చరిత్ర సృష్టిస్తాడు. ఈ జాబితాలో కోహ్లి అగ్రస్థానంలో ఉండగా.. రోహిత్ శర్మ (8) రెండో స్థానంలో ఉన్నాడు. కోహ్లి ఇప్పటి వరకు 399 మ్యాచ్లు ఆడి 9 సెంచరీలు బాదాడు. ఇందులో ఎనిమిది ఐపీఎల్లో కాగా.. ఒకటి అంతర్జాతీయ క్రికెట్‌లో, ఐపీఎల్‌లో అధిక శతకాలు చేసింది కోహ్లినే. 2016 ఐపీఎల్లో విరాట్ ఏకంగా నాలుగు సెంచరీలు బాదేశాడు.

టీ20ల్లో ఎక్కువ సెంచరీలు చేసిన ఆటగాళ్లు
- క్రిస్ గేల్ (వెస్టిండీస్, 463 మ్యాచ్‌లు)–22
- బాబర్ అజామ్ (పాకిస్థాన్, 309 మ్యాచ్లు)–11
- విరాట్ కోహ్లి (భారత్, 399 మ్యాచ్‌లు)–9
- మైకేల్ క్లింగర్ (ఆస్ట్రేలియా, 206 మ్యాచ్‌లు )–9
- రిలీ రోసోవ్ (సౌతాఫ్రికా, 367 మ్యాచ్‌లు)–8
- ఆరోన్ ఫించ్ (ఆస్ట్రేలియా, 387 మ్యాచ్‌లు )–8
- డేవిడ్ వార్నర్ (ఆస్ట్రేలియా, 399 మ్యాచ్‌లు)–8
- జోస్ బట్లర్ (ఇంగ్లాండ్, 434 మ్యాచ్‌లు)–8
- రోహిత్ శర్మ (భారత్, 448 మ్యాచ్‌లు)–8

# నా రీ-ఎంట్రీ గురించి ఆలోచించట్లేదు: చాహల్



### కుల్దీప్ వరల్డ్ నంబర్ వన్ స్పిన్నర్..

కుల్దీప్ యాదవ్ భారత జట్టు తరపున రాణిస్తునందుకు సంతోషంగా ఉన్నానని టీమ్ ఇండియా మణికట్టు మాంత్రికుడు యుజ్వేంద్ర చాహల్ అన్నాడు. ప్రస్తుతానికి భారత జట్టులోకి పునరాగమనం చేయడం తన చేతుల్లో లేదని.. కాబట్టి దాని గురించి ఆలోచించడం లేదని చెప్పాడు. టీమ్ ఇండియాలో ఒకప్పుడు 'కుల్చా' జోడీ హవా కొనసాగింది. ఈ మణికట్టు మాంత్రికులు తమ స్పిన్ మయాజాలంతో ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లను ముప్పుతిప్పలు పెట్టి మ్యాచ్ విన్నర్లుగా నిలిచారు. కానీ, కొన్ని నెలల క్రితం నుంచి చాహల్ భారత వన్డే జట్టుకు దూరమయ్యాడు. అతను చివరి వన్డే ఆగస్టు, 2023లో ఆడాడు. మరోవైపు, కుర్దీప్ యాదవ్ టెస్టులు, వన్డేల్లో అదరగొడుతున్నాడు. ఇటీవల భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు. ' ఐపీఎల్లో, అంతర్జాతీయ క్రికెట్లో అతడు బౌలింగ్ చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనం. కుల్దీప్ కలిసి బౌలింగ్ చేయడం నాకు ఇష్టం. మా ఇద్దరి మధ్య మైదానంలో, వెలుపల మంచి అనుబంధం ఉంది. అతనితో బౌలింగ్ చేయడం సరదాగా ఉంటుంది. ఎందుకంటే మా బౌలింగ్ ఒకే రకంగా ఉంటుంది. ఇద్దరికీ అటాకింగ్ బౌలింగ్ చేయడం చాలా ఇష్టం. పరస్పరం సమన్వయం చేసుకునేవాళ్లం. మేము ఎల్లప్పుడూ ఒకరిపై ఒకరం విశ్వాసం ఉంచాం' అని చాహల్ పేర్కొన్నాడు. భారత జట్టులోకి పునరాగమనం చేయడం అనేది నా చేతుల్లో లేదు. కాబట్టి దాని గురించి ఆలోచించను. ప్రస్తుతం కుర్దీప్ యాదవ్ ప్రపంచంలోనే నంబర్ వన్ మణికట్టు స్పిన్నర్.

ప్రస్తుతం కుల్చా ద్వయం ఐపీఎల్ 2025 సీజన్ కోసం సిద్ధమవుతోంది. కుల్దీప్ దిల్లీ క్యాపిటల్స్కు ఆడుతున్నాడు. చాహల్ గత సీజన్ వరకు రాజస్థాన్ తరపున ఆడి.. ఈ సీజన్ నుంచి పంజాబ్ కింగ్స్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా వేలంలో రూ.18 కోట్లు వెచ్చించి మరీ పంజాబ్ చాహల్ని దక్కించుకున్న విషయం తెలిసిందే.

# తలతిక్క రూల్స్!

## బీసీసీఐపై కోహ్లీ సీరియస్



భారత క్రికెట్ బోర్డుపై సీరియస్ అయ్యాడు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. తలతిక్క రూల్స్‌తో ఏం సాధించారంటూ ఫైర్ అయ్యాడు. టూర్ల సమయంలో ఆటగాళ్లతో వాళ్ల కుటుంబాలు ట్రావెల్ చేయకుండా కొత్త నిబంధనలు తీసుకురావడంపై కింగ్ గరంగరం అయ్యాడు. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ తర్వాత రూల్స్ మార్చడంపై విరాట్ ఘాటుగా స్పందించాడు. 45 రోజుల టూర్ ఉంటే అందులో 14 రోజులు మాత్రమే ప్లేయర్ల ఫ్యామిలీస్‌ను అనుమతిస్తూ బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనది కాదన్నాడు డాషింగ్ బ్యాటర్. తలా తోక లేని నిర్ణయాల వల్ల ఎవరికి ఉపయోగమని ఎదురు ప్రశ్నించాడు విరాట్.

**అర్థం చేసుకోవాలె**

ఐపీఎల్–2025కు ముందు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ట్రెయినింగ్ క్యాంప్‌లో జాయిన్ అయ్యాడు కోహ్లీ. ఆ తర్వాత బెంగళూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్టార్ బ్యాటర్.. భారత క్రికెట్‌ను ఉద్దేశించి పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నాడు. ఈ సందర్భంగానే ఫ్యామిలీ ప్రెజెన్స్ రూల్ మీదా స్పందించాడు. కుటుంబ సభ్యులతో సమయం గడపడం ఆటగాళ్లకు చాలా ముఖ్యమని.. దీన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నాడు కోహ్లీ. దీని వల్ల ప్లేయర్ల మానసిక స్థితిపై ఎంత సానుకూల ప్రభావం పడుతుందో చాలా మందికి తెలియదన్నాడు.

**ఎవరికి లాభం..**

ఫ్యామిలీతో సమయం గడపకుండా ఆపుతున్న ఈ రూల్ వల్ల ఎవరికి లాభమని ఇన్‌డైరెక్ట్‌గా క్వశ్చన్ చేశాడు విరాట్. ఇది తనను తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్నాడు. సరిగ్గా ఆడనప్పుడు, నిరాశలో కూరుకుపోయినప్పుడు ఎవరూ ఏకాంతంగా కూర్చొని బాధపడుతూ ఉండాలని అనుకోరన్నాడు. కఠిన సమయాల్లో కుటుంబంతో గడిపితే దాని నుంచి త్వరగా కోలుకొని తిరిగి పునరుత్తేజం పొందొచ్చన్నాడు స్టార్ బ్యాటర్. ఒక్కసారి నార్మల్ అయ్యాక తిరిగి ఆట మీద ఫోకస్ పెట్టొచ్చన్నాడు. కుటుంబంతో గడిపే చిన్న అవకాశం, సందర్భాన్ని కూడా తాను ఎట్టి పరిస్థితుల్లో చేజార్చుకోనని.. తనకు ఫ్యామిలీ చాలా ముఖ్యమంటూ ముగించాడు కోహ్లీ.

# బ్రాడ్‌కాస్టర్స్‌కు కోహ్లి చురక

టీన్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి మంచి ఆహార ప్రియుడనే విషయం తెలిసిందే. తన ఆహారపు అలవాట్లతోనే ఫిట్గా ఉన్నానని అతను గతంలో చెప్పాడు. కోహ్లికి దిల్లీ వంటకాలంటే ఎంతో ఇష్టం. ఇక 'చోలే బటూరే అంటే మనసు పారేసుకుంటాడు. కొన్ని సందర్భాల్లో మ్యాచ్లు జరుగుతున్నప్పుడు కూడా కోహ్లి తనకిష్టమైన 'చోలే బటూరే'ని తింటుంటాడు. దీన్ని బ్రాడ్కాస్టర్స్ టీవీల్లో చూపిస్తూ హైలైట్ చేసిన సందర్భాలున్నాయి. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న విరాట్ ప్రసారకర్తల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. కోహ్లి ఏం తింటున్నాడు? అతని ఫేవరెట్ వంటకం ఢిల్లీలో ఎక్కడ దొరుకుతుంది? అనే విషయాలపై చర్చ అవసరం లేదన్నాడు. 'భారత్ క్రీడా దేశంగా ఎదిగేందుకు మేం కృషి చేస్తున్నాం. మనకు విజన్ ఉంది. అందుకోసం ప్రస్తుతం గ్రౌండ్వర్క్ జరుగుతోంది. ఇందులో పాల్గొనే ప్రతి ఒక్కరికి బాధ్యత ఉండాలి. ఇది కేవలం మౌలిక సదుపాయాలు లేదా పెట్టుబడి పెట్టే వ్యక్తుల గురించి కాదు. ఆటను చూసే ప్రేక్షకులపై కూడా బాధ్యత ఉంటుంది. దీనిపై మనందరికి అవగాహన రావాల్సిన అవసరముంది. బ్రాడ్‌కాస్టర్ షోలో ఆట గురించి మాట్లాడాలి. అంతే తప్ప నేను నిన్న మధ్యాహ్నం లంచ్లో ఏం తీసుకొన్నా? లేదా దిల్లీలో నాకు ఇష్టమైన 'చోలే బటూరే' ఎక్కడ లభిస్తుంది అనే విషయాలపై చర్చించాల్సిన అవసరం లేదు. దానికి బదులుగా ఒక అథ్లెట్గా ఏం చేస్తున్నా అనే దానిపై చర్చించవచ్చు' అని కోహ్లి వివరించాడు.

ఏ ఆటగాడు ఒంటరిగా కూర్చొని బాధపడటానికి ఇష్టపడడు

ఆస్ట్రేలియా పర్యటనలో టీమ్ ఇండియా వైఫల్యం నేపథ్యంలో భారత క్రికెట్లో ప్రక్షాళన కోసం 10 పాయింట్లతో కూడిన నియమావళిని సెంట్రల్ కాంట్రాక్టు ఆటగాళ్లకు బీసీసీఐ పంపించింది. టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో కీలకపాత్ర పోషించిన కోహ్లి చిన్న విరామం తీసుకుని ఐపీఎల్–2025 సీజన్ కోసం సన్నద్ధమవుతున్నాడు. ఆదివారం కోహ్లి ఆర్సీబీ క్యాంప్ లో చేరాడు. మార్చి 22న జరిగే టోర్నీఆరంభ పోరులో డిఫెండింగ్ చాంపియన్ కోల్కతా, ఆర్సీబీ తలపడనున్నాయి.



# రికార్డుకు 13 ఏళ్లు

సచిన్ తెందూల్కర్ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రీజులో కుదురుకున్నాడంటే ప్రత్యర్థి బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడటం అతడి నైజం. గ్రౌండ్ ఏదైనా, ఏ టీమ్ అయినా సచిన్ పరుగుల వరద పారించేవాడు. అందుకే అభిమానులు సచిన్ని 'గాడ్ ఆఫ్ క్రికెట్ అని పిలుస్తారు. తెందూల్కర్ తన సుదీర్ఘ కెరీర్లో అద్భుతమైన ఆటతీరుతో ఎన్నోరికార్డులు నెలకొల్పగా.. అందులో ఒక రికార్డు మాత్రం ప్రత్యేకమైనదని చెప్పొచ్చు. అదే 'శత' శతకాల రికార్డు. సచిన్ తెందూల్కర్ అంతర్జాతీయ క్రికెట్లో 100వ సెంచరీ చేసి నేటికి సరిగ్గా 13 ఏళ్లు. ఆసియా కప్ లో భాగంగా మార్చి 16, 2012న బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో సచిన్ (114బీ 147 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ బాదాడు. దీంతో అంతర్జాతీయ క్రికెట్లో 100 సెంచరీలు బాది తొలి బ్యాటర్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. సచిన్ 99 సెంచరీలు పూర్తి అయిన తర్వాత 100వ సెంచరీ అందుకోవడానికి చాలా రోజుల సమయం పట్టింది. 369 రోజుల (23 మ్యాచ్లు) నిరీక్షణ తర్వాత మరో సెంచరీ అందుకుని క్రికెట్ చరిత్రలో సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఇప్పటివరకూ తెందూల్కర్ 100 సెంచరీల రికార్డు చెక్కు చెదరలేదు.

ఇక బంగ్లాతో మ్యాచ్ విషయానికొస్తే.. సచిన్ శతకం చేసినా భారత్కు ఓటమి తప్పలేదు. కోహ్లి (66), సురేశ్ రైనా (51) కూడా మెరవడంతో భారత్ 289/5 స్కోరు చేసింది. ఈ టార్గెట్ని బంగ్లాదేశ్ 5 వికెట్లు కోల్పోయి నాలుగు బంతులు మిగిలుండగానే ఛేదించింది.

# వేర్వేరు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి

### సంపులో పడి, మరోకరు ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి





**బోడుప్పల్–జనంసాక్షి :** సంపు శుభ్రం చేస్తున్న క్రమంలో ఊపిరి ఆడక విద్యార్థి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ మల్లికార్జుననగర్లో నివాసం ఉంటున్న పల్లె శ్యామల కుమారుడు గణేష్ (19) ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. అయితే ఆదివారం మధ్యాహ్నం సమయంలో తన ఇంటి యజమాని నీటి సంపును శుభ్రం చేయమని గణేష్ ను అడగడంతో వెంటనే సంపులోకి దిగి శుభ్రం చేస్తున్న క్రమంలో ఊపిరాడక అందులో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని 7వ తరగతి విద్యార్థి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధి కాచవానిసింగారం గ్రామంలో ఈ విషాదం చోటు చేసుకుంది. స్కూటీపై పదవ తరగతి బాలుడు అభిలాష్, ఏడవ తరగతి బాలుడు అక్షిత్(13) ఇద్దరూ కలిసి వెళ్తుండగా కాచివానిసింగారం మణిదీప కాలనీ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొంది. దాంతో అక్షిత్ మృతి చెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న మేడిపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బస్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం ఆరోపిస్తున్నారు. జరిగినట్టు బంధువులు ఆరోపిస్తున్నారు..

# జాతీయ రహదారిపై ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**బొంరాస్ పేట, మార్చి 16( జనం సాక్షి):** రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అసెంబ్లీ సాక్షిగా అవమానపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ఆదివారం మండల పరిధిలోని హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారిపై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశాయి. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, అంజిల్ రెడ్డి, వెంకట్ రాములు గౌడ్, మల్లికార్జున్, మల్లేష్, కిష్టప్ప, గుణశేఖర్, బాపల్లి సంతోష్ నాయక్, దేశ్య నాయక్, బాల్ రాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





# స్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థికంగా స్థిరపడాలి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

చేవెళ్ల, మార్చి 16 ( జనంసాక్షి) : యువత స్వయం ఉపాధి ఎంచుకొని నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పి.వి. ఎస్ ట్రేడర్స్ హార్డ్ వేర్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాప్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే కాలె యాదయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువకులు ఉద్యోగ అవకాశాల కొరకు ఎదురు చూడకుండా ఉపాధి అవకాశాలు ఎంచుకునీ రాణించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం షాప్ యజమానులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే కాలే యాదయ్య ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, నియోజకవర్గం సినియర్ నాయకులు సున్నపు వసంతం, ముడిమ్యాల పిఎసిఎస్. ఛైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, పడాల రాములు, గోనె జంగా రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో సేవ సంస్థలు ఉచిత ఈ ప్యాక్ట్ కోచింగ్ ఇవ్వడం అభినందనీయం

### ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు మార్చి 16(జనంసాక్షి) :** తాండూరులో బాలికలకు ఉచితంగా అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష (ఈ ప్యాక్ట్ ) కోచింగ్ ఇచ్చేందుకు సేవ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తాండూరుకు చెందిన హిందూ ధార్మిక పరిషత్ మరియు సేవ భారతి ఆధ్వర్యంలో స్థానిక భాష్యం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ఉచిత ఈ ప్యాక్ట్ కోచింగ్ ఈ నెల 23 నుండి ప్రారంభిస్తున్న నేపథ్యంలో మహేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కర్యక్రమం నిర్వహిస్తునందుకు హిందూ ధార్మిక పరిషత్ మరియు సేవ భారతి ప్రతినిధులను అభినందిచారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక పరిషత్ ప్రతినిధులు కరణం పురుషోత్తం రావు, పటేల్ విజయ్ కుమార్, జి. నరేందర్, అధ్యాపకులు పర్యాద రామకృష్ణ, సేవ భారతి సభ్యులు హన్మప్ప, రమేష్, కొత్త శ్రీనివాస్, భాష్యం కళాశాల ప్రిన్సిపాల్ సోమనాథ్ ,యువ నాయకులు బిర్కెట్ రఘు, సిద్ధూ, సంకేత్ భగవాన్, తదితరులు పాల్గొన్నారు.



9బోరుపొక్కలో చుక్క నీరు రాక ఆవేదన చెందుతున రైతు కావాలి జంగయ్య.



ఎండిన పంటను చూసి కంటతడి పెట్టిన రైతు

# ఎన్ని బోర్లు వేసిన చుక్క నీరు కరువయే

- అప్పులు చేసి ఇప్పటికే తొమ్మిది బోర్లు వేసిన రైతు జంగయ్య
- చేతుకు వచ్చిన వరిచేను నీరు లేక ఎర్రబడింది

**జిల్లేడ్ చౌదరిగుడా, జనంసాక్షి:**

మార్చి నెలలోనే రైతు వరిపంటకు నీళ్లు లేక కన్నీరు కారుస్తుండు. చేతికొచ్చిన పంట చేను కాపాడడం కోసం అప్పు చేసి బోర్లు వేస్తున్నా... చుక్క నీళ్లు రాక కంటతడి పెడుతున్నారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా వీరన్నపేట గ్రామంలో ఓ రైతు లక్షల అప్పుచేసి తొమ్మిది బోర్లు వేశారు. ఒక్క చుక్క నీళ్ళు రానందునకన్నీళ్ల పర్యంతమైతున్నడు రైతు కావాలి జంగయ్య. తనకున్న నాలుగైదు ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారు. పంట చేతుకు వచ్చిన సమయానికే నీరు అందడం లేదు ఉన్న ఒక్క బోరు నీళ్లు ఆపడంతో పంటను కాపాడటకోసం నీరు కావాలని తొమ్మిది బోరు పొక్కలు వేయించాడు రైతు జంగయ్య. లక్షలా అప్పులు తీసుకొచ్చి నీళ్లు పడతాయని బోర్ పొక్కలు వేస్తే నాకు కానీళ్లే మిగలయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు

### ఎమ్మెల్యే బీఎంఆర్ ఆధ్వర్యంలో

# ఈ నెల 23న ఇఫ్తార్ విందు

### ముస్లిం ప్రతినిధులతో భేటీ అయిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.



తాండూరు మార్చి 16(జనంసాక్షి) పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, తాండూరు నియోజకవర్గానికి సంబంధించిన ఇఫ్తార్ విందును ఈ నెల 23ఆదివారం పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్ లో నిర్వహిస్తున్నట్లుగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ ఇఫ్తార్ విందులో నియోజకవర్గం నుండి ముస్లిం సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్లిం మత పెద్దలు తదితరులు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
17 ఫిబ్రవరి 2025
తెలంగాణ







### సరైన సమయంలో సరైన సమావేశం :

**చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ మాజీ శాసనసభాపక్షనేత**

ప్రస్తుతం ఎక్కువగా ఫేక్ న్యూస్ వేగంగా వ్యాపిస్తోందని, రాజకీయ నాయకుల నోళ్లనుంచి కూడా బూతుపురాణం వస్తోందని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. నాగరిక సమాజంలో అనాగరిక భాష ఏంటని ప్రశ్నించారు. ఉన్మాదం ఎందుకు పెరుగుతోందనే చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. విశాల దృక్పథం మీద చర్చ నడుస్తోంది. సోషల్ మీడియాలో ఏది మంచి.. ఏది చెడు అనేది తేలాలి. దీనికి పటిష్ట ప్రణాళికలు రూపొందించాలి.

### సిద్ధాంతాలను మాత్రమే విమర్శించాలి, విశ్లేషించాలి :

విమర్శలు చేయడం తప్పుకాదుగానీ వ్యక్తిగత వ్యవహారాలను దూషించడం సరికాదు. జర్నలిజం అంటేనే ప్రశ్నించడం. అయితే జడ్జిమెంట్ మాత్రం ఇవ్వరాదు. ఆర్టికల్ 19 వాక్ స్వాతంత్ర్యపు హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుంది. ప్రధానంగా సిద్ధాంతాలను మాత్రమే విమర్శించాలి, విశ్లేషించాలి. ఒకరి ప్రతిష్టను దిగజార్చేలా నియంత్రణను కోల్పోరాదు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలకు పరిష్కార మార్గాలు అన్వేషించాలి. అందుకు మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలి.



**పాశం యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్**

# ప్రజాక్షేత్రంలో లేని మహిళను దూషించడం

# ఏం స్వేచ్ఛ..?

## రాజకీయాల్లోలేని నేతల కుటుంబ సభ్యులపై బూతుపురాణం ఏం సంస్కృతి?

- రేవతి అరెస్టును ఎడిటర్ గిల్డ్స్ ఎలా ఖండిస్తుంది..?
- పోస్ట్ చేసిన కంటెంట్‌ను చూశారా..? ఆ భాష వాడొచ్చా...?
- సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి సూటి ప్రశ్నలు
- జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి
- సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ నేత చాడ పిలుపు
- 'సోషల్ మీడియాలో వాడుతున్న భాష సమంజసమేనా' అనే అంశంపై రౌండ్ టేబుల్

హైదరాబాద్ బ్యూరో/ఖైరతాబాద్, మార్చి 16 (జనంసాక్షి) :

### సరిగ్గా వాడకుంటే మనకే ఇబ్బంది :

సోషల్ మీడియాను సరిగ్గా వాడకుంటే చివరకు మనకే ఇబ్బందులొస్తాయని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం హెచ్చరించారు. మీడియాలో స్వీయ నియంత్రణ, భాషా నియంత్రణ అవసరమని నొక్కిచెప్పారు. ఒకవేళ ప్రజలు ఆవేశంలో మాట్లాడినా వాటిని ఎడిట్ చేసి పోస్టింగ్ చేయాలని సూచించారు. సీపీఐ మాజీ శాసన సభా పక్షనేత చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎక్కువగా ఫేక్ న్యూస్ వేగంగా వ్యాపి స్తోందని, రాజకీయ నాయకుల నోళ్లనుంచి కూ డా బూతుపురాణం వస్తోందని అన్నారు. నాగరిక సమాజంలో అనాగరిక భాష ఏంటని ప్రశ్నించా రు. ఉన్మాదం ఎందుకు పెరుగుతోందనే చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.



**ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ**

### ఫేక్ ఐడీలతో ప్రమాదం :

సోషల్ మీడియా పనికి ఆహార పథకంగా మారింది. కొన్ని పార్టీల కోసం నకిలీ ఐడీలతో నకిలీ ఫొటోలు, కంటెంట్ పోస్ట్ చేయడం వల్ల సోషల్ మీడియా కలుషితంగా మారుతోంది. సమాజ చైతన్యానికి సోషల్ మీడియా అవసరం. కానీ కట్టడి కోసం ఓ టీమ్ ఏర్పాటు చేయాలి. ఫేక్ ఐడీల వల్ల కులాలు, మతాల మధ్య కూడా చిచ్చురేగుతోంది. ప్రజల మధ్య ద్వేషం పెరుగుతోంది.



**కరుణాకర్ దేశాయ్, సోషల్ యాక్టివిస్ట్**

### వాస్తవాలు మాట్లాడినా తట్టుకోలేని పరిస్థితి :

సోషల్ మీడియా ప్రభుత్వాలను పడగొట్టే స్థాయికి చేరిందంటే ఆశ్చర్యం లేదు. అయితే రాజకీయ పార్టీలో ఉన్న మహిళా నేతలు కూడా పార్టీలకతీతంగా మాట్లాడాలి. గౌరవాలను దెబ్బతీసేలా కాదు. మహిళలను, కుటుంబ సభ్యులను ఇష్టారీతిన తిడితే కఠిన చర్యలు చేపట్టాలి. పార్లమెంటరీ భాషలో మాట్లాడారు. నియమనిబంధనలు అతిక్రమించే యూట్యూబ్‌లపైనా కట్టడి చేయాలి.



**సాగరబేగం**

### హద్దు మీరితే స్వేచ్ఛ కాదు :

మీడియా అనేది ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధి. జర్నలిస్టులకు స్వేచ్ఛ ఉండాలి. కానీ హద్దు మీరితే అది స్వేచ్ఛ కాదు. ఈరోజు సోషల్ మీడియాలో జరుగుతున్న దాడులు, అసభ్యకర అంశాల కట్టడికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలకు పూనుకోవాలి.



**బసవపున్నయ్య, టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి**

### భావజాల అణిచివేతను తిప్పికొట్టాలి :

ప్రశ్నించే గొంతులను పాలకుల చేతిలో పెడితే నష్ట పోయేది మనమే. తప్పుడు భాషను ఖండించాలి. రాతల ను ఖండించాలి. కానీ భావజాల అణిచివేత యత్నాలను గుర్తించి తిప్పికొట్టాలి. రాజకీయ నాయకుల భాషలనే అనుచరులు పాటిస్తున్నారు. అందువల్ల ఏం చేయాలనే అంశాలను పౌరసమాజంలోని అందరూ ఆలోచించాలి.



**రమణ, జస్ట్ కన్వీనర్**

### సమాజానికి విరుద్ధంగా జరుగుతోంది :

సోషల్ మీడియాలో అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయి. మైకులు పెట్టి మాట్లాడిస్తే వారు జర్నలిస్టులవుతారా? వారి వెనుక కొన్ని శక్తులున్నాయి? అధికారం కోల్పోయినవారు విచక్షణ కోల్పోయి వ్యవహరిస్తున్నారు. అంతపెద్ద తెలంగాణ ఉద్యమంలోనూ ఏనాడూ మహిళలను తిట్టిన సందర్భాల్లేవు. అభిప్రాయాల ను తెలుసుకునే వేదికగా సోషల్ మీడియా ఉండాలే తప్ప అడ్డగోలుగా మాట్లాడటం కోసం కాదు. ఇంట్లో మహిళలు ఏం చేశారు? నోటికొచ్చినట్టు తిడుతూ పైశాచికానందం పొందేవాళ్లు సంఘవిద్రోహ శక్తులే.



**బి వేణుగోపాల్ రెడ్డి, టీశాట్ సీఈఓ**

### కొందరి వల్ల అందరికీ చెడ్డపేరు :

మీడియాలో కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు అమ్ముడుపోతున్నాయని జర్నలిస్టు రఘు ఆరోపించారు. దీనివల్ల వాస్తవాలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు కూడా చెడుగా ముద్రించబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండురోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డి కూడా జర్నలిస్టులనుద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేశారని, అయితే ఓ పార్టీ ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో దాడి జరుగుతున్నట్టుగా ఆయన మాట్లాడాల్సిందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు బాధ్యత తీసుకొని కొన్నింటిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



**రఘు, జర్నలిస్ట్**







### విష సర్కిల్‌లో సరైన సమాచారమేదీ..?

**తులసీచంద్, మహిళా జర్నలిస్ట్**

తిట్టడం కోసమే అన్నట్టు కొన్ని యూట్యూబ్ చానెల్స్ పుట్టుకొచ్చాయి. తిట్టడం వల్ల వ్యూస్ పెరుగుతున్నప్పుడు ఈ సంస్కృతికి ఆగుతుందా? సోషల్ మీడియా అనేది విష సర్కిల్‌లా మారింది. ఇందులో సరైన సమాచారం ఎక్కడ అనేది అన్వేషించాలి. బూతులు మాట్లాడేవారిని నేను కూడా అంగీకరించను. నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడినా ఖండించాలి. నిజాయితీగా ఉండే జర్నలిస్టులను కాపాడటం వల్ల సమాజానికి మంచే జరుగుతుంది. నిజాలను చెప్పనివ్వాలి. రాజకీయ పార్టీలకు జర్నలిస్టులు దూరంగా ఉండాలి.



### సమాజ హితం కోరేవారే అసలైన జర్నలిస్టులు :

హద్దుల్లేకుండా వెళ్తున్న సోషల్ మీడియాను అదుపులో పెట్టడం కోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశం స్వాగతించాల్సిందే. సమాజంపై సోషల్ మీడియా ప్రభావం చాలా ఉంది. కానీ హద్దులు మీరకూడదు. సమాజానికి సేవ చేద్దాం అనుకునేవాళ్లే జర్నలిజంలోకి రావాలి. ఈ దిశగా పరిశీలన చేయాల్సిన బాధ్యత అందరిదీ..!



**వేణుగోపాల్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, సోమాజీగుడ**




### బూతులు తిడితే కఠిన శిక్షలున్నాయ్ :

బూతులు తిడితే వాటికి చట్టంలో కఠిన శిక్షలున్నాయి. పత్రికలు సమస్యలు వెలుగులోకి తేకపోతే అవి బయటకెలా వస్తాయి? ఏ సంబంధం లేనివారిని దూషిస్తే మాత్రం తప్పకుండా ఖండించాల్సిందే. సోషల్ మీడియా ప్రాధాన్యతను గుర్తిస్తూనే అసభ్యకర వ్యవహారాలను అరికట్టాలి. దీనికోసం ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని ముందుకుసాగాలి. మీడియా సంస్థలు పార్టీలకు అతీతంగా వ్యవహరించాలి.



**జస్టిస్ చంద్రకుమార్**



### దూషించే సంస్కృతికి చెక్ పెట్టాలి :

**పీఓడబ్ల్యూ సంధ్య**

ప్రస్తుత సోషల్ మీడియా దాడికి ఎవరూ అతీతులు కాదన్నట్టు పరిస్థితి తయారైంది. ఈ సంస్కృతిని అడ్డుకోవాలి. పబ్లిక్ సెన్సార్ బోర్డు ఏర్పాటు చేయాలని గతంలోనే చెప్పాం. ఆడవాళ్ల వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అవమాన పరిచే హక్కులు ఎవరు కల్పించారు? ఏ ఘటన జరిగినా మహిళలనే దూషిస్తారా? సమాజంలో ప్రధానంగా మతోన్మాదం, కులదురహంకారం, స్త్రీలపై దాడులు వంటి ఘటనలు నిత్యం చోటుచేసుకోవడం ఆందోళనకరం.



Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370